సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు

అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు 2

టెక్నాలజీతో పన్ను ఎగవేతలకు చెక్ 2



TV3 CHANNEL

www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

బుధవారం 14- 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 237 | పేజీలు : 12 + 8 | వెల: రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


### ధర్మ సంస్థాపన కోసం

# ఆయుధం పట్టాల్సిందే

### అది మన సంప్రదాయం..విధానం కూడా...



## వీర సైనికులకు సెల్యూట్

ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్ నినాదం

యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు

ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోడీ

సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని



**చండీఘడ్, (నినాదం):** ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచ మంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్ లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈసందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు.

➤ 2లో..

## నాటు తుపాకీ పేలి ముగ్గరికి గాయాలు



**ఏలూరు, (నినాదం):** ఏలూరు జిల్లా కైకలూరు మండలం రామవరంలో నాటు తుపాకీ మందు పేలి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇంట్లో నాటు తుపాకీలో ఉపయోగించే మందు తయారు చేస్తుండగా సామగ్రి పేలింది. ప్రమాదంలో చరణ్, సతీష్, మణి అనే ముగ్గురు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. పక్షులను బెదిరించడానికి నాటు తుపాకీ మందు తయారు చేస్తుండగా ఈ ఘటన జరిగినట్లు- తెలుస్తోంది.

## సెల్‌ఫోన్ మట్లాడుతూ పట్టాలు దాటే యత్నం

### రైలు ఢీకొనడంతో ఇద్దరు యువకుల దుర్మరణం

**చెన్నై,(నినాదం):** సెల్‌ఫోన్ ,ఏతిలో ఉంటే పరిసరాలను గమనించలేనంతగా మైమరిచిపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా సెల్ ఫోన్.. ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఫోన్ మాట్లాడుతూ పట్టాలు దాటుతున్న ఆ ఇద్దరూ రైలు ఢీకొని మృతి చెందారు. చెన్నైలోని స్థానిక సెయింట్ థామస్ మౌంట్‌లో ఈ ఘటన జరిగింది. పేరంబలూరుకు చెందిన మహమ్మద్ నఫూల్ (20), సబీర్ అహ్మద్ (20)లు థామస్ మౌంట్ సమీపంలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు.

02

## పంజాబ్‌లో కల్తీ మద్యానికి 15 మంది బలి




**చండీఘడ్, (నినాదం):** అమృత్‌సర్‌లోని మజితా ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి 15 మంది మరణించగా, మరో ఆరుగురు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనలో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై అమృత్‌సర్ ఎస్‌ఎస్పీ మనీందర్ సింగ్ మాట్లాడుతూ.. మజితాలో సోమవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి ప్రజలు చనిపోతున్నారని మాకు సమాచారం అందింది. మేము వెంటనే చర్యలు తీసుకుని నలుగురిని అరెస్టు చేశాం. ప్రధాన సరఫరాదారు ప్రభ్జీత్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నాం. విచారణ సమయంలో ప్రభ్జీత్ సింగ్.. కింగ్‌పిన్ సరఫరాదారు సహబ్ సింగ్ పేరు చెప్పాడు. అతన్ని కూడా అదుపులోకి తీసున్నామని.. ఈ మద్యాన్ని ఎవరి నుండి కొనుగోలు చేశాడో అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాము. ఈ విషాద సంఘటన తర్వాత కల్తీ మద్యం సరఫరా, తయారీలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పంజాబ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. తయారీదారుల కోసం పోలీసులు అనుమానిత ప్రదేశాలపై దాడులు చేస్తున్నారు.

## మద్యం కేసులో మరో కీలక పరిణామం

### మైసూరులో బాలాజీ గోవిందప్ప అరెస్ట్

### విజయవాడకు తరలించిన సిట్ అధికారులు



**విజయవాడ, (నినాదం):** ఏపీలిక్కర్ స్కాం కేసులో మరొకరు అరెస్టు అయ్యారు. కీలక నిందితుడు బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో మైసూరులో మంగళవారం ఉదయం గోవిందప్పను అరెస్ట్ చేసి.. విజయవాడకు తీసుకొస్తున్నారు. భారతీ సిమెంట్స్‌లో గోవిందప్ప డైరెక్టర్‌గాఉన్నారు. లిక్కర్‌స్కాం కేసులో అయన ఏ33గా ఉన్నారు. గోవిందప్ప ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. సుప్రీం కోర్టులో పిటిషన్ విచారణ దశలో ఉంది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో విచారణకు హాజరుకావాలంటూ బాలాజీ గోవిందప్పతో పాటు

➤ 2వ పేజిలో..

## రక్తదానం మానవత్వానికి మరో రూపం..

02



# చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి



### గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు

### లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు


**హైదరాబాద్::** ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాటు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, వోల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

### ప్రజలందరి సంక్షేమమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### డిప్యూటీ సీఎం భట్టి

**బయ్యారం, (నినాదం):** ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలం లక్ష్మీనరసింహపురంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన లక్ష్మీ నర్సింహపురం, గంధంపల్లి ప్రజా బహిరంగ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.





ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకు వస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు.గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించ బోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం



### నిరుద్యోగులకు వరం రాజీవ్ యువ వికాసం

**టేకులపల్లి, (నినాదం):** తెలంగాణలో రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు గొప్ప వరం అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో నూతనంగా నిర్మించనున్న 33/11కె.వి విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన కార్యక్రమం స్థానిక ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని శంకుస్థాపన చేశారు.

### 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా

# ప్రణాళికలు సిద్ధం చేయండి

### మద్యం సరఫరా, అమ్మకాలు ట్రాకింగ్..



**అమరావతి, (నినాదం):** రాష్ట్ర ఆదాయం మరింతగా పెం చేందుకు ఉన్న అనుకూల తలు, వేగంగా వృద్ధి చెందడా నికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖలన్నీ లోతైన అధ్యయనం చేయాలని.. అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీ ఎత్తున పెరి గేలా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. గడిచిన 30 ఏళ్ల ఆదాయ ఫలితాలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహదం చేస్తాయని ముఖ్యమంత్రి అన్నారు.

మంగళవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో శాఖలవారి పురోగ తిపై చర్చించారు. మరోవైపు బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందున్నప్పటికీ.. పన్ను ఆదాయం ఆ స్థాయిలో ఎందుకు లేదో అధికారులు దృష్టి పెట్టాలని.. పన్ను ఎగవేతలు లేకుం డా చర్యలు తీసుకోవాల న్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పా టు చేయాలని... ప్రతిశాఖకు ఏఐ బృందం ఉండాలని ముఖ్య మంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందిం చేలా వచ్చే రెండు, 3 నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

➤ 2వ పేజిలో..



### కూలీల ట్రాలీని

# ఢీకొన్న లారీ..

### ఐదుగురు దుర్మరణం..

### ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి

పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం వినుకొండ మండలం శివాపురం వద్ద వ్యవసాయ కూలీలతో వెళు తున్న బొలెరో ట్రాలీ.. లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు చనిపోయారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నుంచి వ్యవసాయ కూలీలను వినుకొండకు తీసుకొస్తుండగా ప్రమాదం జరిగింది.

**-గుంటూరు. (నినాదం)**

మృతులంతా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లికి చెందిన వ్యవసాయ కూలీలుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గ్రామస్తులు, స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ ప్రమాదం మంగళవారం ఉదయం జరిగింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాద చాయలు అలుముకున్నాయి. కూలీల కుటుంబాలు కడు పేదరికంతో బాధపడుతున్నాయి. రెక్కాడితే డొక్కాడని పరిస్థితి వారిది. కుటుంబ సభ్యులు మృతిచెందడంతో ఆయా కుటుంబాలు తీవ్రశోకంలో మునిగిపోయాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని లోకేశ్ హామీ ఇచ్చారు.

### రాష్ట్రంలో నారావారి

## నరకాసుర పాలన

### మహిళలకు రోణ లేకుండా పోయింది

### మాజీ మంత్రి ఆర్కే రోజా



**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలో నారావారి నరకాసుర పాలన నడుస్తుందని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పాలన, సీఎం చంద్రబాబు కుటుంబంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ మహిళా కార్యకర్తలు నారావారి నరకాసుర వధ చేసేందుకు నడుం

➤ 2వ పేజిలో..

### ఆపరేషన్ సిందూర్‌తో

# భారీగా నష్టం

### మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్

### 11మంది సైనికులు చనిపోయారన ఆర్మీ వెల్లడి



**ఇస్లామాబాద్, (నినాదం):** పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడియా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

➤ 2వ పేజిలో..

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవారి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది. ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, మున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు- ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడానికి-కై-నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపుర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

# చట్టాన్ని ఉల్లంఘించిన మేయర్

## సురేశ్ బాబుపై విచారణకు ఆదేశం

**కడప, (నినాదం):** కుటుంబ సభ్యులకు కాంట్రాక్ట్ పనులు అప్పగించి మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించాడని కడప మేయర్ సురేశ్ బాబుపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మేయర్ కుటుంబ సభ్యులకు చెందిన వర్ధిని కన్స్ట్రక్షన్స్ కంపెనీకి కాంట్రాక్టు పనులు అప్పగించిన అంశంపై కడప ఎమ్మెల్యే మాధవి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ప్రజా ప్రతినిధిగా మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించారని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించిన అంశంలో నీపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదో సమాధానం చెప్పాలంటూ మార్చి 28న కడప మేయర్ సురేశ్ బాబుకు ప్రభుత్వం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. అయితే మేయర్ ఆ నోటీస్ పై హైకోర్టును ఆశ్రయించారు. రెండుసార్లు గడువు పెంచిన కోర్ట్ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎదుట హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు మేయర్ సురేశ్ బాబు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరు కానున్నారు. సురేశ్ బాబు సంజాయిషీపై ప్రభుత్వం సంతృప్తి చెందకపోతే.. ఆయనపై అనర్హత వేసే అవకాశం ఉంది.

# ఎపి భవన్ బాలాజీ మందిరం సేఫ్

## కూల్చివేతను ఆపాలని సిఎం ఆదేశం

**న్యూఢిల్లీ, (నినాదం):** ఢిల్లీ ఏపీ భవన్‌లో బాలాజీ మందిరం కూల్చివేతను నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అదికారులను ఆదేశించారు. ఢిల్లీ ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు, ప్రార్థనా మందిరం తొలగింపు ప్రతిపాదన అంశంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు. రాష్ట్ర విభజనలో భాగంగా ఏపీ భవన్ స్థలాన్ని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు పంచుకున్నాయి. ఈ ప్రాంతంలో కొత్త భవనం నిర్మించేందుకు అవసరమైన చర్య లను ఏపీ యంత్రాంగం చేపట్టింది. ఏపీ భవన్ ప్రాంగణంలో 0.37 ఎకరాల్లో పలు ఆక్రమణలు ఉన్నట్లు- అధికారులు తేల్చారు. వాటి తొలగింపునకు సంప్రదింపుల ద్వారా, చట్టబద్ధంగా గత నెల నుంచి తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. అక్రమ నిర్మాణాలను తొలగించడంతో పాటు- అదే ప్రాంతంలో ఉన్న రెండు ప్రార్థనా మందిరాలను కూడా తొలగించే పక్రియ చేపట్టాల్సి ఉందని అధికారులు తెలిపారు.ప్రజల, మత సంస్థల మనోభావాలు దెబ్బతినే చర్యలు తీసుకోవద్దని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అక్కడ స్థానికులు ఏర్పాటు-చేసుకున్న దేవాలయం తొలగింపు విషయంలో అభ్యంతరాలపై అధికా రులను సీఎం చంద్రబాబు వివరణ కోరారు. ప్రార్థనా మందిరాల తొలగింపు విష యంలో సంయమనం పాటించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి సూచనలతో నిన్ననే నిర్మాణాల తొలగింపు పక్రియను నిలిపివేశామని అధికారులు చెప్పారు. ఆయా మతాలకు చెందిన వారి అభిప్రాయలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# సెల్‌ఫోన్ మట్లాడుతూ పట్టాలు దాటే యత్నం

థామస్ మౌంట్ రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం ఇద్దరు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పట్టాలు దాటు-తున్నారు. అదే సమయంలో ఎగ్మూరు నుంచి తాంబరం వైపు వెళు_న్న సబర్బన్ రైలు దూసుకొచ్చింది. రైలు డ్రైవర్ ఎన్నిసార్లు హారన్ మోగించినా.. స్థానికులు కేకలు వేస్తున్నా యువకులు పట్టించుకోలేదు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పట్టాలపైకి వచ్చేశారు. ఇద్దరినీ రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. యువకుల మృతదేహాలను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహమ్మద్ నఫూల్, సబీర్ అహ్మద్ కలిసి ఆడంబాక్కంలోని ఒక హాస్టల్‌లో ఉన్నారు. ఇద్దరిలో ఒకరు కంప్యూటర్ సైన్స్. మరొకరు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నారు. ఆదివారం సాయంత్రం వారిద్దరూ సెయింట్ థామస్ మౌంట్ రైల్వే స్టేషన్ సమీపంలోని మైదానంలో క్రికెట్ ఆడటానికి వెళ్లారు. రాత్రి ఇద్దరు హాస్టల్‌కు తిరిగి రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళుతుండగా.. ఈ ఘటన జరిగింది.

# నిరుద్యోగులకు వరం రాజీవ్ యువ వికాసం

అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ తో జిల్లా పోడు భూముల సమస్యలపై ఆరా తీశారు. అలాగే ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగ యువతి యువకులకు వారి స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం ప్రారంభిస్తున్నామని ప్రస్తుతం ఈ పథకం పై బ్యాంక్ క్రెడిట్ స్కోర్ పై అనేక అపోహలు వస్తున్నాయని, అభ్యర్థులు ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. స్కోరింగ్ తో పని లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తిస్తుందని, జూన్ 2 తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా లబ్దిదారులకు అందజేస్తామని అన్నారు.

యువ వికాసానికి సిబిల్ స్కోర్ కీలకమేనా?.. క్లారిటీ ఇచ్చిన డిప్యూటీ భట్టి

అలాగే సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందు నియోజకవర్గానికి వచ్చేలా చూస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో మాఫీ చేయలేదని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకి సమాధానం ఇస్తూ ప్రస్తుతం రెండు లక్షల లోపు మాత్రమే రుణమాఫీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సిఎండి బలరాం, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, డిఆర్డిఏ విద్యా చందన, ఇల్లందు సింగరేణి జిఎం ఈసం కృష్ణయ్య, విద్యుత్ శాఖ అధికారులు మహేందర్, నందయ్య, వెంకటేశ్వర్లు, జి. రంగస్వామి, ఏఈ దేవా, బుజ్జి కన్నయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ - ఉమా, టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కేసులో మరో కీలక పరిణామం

సీఎంవో మాజీ కార్యదర్శి ధనుంజయ రెడ్డి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డికి 3 రోజుల క్రితం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. విజయవాడ కమిషనరేట్‌లోని సిట్ కార్యాలయంలో గత ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని ముగ్గురిని ఆదేశించారు. అయితే వీరు ఆ నోటీసులను బేఖాతరు చేస్తూ.. విచారణకు డుమ్మా కొట్టారు. గోవిందప్ప మైసూరులో ఉన్నాడన్న పక్కా సమాచారంతో.. సిట్ అధికారులు అక్కడికి వెళ్లి ఈరోజు అరెస్ట్ చేశారు. గోవిందప్ప అరెస్టుతో లిక్కర్ కేసులో అరెస్టుల సంఖ్య ఐదుకి చేరింది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ 33 గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో నిందితులు పేర్కొన్నారు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వాళ్ల పేర్లు చేర్చినట్లు- మెమోలో సెట్ అధికారులు పేర్కొన్నారు. కాగా వైఎస్ జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు- ధనుంజయరెడ్డి పాత్ర కీలకం. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనేదానిపై ఈ ముగ్గురూ తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశమయ్యేవారని సిట్ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు.

## 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా

# ప్రణాళికలు సిద్ధం చేయండి

మద్యం సరఫరా, అమ్మకాలు ట్రాకింగ్..

పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా రాష్ట్రంలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా దగ్గర నుంచి అమ్మకం వరకు.. ప్రతీది రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలని చెప్పారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణా శాఖ ఆదాయం పెరుగుతుంటే.. ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు తక్కువగా ఆదాయం వస్తోందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనికి కారణాలు అన్వేషించి వెంటనే, సరైన విధానాలను అవలంభించి ఆదాయం పెరిగేలా చూడాలని చెప్పారు. నెలవారీ లక్ష్యాలను అధిగమించేలా ఆదాయార్జన శాఖలు ప్రయత్నించాలని అన్నారు.

## రాష్ట్రంలో నారావారి నరకాసుర పాలన

బిగించాలి అంటూ పిలుపునిచ్చారు... చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక అరాచకాలు, అఘాయిత్యాలు, అక్రమ కేసులు, అవమానాలు, అత్యాచారాలు, వేధింపులు.. ఇవే సూపర్ సిక్స్‌లు అంటూ ఎద్దేశా చేశారు.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏమేమీ హామీలు ఇచ్చారు.. ఏమేమి నెరవేర్చారో అందరికీ తెలుసన్నారు.. ప్రతీ కుటుంబం గత ప్రభుత్వ హయాంలో లబ్ది పొందారు.. కూటమి ప్రభుత్వం ఆ పార్టీ మహిళలను కూడా మోసం చేసిందని మండిపడ్డారు.. ఉగ్రవాదులకు మనకు మధ్య జరిగిన యుద్ధంలో ముందుండి నడిపిందే మహిళలు అని ప్రశంసించారు. అయితే, సోషల్ మీడియాలో మహిళలను ఎలా టార్గెట్ చేయాలో టీడీపీ వాళ్లు నేర్పిస్తూ ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. అధికారంలో ఉన్నా.. లేకున్నా జగనన్న ఎప్పుడూ మహిళలకు అండగా ఉంటారని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు.

## టెక్నాలజీతో పన్ను ఎగవేతలకు చెక్

**అమరావతి, (నినాదం):** టెక్నాలజీ సహాయంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.. ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయార్జన శాఖలపై మంగళవారం ఆయన మరోసారి సమీక్ష నిర్వహించారు.. లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల కనిపిస్తుంది సీఎం చంద్రబాబు అన్నారు.. 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ఏడాది రూ. 1 లక్షా 34 వేల కోట్లకు పైగా ఆదాయం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు సాంకేతికత వినియోగంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలన్నారు.. అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ- ఏర్పాటు-చేయాలని సూచించారు.. ఆదాయార్జన శాఖలపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. అధికారులకు పన్ను వసూళ్లు, ఎగవేతదారుల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశర చేశారు.. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు సీఎం చంద్రబాబు.. బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందు ఉన్నప్పటికీ.. పన్ను ఆదాయంలో ఆ స్థాయిలో లేదు.. అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు.. ఇక, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణాశాఖ ఆదాయం పెరుగుతుంటే ఆంధప్రదేశ్‌లో ఎందుకు పెరగలేదని ప్రశ్నించారు..? హైదరాబాద్ లేని లోటు- పూడ్చుకోవాలి... మనకు ఆదాయం వచ్చే హైదరాబాద్ లాంటి నగరం లేనందున.. దానిని పూడ్చుకునే విధంగా పనిచేయాలని స్పష్టం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు...

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు

**విద్యా సంవత్సరానికి ముందే ఏర్పాట్లు**

**అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు**

**హైదరాబాద్, (నినాదం):** సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విద్యార్థులకు అందించే కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ- వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్రంలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనా రిటీ- వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ హాస్టల్స్ సౌకర్యాలపై చర్చించారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్య మైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పెట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారు లు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇక వారికి అందించే సరుకుల క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీపడొద్దని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు సూచించారు.

# రక్తదానం మానవత్వానికి మరో రూపం..

**రక్తదానంపై యువతలో చైన్యం రావాలి..**

**సమాజంలో ఉన్న అపోహలను తొలగిద్దాం**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**




**విజయవాడ, (నినాదం):** రక్తదానం మానవత్వానికి మరో రూపమని ప్రాణాపాయి స్థితిలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడం ప్రాణాలను కాపాడడం మరో జన్మనివ్వడమేనని, రక్తదానం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని సమాజంలో ఉన్న అపోహలను తొలగించి రక్తదానానికి ముందుకు వచ్చేలా యువతను ప్రోత్సహించడం అభినందనీయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక సూర్యారావు పేట నక్కల రోడ్డులోని శ్రీధర్ కోచింగ్ సెంటర్ నందు మంగళవారం నిర్వహించిన మోగా రక్తదానం శిబిరాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రక్తదానం చేయడం మానవ త్వానికి మరో రూపంగా భావించాలన్నారు. ప్రాణాపాయి స్థితిలో ఉన్నప్పుడు సకాలంలో రక్తం లభించకపోవడం వలన ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. కార్ల్ ల్యాండ్ స్టీనర్ అనే ఒక మానవతావాది రక్తంలో ఉండే గ్రూపులను వర్గీకరించి ఉండకపోతే ప్రపంచంలో ఇప్పటికీ రక్తమార్పిడి కారణంగా మరణాలు సంభవించేవన్నారు. రాష్ట్రంలో అనేక మంది రక్త హీనతతో భాదపడుతున్నారని సుమారు 6 వేల మందికి పైగా తలసీమియా వ్యాధికి గురి కావడం జరిగిందని వీరి ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం రక్త మార్పిండి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం లాంటిద అన్నారు. ప్రమాదానికి గురి అయినప్పుడు, అత్యవసర శస్త్ర చికిత్సల సమయంలో రక్త అవసరం వుంటు-ందన్నారు. రక్తాన్ని దానం మాత్రమే చేయవచ్చునని ఉత్పత్తి చేయలేమన్నారు. రక్త అవసరమయ్యే జీవితాలకు రక్తదాతలే ప్రాణదాతలన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు రక్తదానం చేయవచ్చునని, జీవిత కాలంలో ఒక వ్యక్తి దాదాపు 168 సార్లు రక్తాన్ని దానం చేయవచ్చునన్నారు.

రక్తదానంతో నీరసించి పోతామనే అపోహను తొలగించి రక్తదానం చేసిన ప్రతీ సారి ఆరోగ్యవంతమైన కొత్త రక్తాన్ని పొందగలుగుతామనే విషయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి రక్తదానం వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు. కొత్త యువత కూడా ముందుకు వచ్చి స్వచ్చందంగా రక్తదాన శిబిరాలలో పాల్గొనేలా స్పూర్తిని నింపాల్సిన అవసరం ఉందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో పోటీ- పరీక్షలకు యువతను సన్నద్ధులను చేయడం తో పాటు- సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మోగా రక్తదానం శిబిరాలను ఏర్పాటు- చేసిన శ్రీధర్ కోచింగ్ సెంటర్ నిర్వహులను అభినందిస్తున్నానన్నారు. దేశ ప్రగతిలో యువత పాత్ర కీలకమన్నారు. యువతలో మెదోశక్తిని పెంపొందించి వారిని అన్ని రంగాలలో అగ్రగామిగా నిల్వాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేయడం తోపాటు మెరుగైన ఉపాధి అవకాశాలను చర్యలు తీసుకుంటు-ందని వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో శ్రీధర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు కొమ్మూరి శ్రీధర్, సీతారామిరెడ్డి, డా. మధన్ మోహన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణలో అలసత్వం తగదు

**దత్తతలను చట్టబద్ధంగానే చేపట్టాలి**

**బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు**

**విజయవాడ, (నినాదం):** : బాలల పరిరక్షణ కార్యక్రమలలో బాలల సంరక్షణ కేంద్రాలు అలసత్యం వహిస్తే సహించేదిలేదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అమలుచేస్తున్న మిషన్ వాత్సల్య మరియు మిషన్ శక్తి స్కీమ్ లపై ప్రాజెక్ట్ డైరెక్టర్ డి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పిల్లల దత్తత లీగల్‌గా జరగాలి. బాల్య వివాహాలు నిషేదించటంలో సంబంధిత అధికారులను భాగ్యస్వాములను చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించలని సూచించారు. లైంగిక బాధితులకు పరిహారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రాస్తుల పిల్లలకు మిషన్ వాత్సల్య గైడెన్స్ ఆధారంగా ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. లైసెన్స్ అర్హత కలిగిన బాలల సంరక్షణ కేంద్రాలు మాత్రమే నడపాలని డీపీవో ను ఆదేశించారు. రిజిస్టర్లు, డాకుమెంటేషన్, రికార్డులు భద్రపర్చుకోవాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బాలల సంరక్షణ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఐ సి పి, ఎస్ ఐ ఆర్, కేస్ స్టడీ రిపోర్టులు చేయాలని డీసీపీయు సిబ్బందిని ఆదేశించారు. రిస్క్యూ చేసిన బాలలకు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆర్డలు తప్పనిసరిగా ఉండాలిని సూచించారు.

# పదవీవరమణ చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా

**ఘనంగా వీడ్కోలు పలికిన బార్ అసోసియేషన్**

**తదుపరి ఎలాంటి పదవులు చేపట్టబోనన్న ఖన్నా**

**నేడు సుప్రీం చీఫ్ జస్టిస్‌గా గవాయ్ ప్రమాణం**

రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

**న్యూఢిల్లీ, (నినాదం):** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారం తో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యలాపాలు ముగిసిన తర్వాత ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఖన్నా మాట్లాడారు. తదుపరి ఎటువంటి అధికారిక పదవులను చేపట్టనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలనుకుంటున్నానని చెప్పారు. మరోవైపు జస్టిస్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా గతేడాది నవంబర్ 11 బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జీగా నియమితులైన జస్టిస్ ఖన్నా.. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు. ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మే 14న బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నూతన సీజేఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్ పేరును.. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలకుపైగా సీజేఐ పదవిలో కొనసాగనున్న జస్టిస్ గవాయ్.. నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే సేవలందించారు. దీంతో ఆయన పదవీ కాలం ముగిసింది. ఈ క్రమంలో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ నేడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.జస్టిస్ సంజీవ్ ఖన్నా.. న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2006లో శాశ్వత జడ్జి అయ్యారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల వినియోగాన్ని ఆయన సమర్థిస్తూ.. అవి పూర్తి భద్రమైనవని, దాని వల్ల బోగస్ ఓట్లు, బూత్‌ల రిగ్గింగ్‌ను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. అలాగే ఎలక్టోరల్ బాండ్లపై సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో ఖన్నా కూడా ఉన్నారు. 370 అధికరణ రద్దును సమర్థిస్తూ తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో కూడా ఆయన సభ్యుడే. కాగా తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ పేరును సీజేఐ ఖన్నా ఏప్రిల్ 16న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్.. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు. 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక చరిత్రాత్మక తీర్పులను వెలువరించిన సుప్రీంకోర్టుకు చెందిన పలు రాజ్యాంగ ధర్మాసనాలలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. పూర్వ జమ్మూ కశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ సభ్యుడిగా ఉన్నారు. రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేస్తూ కేంద్రం 2016లో తీసుకున్న నిర్ణయాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ పాత్ర ఉంది. ఎస్సీల వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారాలను అందచేస్తూ 6:1 మెజారిటీతో తీర్పును వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ ఉన్నారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఓ ముఖ్యమైన తీర్పును వెలువరిస్తూ 15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏ ఆస్తినీ కూల్చరాదని ఆదేశిస్తూ దేశవ్యాప్తంగా మార్గదర్శకాలు జారీచేసింది. అడవులు, వన్యప్రాణులు, చెట్ల పరిరక్షణకు సంబంధించిన అంశాలను విచారించే ధర్మాసనాలకు ఆయన సారథ్యం వహిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన సెంట్రల్ వర్సిటీ భూములకు సంబంధించి కూడా ఆయన తీర్పును వెలువరించారు.

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్లు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు.ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేక పోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందు కు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధికి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు గంగం పల్లిలోని ఇందిరమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రజలకు అంకితం చేశారు గంధం పెల్లి ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అవకాశాలను పరిశీలించి అభివృద్ధి చేస్తానని తెలిపారు నియోజకవర్గంలో మండలంలో కానీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఒక దరఖాస్తు ఇస్తే దాని పరిష్కరించేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు.మండలంలో సుమారుగా 15 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా శాసనసభ్యులు రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో భారీగా నష్టం

పహల్గామ్ దాడి తర్వాత ఉగ్రవాదులను నిర్మూలిస్తామని భారత్ ప్రతిజ్ఞ చేసి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ దాడిలో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. డాన్ వార్తాపత్రిక ప్రకారం, మరణించిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులలో నాయక్ అబ్దుల్ రెహ్మాన్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, నాయక్ వకార్ ఖలీద్, సిపాయి ముహమ్మద్ ఆదిల్ అక్బర్, సిపాయి నిసార్ ఉన్నారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసింది. వైమానిక దాడిలో అనేక ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్ ప్రభుత్వం, పాకిస్తాన రాజకీయ నేతలు తప్పుడు కథనాలను చెబుతూనే వస్తున్నారు. ఈ యుద్ధంలో పాకిస్తాన్ విజయం సాధించిందంటూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పాడు.

మరోవైపు, పాక్ వ్యాప్తంగా విక్టరీ ర్యాలీలు తీస్తున్నారు. ఈ ర్యాలీల్లో మాజీ క్రికెటర్ ఆఫ్రిదితో పాటు- పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ ఓ వైపు క్లియర్‌గా శాటిలైట్ చిత్రాలతో పాకిస్తాన్‌కి జరిగిన నష్టాన్ని చూపిస్తుంటే, మరోవైపు తమకు ఏం కాలేదు, భారత్ తీవ్రంగా నష్టపోయిందని ఒక ఫేక్ ప్రచారాన్ని పాకిస్తాన్ చేస్తోంది. ఇదేలా ఉంటే, తాజాగా పాకిస్తాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ.. భారత్ తమ 11 వైమానిక స్థావరాలపై క్షిపణి దాడి చేసినట్లు అంగీకరించారు.

భారతదేశంతో జరిగిన ఘర్షణల్లో పాకిస్తాన్ విమానాలు దెబ్బతిన్నట్లు- చెప్పాడు. పాకిస్తాన్ జెట్‌ని భారత్ కూల్చినట్లు స్పష్టమైన ఆధారాలతో వెల్లడించింది. అయితే, ఇషాక్ దార్ మాత్రం తమ జెట్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు- అంగీకరించారు. భారత పైలట్ ఎవరూ కూడా పాకిస్తాన్ వద్ద లేరని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని చాలా కీలకమైన ఎయిర్ బేస్‌లపై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది.

శనివారం తెల్లవారుజామున రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో సహా సర్గోదా, రఫికీ, జకోబాబాద్, స్కర్దు వంటి ఎయిర్ బేస్‌లపై విరుకుపడింది. మొత్తంగా భారత్ పాక్‌కి చెందిన 11 వైమానిక స్థావరాలను దెబ్బతీసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన తర్వాత 35-40 మంది పాకిస్తాన్ సైనిక సిబ్బంది మరణించినట్లు- భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం । తెలంగాణ
14 మే 2025
www.ninadam.co.in

# సింగరేణిలో మందుల కొరత.. రోగుల వేత

- నస్పూర్, ఆర్కే8 డిస్పెన్సరీలో సరిపడా మందుల్లేవ్






మంచిర్యాల ప్రతినిధి, మే 12,(నినాదం న్యూస్): శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి ఆధ్వర్యంలో నడిచే ఆర్కే 8, నస్పూర్ డిస్పెన్సరీలలో మందుల సరఫరా ప్రక్రియ గందరగోళంగా మారింది. మందుల చేరవేసే వ్యవస్థ గాడి తప్పింది. ఫలితంగా కార్మికులకు అవసరమైన మందులు సకాలంలో అందక ఇబ్బంది పడుతున్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో వస్తున్న కార్మిక కుటుంబాలకు చుక్కెదురవుతోంది. రెండు డిస్పెన్సరీలలో మందులు పూర్తి స్థాయిలో లభించడం లేదు. కార్మికులు అడిగితే సరఫరా లేదు. బయట కొనుక్కోవాలని ఉచిత సలహా ఇస్తున్నారని పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జాయింట్ పెయిన్స్, బీపీ, షుగర్, గుండె, శ్వాసకోశ, మూత్రపిండ, పెరాలసిస్, జ్వరం, జలుబు ఇతర వ్యాధులతో బాధపడే సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, రిటైర్డ్ కార్మికులు డిస్పెన్సరీలకు వస్తుంటారు. ఇక్కడ మందులు లేవంటూ సిబ్బంది అవస్థలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీపీ, షుగర్ వాడే ఉద్యోగులకు నెలకు సరఫడా మందులు ఒకేసారి గతంలో ఇచ్చేవారు. ఇప్పుడు వారం, పది రోజులకు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇదేంటని అడిగితే మందుల కొరత ఉందని సిబ్బంది సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిటైర్డ్ కార్మికులు దూర ప్రాంతం నుంచి నెల రోజులకు వచ్చి సరిపడా మందులు తీసుకొని వెళ్తుంటారు. ప్రస్తుతం అలా ఇవ్వకపోవడంతో దూరం ప్రాంతం నుంచి మందుల కోసం వచ్చిన వృద్ధులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మందులు బయట కొనుక్కునే పరిస్థితి తలెత్తడంతో కార్మికులు మండి పడుతున్నారు. మందుల సమస్య రోజురోజుకు తీవ్రమై కార్మికులకు శాపంగ మారుతున్నది. సమస్య అధికంగా ఉన్నప్పటికీ సింగరేణి అధికారులు దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**కార్మికుల సంక్షేమం ఎక్కడ?**

సింగరేణి కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం పెద్దపీట వేస్తుందని అధికారులు పదే పదే చెబుతుంటారు. డిస్పెన్సరీలో మందుల కొరత ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పటికైన అధికారులు స్పందించి మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

**మందులు సమకూర్చడంలో యాజమాన్యం విఫలం.**
**– సురేందర్ రెడ్డి, టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి**

శ్రీరాంపూర్ ఏరియాలోని డిస్పెన్సరీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో లేకపోవడం అధికారులు నిర్లక్ష్యం అని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర ప్రధాన కార్యదర్శ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి నిధులు యాజమాన్యం సింగరేణికి సంబంధం లేని వద్ద లక్షలాది రూపాయలు ఖర్చు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించిన మందులు సకాలంలో సమకూర్చడంలో యాజమాన్యం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. త్వరలో మందులు అందుబాటులో లేకుండా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

**త్వరలో అందుబాటులోకి వస్తాయి**
**– శ్రీనివాస్, శ్రీరాంపూర్ జీఎం**



డిస్పెన్సరీలకు సరిపడ మందుల కోసం ఇండెంట్ పెట్టడం జరిగిందని శ్రీరాంపూర్ జీయం శ్రీనివాస్ పేర్కొన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో రానున్నాయని పేర్కొన్నారు. మందులు తక్కువ ఉన్నందున 15 రోజులకు సరిపడ మందులు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారు మందుల కోసం ఎవరిని పంపించిన వారికి అందజేస్తామని పేర్కొన్నారు. కార్మికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

# మహాలక్ష్మి సబ్సిడీ.. సందిగ్ధం

- వంటింట్లో బండ భారం
- ప్రస్తుత సిలిండర్ ధర924
- ఉమ్మడి జిల్లాలో.. 12.95 లక్షల గ్యాస్ కనెక్షన్లు




కోదాడ( నినాదం): బడా బాబులకు రాయితీలు.. పేదలపై భారాలు పడుతూనే ఉన్నాయి. నిత్యం పెరుగుతున్న ధరలకు సతమతమవుతున్న సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వం సిలిండర్ పై 50 రూపాయలు పెంచి వంటింట్లో మంట. పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గుడ్డిలో మెల్లగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లో భాగంగా.. మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకు ఒక సిలిండర్ అమలు చేస్తామని ప్రకటించి కాస్త ఊరట కలిగించడంతో కొద్దిమందికి లబ్ధి చేకూరుతుంది. అని భావిస్తున్నప్పటికీ అమల్లోకి వచ్చేసరికి అదిగో మహాలక్ష్మి పథకం ఇదిగో 500 రూపాయలకే సిలిండర్ అన్నట్లు కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం భారం చేసే విధంగా సిలిండర్ పెట్రోల్ డీజిల్ ధరలను సందర్భం లేకుండా పెంచేసి ప్రజలపై భారం వేసింది. గతంలో 874 ఉంది ప్రస్తుతం ప్రభుత్వం పెంచిన 50 రూపాయలతో 924 ధర చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే ఇస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ సిలిండర్ రి ఫీలింగ్ చేసేటప్పుడు పూర్తిస్థాయిలో 924 చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది.గత సంవత్సరం ఫిబ్రవరిలో అట్టహాసంగా ఈ స్కీమ్ను ప్రారంభించింది. అయితే మొదట వినియోగదారులు మొత్తం డబ్బు చెల్లిస్తే రూ.500 పోనూ.. మిగతా డబ్బు ప్రభుత్వం తిరిగి ఖాతాల్లో జమ చేసేది. కానీ, నిధుల కొరతతో సబ్సిడీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావట్లేదు.అయితే ఈ విషయం తెలియని వినియోగదారులు గ్యాస్ డీలర్లు, బ్యాంకుల దగ్గరకు వెళ్లి సబ్సిడీ డబ్బులు ఎందుకు రావడం లేదని ఆరా తీస్తున్నారు. వారు తమకేమీ తెలియదని దాట వేస్తున్నారు.

**ఉమ్మడి. నల్లగొండ జిల్లాలో గ్యాస్ కనెక్షన్లు ఇలా..**

మూడు జిల్లాల్లో 12.95 లక్ష గ్యాస్ కనెక్షన్లు. నల్గొండలో 6.18 లక్షలు, సూర్యాపేటలో 4.24 లక్షలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2.52 కనెక్షన్లు ఉన్నాయి మొత్తం 12.95 లక్షలు కనెక్షన్లు ఉన్నాయి.


**జిల్లా వ్యాప్తంగా...4,10,075 గ్యాస్ కలెక్షన్లు...**

సూర్యాపేట జిల్లాలో మూడు కంపెనీలకు చెందిన 13 సాధారణ డిస్ట్రిబ్యూటర్లు, 12 గ్రామీణ డిస్ట్రి బ్యూటర్లు ఉన్నారు. ఈ 25 ఏజెన్సీల పరిధిలో 2,01,369 సింగిల్ సిలిండర్ కలెక్షన్లు, 65,146 డబుల్ సిలిండర్ కనెక్షన్లు, 55,537 దీపం కనెక్షన్లు, 44,322 ఉజ్వల, 43,701 సీఎస్ఆర్ కనెక్షన్లు మొత్తం 4,10,075 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో కుటుంబం సంవత్సరానికి సుమారు 6 సిలిం దర్లు, పట్టణ ప్రాంతాల్లో సుమారు 8 నుంచి 12 సిలిండర్లను వినియోగిస్తుంటారు. సరాసరి ప్రతి నెలా 25 ఏజెన్సీల ద్వారా 2 లక్షల సిలిం దర్లు సరఫరా అవుతున్నట్లు సమాచారం. మహాలక్ష్మి పథకం. ద్వారా రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తుంది. అని ప్రకటించినప్పటికీ. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ పై ఇస్తున్న 40 రూపాయలు సబ్సిడీ మాత్రమే ఖాతాల్లో జమవుతుంది. మహాలక్ష్మి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 12 సిలిండర్లు పొందవచ్చని 12 సిలిండర్లు కేవలం 500 రూపాయలకు మాత్రమే రీఫిలింగ్ చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నప్పటికీ అమల్లోకి వచ్చేసరికి ఒక్కొక్క లబ్దిదారునికి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఆరు నెలలకు ఒకమారు కూడా ఖాతాలో జమ కావడం లేదని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు వేధిస్తుంటే మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే 500 రూపాయలకే సిలిండర్ పథకం లక్ష్యం గొప్ప గొప్పదైనప్పటికీ అమల్లో నీరు కారుతుంది. సబ్సిడీ రావడం లేదని ఎవరిని అడగాలి ఎవరు సమాధానంచెప్తారు. అనే విషయం కూడా నేటికీ స్పష్టత లేదు. ప్రజా పాలన ద్వారా నమోదు చేసుకున్న కొద్ది మందికి మాత్రమే మహాలక్ష్మి పథకం అర్హులయ్యారు. తమ పేరు పేరు మహాలక్ష్మి పథకంలో ఎంపిక అయిందని నెలకు ఒక సిలిండర్ కేవలం 500 రూపాయలకే పొందవచ్చని ఆశపడ్డ లబ్దిదారులకు నిరాశే మిగులుతుంది. నెలలు గడుస్తున్నాయి సబ్సిడీ ఖాతాలో జమ అవుతుందా లేదా. సబ్సిడీ అనేది సందిగ్ధంలో పడిపోయింది.

# సీబీయస్ఈ ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం

- పది లో 500 మార్కులకు 497 మార్కులు మమోహ్మద్ షాజ్నెన్ తబాసుమ్ జాతీయ స్థాయిలో సాధించింది
- 12వ తరగతి లో 500 మార్కులకు, వి.సంజీత రెడ్డి 482 మార్కులు, సాధించింది
- డా. నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్






కరీంనగర్, మే 13(నినాదం న్యూస్) : సంచలన ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని చక్కటి ప్రణాళికలతో అత్యుత్తమ ఫలితాలను సాధించడం అల్ఫోర్స్కే సాధ్యమవుతుందని సాధ్యమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఆధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ సి.బి.యస్.ఇ కి చెందినటువంటి విద్యార్థులు మంగళవారం రోజున ప్రకటించిన సి.బి.యస్.ఇ. 10వ తరగతి, 12వ తరగతి ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అల్ఫోర్స్ హైస్కూల్ ఆరంభం నాటి నుండి జాతీయ స్థాయి మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించడమే కాకుండా అగ్రగామిగా నిలుస్తుందని తెలుపుతూ ఈ సంవత్సరం సైతం జాతీయ స్థాయిలో ప్రభావితం చేసే విధంగా మార్కులు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఇప్పటి వరకు ప్రకటింపబడిన వివిధ పరిక్షల ఫలితాల్లో అల్ఫోర్స్ ఉత్తమ స్థానంలో ఉన్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపరను కొనసాగిస్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మరింత ఉత్సాహాన్ని పెంపొందించుకొని ఆదర్శనీయంగా కొనసాగుతామని వారు తెలిపారు.

**10వ తరగతి ఫలితాలు : 500 మార్కులకు**

మమోహ్మద్ షాజ్నెన్ తబాసుమ్ జాతీయ స్థాయిలో 99.4శాతంతో 497 మార్కులు సాధిండమే కాకుండా జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిల్వడం చారిత్రాత్మకమని తెలిపారు.ఎం.సుచీత్ రెడ్డి 98.6% తో 493 మార్కులు, జె.సుప్రభ 98.4% తో 492 మార్కులు, ఆర్.వేదిక, టి.హార్షిని, 98.2% తో 491 మార్కులు, డి.హార్షిత్, 489 మార్కులు, బి.ఆక్రుతి, సిహెచ్ అనీష్ కుమార్, రయానుద్దీన్, 488 మార్కులు, ఎ.నక్షత్ర, పి.శ్రీవర్షిత, కె.నక్షత్ర రెడ్డి 486 మార్కులు, ఎస్. శాలిని, అబ్దుల్ రఫే 484 మార్కులు, డి.వివే డి.వివేక్ 483 మార్కులు, టి. హార్షవర్ధన్, ఇ.ప్రనీత్ రెడ్డి 482 మార్కులు, ఆర్య, కె. విస్వజ , రెడ్డి 481 మార్కులు, రమేసా ఫాతీమా, టి.అభిరామ్ రెడ్డి 480 మార్కులు సాధించి ముందంజలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా సమాదానాన్ని ఇవ్వడం చాలా స్ఫూర్తి దాయకమని తెలిపారు.12వ తరగతి ఫలితాలు: 500 మార్కులకు వి.సంజీత రెడ్డి 96.4% తో 482 మార్కులు, ఎన్. అనిరుద్ సాయి 96.4% తో 482 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.6% తో 478 మార్కులు, జె.వమీకా 94.6% తో 473 మార్కులు, జె.వమీకా 94.6% తో 473 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.6% తో 478 మార్కులు, ఇ.మృనాలిని 94.6% తో 473 మార్కులు, అబ్దుల్ హాక్ 92.2% తో 461 మార్కులు, టి.సాయి విఘ్నేశ్ 92.2% తో 461 మార్కులు, డి.శ్రీహాన్ కౌశిక్, 92% తో 460 మార్కులు, ఎన్. మైత్రేయి 91.2% తో 456 మార్కులుసాదించి అత్యుత్తమ స్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా నిలిచారని తెలిపారు.స్ఫూర్తిదాయ కంగా విద్యార్థులు 10వ తరగతిలో అత్యధిక సంఖ్యలో 90% మార్కులు సాధించారని, 12వ తరగతి ఫలితాల్లో 13 మంది విద్యార్థులు 90% మార్కులు సాధించడం చాలా చారిత్రాత్మ విజయమని కొనియాడారు.

ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపర కొనసాగింపుకు అహర్నిషలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి, సహాకారం అదిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ విజయాలను మరింత ఉత్సాహంతో పెంపొందిచి దిక్సూచిగా ఉంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ చిందులు

- శబ్దాలకు ఉలిక్కిపడ్డ రోగులు చర్చ నియాంశంగా మారిన ప్రభుత్వ ఆసుపత్రి తీరు
- నర్సులతో కలిసి సూపరిండెంట్ స్టెప్పులు వివాదాస్పదంగా మారిన ఆసుపత్రి వైద్యులు సంఘటన



చెన్నూర్ మే 13 (నినాదం న్యూస్) : చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి లో వివాదాస్పదంగా మారిన నర్సుల దినోత్సవం వేడుకలు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ సత్యనారాయణ గదిలో ఒక్క మగాడు సాంగ్ తో నర్సులతో కలిసి చిన్నపాటి స్టెప్పులతో డ్యాన్సులు వేయడం చర్చనీయంశంగా మారింది. డ్యూటీ టైంలో రోగులను గాలికి వదిలేసి చిందులు వేయటంతో గది నుంచి పెద్దగా శబ్దం, కేరింతలు రావడంతో ఈ తతంగం అంతా చుసిన రోగులు బంధువులు బిత్తర పోయారు.. నర్సుల దినోత్సవ వేడుకలు అంటే నలుగురికి ఆదర్శంగా ఉండాలి గానీ ఇలా చిందులు వేయడం ఏంటని, ఇదేం ఖర్మరా బాబని తలలు పట్టుకుంటున్న పట్టణ ప్రజలు వివాదాస్పదంగా మారిన ఆసుపత్రి యజమాన్యం తీరు ఇలాంటి సంఘటనలు మళ్లీ పునర్వృతం కాకుండా చిందులు వేసిన వారి పై అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు



**Unity Small Finance Bank Limited**

కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం |
|---|---|
| 1. ఏంజెల్ డిజైనర్ వేర్ అండ్ లేడీస్ కార్నర్, 2. జడల వినోద్ కుమార్, 3. జడల మంజుల<br>రుణ ఖాతా నెం.లు- USFBHYDLOAN000005014706<br>స్వాధీనత రకం: లాంఛనప్రాయం, స్వాధీనత తేదీ: 08-05-2025 | డిమాండ్ నోటీస్ తేది: 09-12-2024. మొత్తం 06.12.2024 నాటికి రూ. 26,02,924.64/- (రూపాయలు ఇరవై ఆరు లక్షలు రెండు వేల తొమ్మిది వందల ఇరవై నాలుగు మరియు పైసలు అరవై నాలుగు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: టిఎస్, హైదరాబాద్, బంజారాహిల్స్, షేక్‌పేట్, ఎన్‌బిటి నగర్ వద్ద ఉన్న వార్డు నెం.12, బ్లాక్ -కె, టిఎస్ నెం. 7/3, సర్వే నెం.403లోని 45 చ.గ.లు లేదా 37.63 చ.మీ.ల విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ అంతస్తు, 2వ అంతస్తు మరియు 3వ అంతస్తు, మున్సిపల్ నెం. 8-2-684/117 పిటిఐఎన్: 1185503138 గల గృహం యావదాస్తి. సరిహద్దులు:- సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: 8-2-684/117, దక్షిణం: రోడ్, తూర్పు: 8-2-684/117, పశ్చిమం: 8-2-684/118. | |
| 1. రేణుకా లేడీస్ టైలర్, 2. కన్నారం కృష్ణ, 3. కన్నారం రేణుకా రుణ ఖాతా నెం.లు - USFBHYDLOAN000005011839<br>స్వాధీనత రకం: లాంఛనప్రాయం, స్వాధీనత తేదీ: 07-05-2025 | డిమాండ్ నోటీస్ తేది: 09-12-2024. మొత్తం 06.12.2024 నాటికి రూ. 11,04,312.32/- (రూపాయలు పదకొండు లక్షల నాలుగు వేల మూడు వందల పన్నెండు మరియు పైసలు ముప్పై రెండు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టబడిన/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మూసాపేట్ జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద బాలానగర్ మండలం, ఫతేనగర్ గ్రామం, శివ శంకర్ నగర్ వద్ద ఉన్న మొత్తం కట్టబడి ప్రదేశము 200 చ.అ.ల (ఎ.సి.సి)తో పాటు 50 చ.గ.లు లేదా 41.80 చ.మీ.ల విస్తీర్ణము గల నెం. 10-7-89, పిటిఐఎన్ నం. 1141001703 గల గృహము యావదాస్తి. సరిహద్దులు:- సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం :: 12'-0" వెడల్పు రోడ్డు. దక్షిణం :: పొరుగువారి ఇల్లు. తూర్పు :: పొరుగువారి ఇల్లు చంద్రమౌళికి చెందినది. పశ్చిమం :: పొరుగువారి ఇల్లు నం.10-7-88. | |
| 1. దేవేందర్ మార్బుల్స్ ఫిట్టింగ్ అండ్ పాలిషింగ్ 2. భూక్య దేవేందర్ 3.కునుసోత్ భూమిక 4. భూక్య శాంతమ్మ<br>రుణ ఖాతా నెం.లు - USFBHYDLOAN000005013195<br>స్వాధీనత రకం: లాంఛనప్రాయం, స్వాధీనత తేదీ: 09-05-2025 | డిమాండ్ నోటీస్ తేది: 12-09-2024. మొత్తం 12.09.2024 నాటికి 10,56,888.18/- (రూపాయలు పది లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది మరియు పైసలు పద్దెనిమిది మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టబడిన/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: జి.పి. రెడ్డినాయక్‌తాండ, తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, బొల్లేపల్లి గ్రామ శివారు రెడ్డినాయక్‌తాండ వద్ద ఉన్న 240 చ.అ.ల ఎ.సి. షీట్ రూఫ్‌తో 250 చ.గ.లు లేదా 209 చ.మీ.ల విస్తీర్ణములో రెండు గదులు మరియు ఖాళీ ప్రదేశము కలిగిన గ్రామకంఠంలోని నం.2-32 (అసెస్‌మెంట్ నం.135 ప్రకారం) గల గృహము యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం :: 10'-0" వెడల్పు సిసి రోడ్, దక్షిణం :: భుక్య సిద్ధు ఇల్లు. తూర్పు :: భుక్య హేమ ఇల్లు, పశ్చిమం:: భుక్య బద్య ఓపెన్ ప్లేస్. | |
| 1. జై మాతాది ఫర్నీచర్స్ 2. దీప్ చంద్ చౌహాన్ 3. సుందరి సుందరి.<br>రుణం ఖాతా నెం.- USFBHYDLOAN000005016131<br>స్వాధీనత రకం: లాంఛనప్రాయం, స్వాధీనత తేదీ: 07-05-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10-02-2025. మొత్తం: 03/02/2025 నాటికి రూ. 23,45,909.46/- (రూపాయలు ఇరవై మూడు లక్షలు నలభై ఐదు వేల తొమ్మిది వందల తొమ్మిది మరియు పైసలు నలభై ఆరు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టబడిన/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి, సబ్ జిల్లా: హయత్‌నగర్ అధికార పరిధిలోని జి.హెచ్.ఎం.సి. పరిధిలో హయత్‌నగర్ సర్కిల్-3, బ్లాక్ నెం.3, వార్డు నెం.4 క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, హయత్‌నగర్ గ్రామం, అన్మగల్ వద్ద ఉన్న ఆర్‌టిసి కాలనీకి ఆనుకొని ఉన్న సర్వే నెం.లు 68 మరియు 69 లలోని 167.23 చ.మీ.లకు సమానమైన 200 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.21 గల భూమి యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం.28, దక్షిణం: 25 అడుగుల వెడల్పు రోడ్డు. తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు పశ్చిమం: ప్లాట్ నెం.20. | |
| 1. మెస్సర్స్ మణికంఠ టిఫిన్ సెంటర్ 2. గద్దం సురేష్ 3. గీతాంజలి గద్దం.<br>రుణ ఖాతా నెం.:- USFBHYDLOAN000005014929<br>స్వాధీనత రకం: లాంఛనప్రాయం, స్వాధీనత తేదీ: 07-05-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025. మొత్తం: 03/02/2025 నాటికి రూ. 16,05,464.10/- (రూపాయలు పద్నాలుగు లక్షల ఐదు వేల నాలుగు వందల అరవై నాలుగు మరియు పైసలు పది మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టబడిన/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: జి.పి. బస్వాన్‌పూర్ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, బస్వాపూర్ గ్రామం వద్ద ఉన్న 306 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ఏరియాతో 109.516 చ.మీ.లకు సమానమైన లేదా 131 చ.గ.ల విస్తీర్ణము ఒక గది, ఒక పూజ గది, ఒక వంటగది మరియు టాయిలెట్లతో కూడిన ఓపెన్ ప్లేస్ కలిగిన నం. 1-53, (గ్రామకంఠం), అసెస్‌మెంట్ నం. 62 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: - సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: గద్దం కలమ్మ ఇల్లు పశ్చిమం: మోతుకుపల్లి పోషయ్య ఓపెన్ ప్లేస్, ఉత్తరం: గుజ్జ రాజు ఇల్లు దక్షిణం: 3'-0" వెడల్పు ఓపేన్ ప్లేస్ జి. యాదగిరికి చెందినది మరియు 15'-0" వెడల్పు దారి. | |
| 1. రాజ్‌కుమార్ ఎంటర్‌ప్రైజెస్ 2. ధన్వత్ రాజ్‌కుమార్ 3. ధన్వత్ జ్యోతి.<br>రుణం ఖాతా నెం.:- USFBHYDLOAN000005013258<br>స్వాధీనత రకం: లాంఛనప్రాయం, స్వాధీనత తేదీ: 07-05-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025. మొత్తం: 03/02/2025 నాటికి రూ. 10,74,755.54/- (రూపాయలు పది లక్షల డెబ్బై నాలుగు వేల ఏడు వందల యాభై ఐదు మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టబడిన/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం, జాంపల్లి గ్రామం వద్ద ఉన్న 200.0 చ.గ.లు లేదా 167.2 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 1-64 (అసెస్‌మెంట్ నం.64) (ఒక గది & ఏసిసి షీట్‌తో ఓపెన్ యార్డ్ 100 చదరపు అడుగులు) కలిగిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: సి.సి. రోడ్ పశ్చిమం: డి. బుజమ్మ ఇల్లు ఉత్తరం : డి. బుజమ్మ ఓపెన్ ప్లేస్, దక్షిణం: డి. సుదర్శన్ ఓపెన్ ప్లేస్. | |

తేది: 14.05.2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి- యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్





# ఒకే దేశం ఒకే ఎన్నిక సంచలన సంస్కరణ

- ఖర్చుతో పాటు సమయం ఆదా
- ప్రభావితానికి పూర్తి అడ్డుకట్ట
- బిజెపి రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య



పెద్దపల్లి గోదావరిఖని మే 23 (నినాదం న్యూస్) : ఒకే దేశం ఒకే ఎన్నిక సంచలన సంస్కరణ అని బిజెపి రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య అన్నారు. మంగళ వారం సాయంత్రం గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై ఆమె మాట్లాడారు. దేశమంతుడా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వలన ఖర్చుతో పాటు సమయం ఆదా అవుతుంది అన్నారు. జెమిలీ ఎన్నికలు నిర్వహించడం వలన ఒక ప్రాంతపు ఎన్నిక ఫలితాలు మరో ప్రాంతంపై ప్రభావితం చూపకుండా చేస్తాయని అన్నారు. తరచూ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో అభివృద్ధి కుంటుపడుతున్నదని అన్నారు. ప్రలోభాలను సైతం అరికట్ట వచ్చని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు శివాజీ, స్వామి, లక్ష్మీ నారాయణ, శేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తార్నాక డివిజన్ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ!



హైదరాబాద్, మే 13(నినాదం న్యూస్) : తార్నాక డివిజన్లో నిలిచిపోయిన పలు పనులను పునరుద్ధరించేందుకు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వినోభ నగర్లో స్మశాన వాటిక సుందరీకరణ పనులను, లాలాపేట్ రోడ్డుకు విస్తరణ పనులను సమీక్షించారు. పనులు వేగంగా పూర్తిచేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. తార్నాక డివిజన్ అభివృద్ధి దిశగా ముందంజ వేయాలని, ప్రజల అవసరాలను తక్షణమే తీర్చేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిహెచ్ఎంసి అధికారులు సువర్ణ, వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ లాల్, మంత్రి ప్రవీణ్, సుభాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**– రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని మార్చండి**



వనపర్తి ప్రతినిధి, మే13 (నినాదం న్యూస్) వనపర్తి పట్టణంలోని భగత్ సింగ్ నగర్ ఈద్గా మజీద్ గేటు ముందర ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారిందని 22 వ వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను అన్నారు. రోడ్డుకు మధ్యలో విద్యుత్ స్తంభం ఉందని, ట్రాన్స్ఫార్మర్ దిమ్మె కిందికి ఉండడంతో ఎప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. మజీదులో ఉర్దూ మీడియం పాఠశాల (మదర్సా) ఉందని, విద్యార్థులు నిత్యం ఈ రోడ్డుపై తిరుగుతుంటారని తెలిపారు. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి కరెంట్ వైరు లోపల ఉండే అల్యూమినియం తీగ బయటకి రావడంతో అట్టి వైరుకి టేపు చుట్టినట్లు మెకానిక్ శ్రీను తెలిపారు. విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ను ఎత్తైన స్తంభం పై ఏర్పాటు చేసి దానిపై ఉంచాలని, రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాన్ని ప్రక్కకు షిఫ్ట్ చేయాలని, ప్రమాదకరంగా ఉన్న వైర్లను పైకి మార్చాలని ఆయన అన్నారు. నిత్యం ప్రజలు, వాహనాలు తిరిగే రోడ్డు కాబట్టి ఎలాంటి ప్రమాదం జరగక ముందే విద్యుత్ అధికారులు స్పందించి ఈ పనులను పూర్తి చేయాలని మెకానిక్ శ్రీను కోరారు

## కాల్పుల విరమణపై విమర్శలు తగవు !

సంపాదకీయం

యుద్ధాన్ని అర్థాంతరంగా అపారు. అమెరికా పెత్తనమేంటి..? ఎవరిని అడిగి కాల్పులు ఆపారు.. ఎందుకు పాక్‌పై పూర్తిస్థాయి దాడికి పూనుకోలేదు. పాక్ జుట్టు చేతికి అందే సమయంలో మోడీ లొంగిపోయారు. ఇలా రకరకాల ప్రశ్నలు ఇప్పుడు మోడీ లక్ష్యంగా సంధిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ వారు ఓ అడుగు ముందుకు వేసి ఆనాడు ఇందిరా గాంధీ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని, నాటి ఆమె ప్రసంగాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నిజానికి మోడీ అమెరికా లేదా, పాక్‌కు తలొగ్గారని ఎవరైనా అనుకుంటే భ్రమే అవుతుంది. ఎందుకంటే ఆయన ప్రసంగం విన్నవారు ఈ భ్రమల నుంచి బయటపడాలి. మోడీ ఎక్కడా రాజీపడలేదు. అలాగే పాకిస్థాన్‌కు గతంలో కన్నా గట్టి దెబ్బ కొట్టారు. అంతే కాకుండా కాచుకో అని హెచ్చరించారు. తోక రa◌ాడిస్తే పాక్ మసవుతుందని నిరూపించారు. ఉగ్రవాదులను ఉసిగొల్పితే నేరుగా పాక్‌పై దాడి చేస్తామని హెచ్చరించారు. ఇక ఇందిర విషయానికి వస్తే..1971లో బంగ్లాదేశ్ విముక్తితో బాగుపడ్డది బంగ్లా తప్ప భారత్ కాదు. కొత్తగా దేశం అవతరించింది. అదికూడా మనకు పక్కలో బల్లెంలా తయార య్యిందని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. అక్కడా హిందువులను ఊచకోత కోశారు. కనీస కృతజ్ఞత లేకుండా బంగ్లాదేశం నేతలు వ్యవహరిస్తున్నారు. ఇకపోతే ఆనాటి యుద్ధం లో 93వేల మంది పాక్ సైనికులు పట్టుబడితే ఉదారంగా వదిలేశారు. ఆనాడే పట్టుబట్టి పివోకెను స్వాధీన పరచుకునే అవకాశం ఉన్నా వదిలిపెట్టారు. ఇదీ ఇందిరాగాంధీ నిర్వాకం. ఆనాడు గట్టిగా బుద్ధి చెబితే ఇప్పుడు భారత్‌కు ఉగ్రవాదుల సమస్యలు వచ్చేవి కావు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకుంటే మంచిది. అన్నింటికన్నా ముఖ్య విషయమేంటంటే ఆపరేషన్ సింధూర్ కేవలం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు మాత్రమే ఉద్దేశించినది. ఈ క్రమంలో పాక్ కాల్పులకు తెగబడగా మన సైనిక దళాలు మరో అడుగు ముందుకు వేసి పాక్‌ను చావుదెబ్బ కొట్టాయి. మరో వందేళ్లయినా కోలుకోకుండా సర్వనాశనం చేశాయి. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధంచేసి ప్రతిదాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచంతో పాటు దేశం కూడా శ్లాఘిస్తోంది. ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠ అమాంతంగా పెరిగింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరిలోనూ ప్రతీకారేచ్ఛ రగిలిపోయింది. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని దేశ ప్రజలంతా నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతిదాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిరదో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోదీ చతురతకు ఇది నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో లక్ష్యం నెరవేరింది. పాక్ గడ్డపై 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. తరవాత పాక్ దీనికి కట్టుబడి అభినందించకుండా ఉగ్రవాదులకు అండగా నిలిచింది. అకారణంగా భారత్‌పై కాల్పులకు తెగబడిరది. దీంతో భారత్ ధీటుగా సమాధానం ఇవ్వండంతో చివరకు దానికి చావుదెబ్బ తప్పలేదు. ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి. అణుస్థావరంపై దాడి జరిగింది. చివరకు కోలుకోలేని స్థితిలో కాళ్లబేరానికి వచ్చింది. మనం నేరుగా చెబితే ఒప్పుకోమన్న భయంతో అమెరికాను వేడుకుంది. అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు నడిపి కాల్పుల విరమణకు ఒప్పించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామంగా చూడాలి. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ ముగియలేదని మోడీ తేల్చారు. సైన్యం కూడా తేల్చింది. ఏమాత్రం అల్లరి జరిగినా ఈసారి దాడికి రెడీగా ఉంటామని, సింధూర్ ముగియలేదని తేల్చి చెప్పాం. ఉగ్రవాదాన్ని, చర్చలను ఒకేగాటిన కట్టలేమని చెప్పారు. నీళ్లను రక్తాన్ని కలిపి పారించలేమన్నారు. పివోకె, ఉగ్రవాదంపైనే తదుపరి చర్చలని కూడా మోడీ తేల్చారు. ఇవి గ్రహించకుండా పాక్పై కాల్పుల విరమణ గురించి విమర్శలు చేసేవారు గతాన్ని, ప్రస్తుతాన్ని గమనించి మాట్లాడితే మంచిది. ఇకపోతే పాక్ ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతమైన నేతగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. కానీ ఇప్పుడు ఉన్నంతగా ఆనాడు పరిస్థితులు అనుకూలించలేదు. ఆనాడే పివోకేను ఇస్తేనే సైనికులను వదులుతామని ఇందిర చెప్పి వుంటే సమస్య ఇంత దాకా వచ్చేది కాదు. భారత్‌తో నేరుగా తలపడి నెగ్గే పరిస్థితి లేనందున ఉగ్ర మూకల ద్వారా మన దేశంలో అలజడులు సృష్టించే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోంది. ఈ క్రమంలో పాక్‌లో తిష్ఠ వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ ఐఎస్‌ఐ ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడిరది. తాము శత్రు దేశంగా పరిగణించే భారత్‌ను ఏదో చేయాలన్న దుగ్ధతో పాకిస్థాన్ తన తల కొరివిని తానే పెట్టుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పుడు పహల్గామ్ దాడి తరవాత ఇక పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి దూకుడుగా భారత్‌పై దాడికి దిగే ఛాన్స్ తక్కువ. భారత్ అమ్ముల పొది ఏమిటో పాక్‌కు తెలిసి వచ్చింది. మళ్లీ ఇలాంటి ప్రయత్నం చేస్తే పాక్ ముక్కచెక్కలు కాక తప్పదు. అందుకు మోడీ వ్యూహంతోనే ఉంటారు. భారత రక్షణ దళాలు కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సిద్దంగా ఉన్నాయి. ఇక్కడ అమెరికాకు తలొగ్గి సిందూర్‌ను నిలిపివేశారన్న విమర్శల నుంచి బయపటడి దేశం మొత్తంగా ఒక్కటే అన్న నినాదంతో ముందుకు సాగాల్సి ఉంది.

## ముక్తిమార్గం... చార్‌ధామ్ యాత్ర



మనదేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గల గంగోత్రి, యమునోత్రి, కేదారనాథ్, బద్రీనాథ్‌లను కలిపి చార్ ధామ్ అని పిలుస్తారు. ఈ ఏడాది అక్షయ తృతీయ రోజున చార్‌ధామ్ యాత్ర మొదలైంది. లక్షలాది మంది హిందువులు ఈ యాత్రలో పాల్గొందామనుకునే సమయంలో పహల్గామ్ దాడి జరిగింది. అయితే కాల్పుల విరమణ జరగడంతో ఇప్పుడు చార్‌ధామ్ యాత్రకు నమ్మకం ఏర్పాడిరది. ప్రభుత్వం కూడా గతం కన్నా మిన్నగా భద్రతా ఏర్పాట్లను చేసింది. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జననమరణ చక్రభ్రమణం నుంచి విముక్తి దొరకుతుందని నమ్మకం. కేదార్ నాథ్ జ్యోతిర్లింగ దర్శనం తర్వాత స్వామివారి అభిషేక జలం స్వీకరించిన భక్తులకు తప్పక మోక్షం సంప్రాప్తిస్తుందని చెప్తారు. బద్రీనాథ్ దామ్ సందర్శన చేసిన వారు తిరిగి గర్భప్రవేశం చెయ్యడని, ముక్తిని పొందుతాడని శాస్త్రం చెబుతోంది. చార్‌ధామ్ ప్రయాణం వెనుకున్న కారణాలు, ఈ యాత్ర ప్రాశస్త్యం కారణంగా ప్రజలు చార్‌ధామ్ యాత్రకు ఆసక్తి చూపుతారు. ఈ యాత్ర చేయడం వల్ల జీవితానికి ఎన్నో ఆధ్యాత్మిక ప్రయోజనాలు లభిస్తాయని ప్రశస్తి. పరమాత్ముడితో అనుసంధానం చేసే యాత్రే చార్‌ధామ్ యాత్ర. తీర్థయాత్ర చేసే సంకల్పం చేశారంటేనే ఎక్కడో సాత్వికత ఉందని అర్థం. చార్ ధామ్ ఒక సుదీర్ఘ తీర్థయాత్ర. ఈ యాత్ర ఆసాంతం మనసు ఒక పవిత్ర భావనతో ఉంటుంది. ఫలితంగా సానుకూల శక్తులను ఆకర్షించగలుగుతారు. ఈ యాత్ర జీవిత లక్ష్యాలను అర్థం చేసుకోవడంలో మీకు ఎంతో తొడ్పడుతుంది. నిజానికి ఈ యాత్ర జీవన యానానికి ఒక మార్గదర్శనం వంటిది. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జన్మజన్మలుగా వెంటాడుతున్న పాపాలు ప్రక్షాళన అవుతాయని విశ్వాసం. తెలిసీ తెలియక చేసిన అన్ని తప్పులకు ఈ యాత్ర ద్వారా మన్నిం పు దొరుకుతుందని నమ్మకం. చార్ ధామ్ యాత్ర చేసి వచ్చిన వారు మరింత జాగరూకతతో ఇక జీవితంలో పాపాలు చెయ్యకుండా జీవించాల్సి ఉంటుందని నమ్ముతారు. చార్‌ధామ్ లో కేవలం దైవదర్శనం మాత్రమే కాదు, ప్రకృతిలో లీనమైన భగవద్దర్శనం జరుగుతుంది. గంగోత్రి, యము నోత్రి, కేదార్ నాథ్, బద్రీనాథ్‌లలోని ప్రకృతి అందాలు ఒక అద్భుతమైన అనుభూతి ఇస్తుంది. చార్‌ధామ్ యాత్ర శరీరానికి అరోగ్యాన్ని ప్రసాధిస్తుంది. ఆయుశ్శును పెంచుతుంది. చార్‌ధామ్ యాత్ర చాలా కష్టాలకోర్చి చెయ్యవలసిన యాత్ర. ఇక్కడి వాతావరణం చాలా స్వచ్ఛంగా ఉంటుంది. పర్యావరణం కాలుష్యరహితంగా ఉంటుంది. భక్తి మనసును శుద్ధి చేస్తే అక్కడి పర్యావరణం నీళ్లు శరీరాన్ని శుద్ధి చేస్తుంది.హిందూ సంస్కృతిపై అవగాహన కోసం చాలా మంది విదేశీయులు ఈ యాత్ర కోసం మనదేశానికి వస్తుంటారు. అక్కడి ప్రజల జీవన విధానం, వారు ధరించే దుస్తులు, ఇతర నమ్మకాల గురించి తెలుసుకుంటారు. అక్కడి సమాజానికి దగ్గరగా మసలడం ద్వారా, సంస్కృతిని ఆకళింపు చేసుకోవడం ద్వారా సహజంగానే ప్రవర్తనలో పరివర్తనను స్వయంగా గుర్తించవచ్చు. ఈ పరివర్తన మన జీవితంలో గొప్ప మార్పుకు కారణం అవుతుంది.

# కుడితిలో పడ్డ ఎలుకలా పాక్ పరిస్థితి

### సైన్యానికి, ఉగ్రవాదులకు తలొగ్గే దుస్థితి - బలూచీ ఉద్యమం మరింత ఉధృతంతో భయం


పాక్ పరిస్థితి ఇప్పుడు కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది. భారత్ ప్రతిదాడితో ఇక ముమ్మందు సాహసం చేసే పరిస్థితి లేకుండా చేసుకుంది. ఉగ్రవాదులకు తర్ఫీదు ఇవ్వడం, ఉసిగొల్పడం ద్వారా భారీ మూల్యం చెల్లించుకుంది. ఇకపోతే పాకిస్థాన్‌లో ప్రజా ప్రభుత్వం కంటే మిలటరీనే శక్తిమంతమైనది. సైన్యాన్ని ధిక్కరించి పాక్ ప్రధాన మంత్రులు పదవిలో కొనసాగలేరని గతంలో అనేకమార్లు రుజువయ్యింది. గతంలో ఎంతో మంది సైన్యాధ్యక్షులు ప్రధానమంత్రులను తొలగించి పాలనా పగ్గాలు చేపట్టారు. అదే సమయంలో ఉగ్రవాద సంస్థలను కాదని స్వతంత్రంగా వ్యవహరించే పరిస్థితి సైన్యానికి కూడా లేదు. సైన్యాన్ని ఉగ్రవాదులు తమ అదుపులో పెట్టుకోగా, ప్రభుత్వాలను సైన్యం తన అదుపులో పెట్టుకుంటోంది. భారత్ ఉగ్రవాదులను మట్టుపెడితే వారికి పాక్ సైన్యం నివాళి అర్పించిందంటేనే ఎంతగా వారు దుస్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఉగ్రవాదులను కట్టడి చేయాలనుకునే ప్రభుత్వాలకు మనుగడ ఉండదు. కొన్ని దశాబ్దాలుగా పాకిస్థాన్‌లో ఇదే పరిస్థితి ఉంది. ఫలితంగా పాకిస్థాన్ అన్ని విధాలుగా నష్టపోతోంది. ఆ దేశం ఆర్థికంగా దివాలా అంచున ఉంది. బయటి నుంచి ఆర్థిక సాయం అందని పక్షంలో పాక్ కుప్పకూలిపోతుంది. ఆర్థిక సంక్షోభం ఒకవైపు – అంతర్గత పోరు మరోవైపు ఆ దేశాన్ని కుంగదీస్తున్నప్పటికీ ఉగ్రవాదులు మతపరమైన ఉన్మాదంతో ఊగిపోతున్నారు. మరోవైపు పాకిస్థాన్‌లో దాదాపు 40 శాతం భూ భాగమైన బలూచిస్థాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడాలని కోరుకుంటోంది. ఇందుకోసం బలూచీలు సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. ఈ తరుణంలో భారత్‌తో సయోధ్యకుమించిన మార్గం లేదు. అందుకే కాల్పుల విరమణకు పాక్ ముందుకు వచ్చింది. ఇందులో పాక్ రాయబేరమే ఎక్కువ. దానికి అంతర్జాతీయ మద్దతు కావాలి. రుణం కావాలి. అందుకే ట్రంప్ కాళ్లావేళ్లా పడి రుణం కోసం కాల్పుల విరమణకు సిద్దపడిరది. అయితే ఇది అక్కడి ఉగ్రవాదులకు, సైన్యానికి రుచించకున్నా తప్పని పరిస్థితి. మన దేశం 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసింది. అప్పుడే పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. మనకు 1947లో స్వాతంత్యం`ర వచ్చిన తర్వాత రెండుసార్లు పాకిస్థాన్‌తో, ఒకసారి చైనాతో యుద్ధం చేయాల్సి వచ్చింది. 1971 తర్వాత భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటం, స్వల్ప స్థాయిలో దాడులు చేసుకోవడం మినహా పూర్తి యుద్ధం జరగలేదు. 1971లో జరిగిన యుద్ధం గురించి ఇప్పుడు అరవై ఏళ్ల వయసు ఉన్న వారికి



కూడా పూర్తిగా తెలియదు. అయితే ఆనాడు బంగ్లాను కోల్పోయిన పాక్ ఇప్ఉడు మొండగా ముందకు వెళితే బలూచీని కూడా కోల్పోవడం ఖాయం. అందుకే బలూచీని కాపాడుకునే క్రమంలో కాల్పులకు దూరంగా ఉండడానికి కూడా ఓ కారణంగా చూడాలి.

# నిజాం వ్యతిరేక ఉద్యమాలకు నైతిక మార్గదర్శకుడు నూతి విశ్వామిత్ర

తెలంగాణ చరిత్రలో నిజాం పాలన వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలు ప్రజల హక్కుల సాధనకు, సామాజిక సమానత్వానికి మార్గాన్ని చూపినవిగా నిలిచాయి. ఆ ఉద్యమాలకు ప్రాణం పోసిన వారు అనేకమందే ఉన్నా, వారిలో నూతి విశ్వామిత్ర వంటి నాయకులు ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన ఆర్యసమాజ తత్త్వాల ప్రభావంతో ఆక్రమిత రాజ్యాన్ని ఎదిరించిన నాయకుడిగా చరిత్రలో నిలిచారు. ఆయన జీవితం శీలవంతమైన తపన, సాంఘిక స్పృహ, ధర్మ నిష్ఠకు ప్రతీక. ఆయన ఆర్యసమాజం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, నిజాం పాలనను వ్యతిరేకించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన ఆయన, ఆ ప్రాంతంలో ఉద్యమాన్ని నడిపించారు. నూతి విశ్వామిత్ర (1926–2005) నిజాం పాలన వ్యతిరేక ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఆర్యసమాజ నాయకుడు. ఆయన 1926 మే 14న జన్మించారు. నూతి విశ్వామిత్ర జన్మించిన నల్గొండ జిల్లా అప్పట్లో నిజాం పాలనలో ఉన్నది. ప్రజలపై ఆ పాలకుల దమన విధానాలు తీవ్రంగా ఉండేవి. సామాన్యులకు న్యాయం దొరకని పరిస్థితుల్లో మతపరమైన వివక్షలు, సామాజిక అసమానతలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన ఆర్యసమాజ ప్రభావంతో ప్రజలకు అక్షర జ్ఞానం, స్వాతంత్ర్యం, సమానత్వం అనే విలువల పట్ల అవగాహన కలిగించారు. ఆర్యసమాజం ద్వారా వచ్చిన వేదాధారిత సమాజ దృష్టితో ఆయన గ్రామగ్రామాన ప్రచారం సాగించారు. శుద్ధి ఉద్యమం ద్వారా మార్పిడులను తిరిగి హిందూ మతంలో చేర్చే ప్రయత్నాలు, సమాజ పునర్నిర్మాణానికి ఊపిరిలా పని చేశాయి. ఆర్యసమాజం ద్వారా మతపరమైన చైతన్యం కలిగించిన ఆయన, రాజకీయంగా కూడా ప్రజల్లో ఉద్యమ తీవ్రతను కలిగించారు. నిజాం రాజ్యంలో హిందూ ప్రజలపై ఉన్న ఒత్తిడిని గమనించిన విశ్వామిత్ర, మొదట ప్రజల్లో ధైర్యం నూరిపోశారు. తర్వాత వారి ఆత్మబలాన్ని రాజనీతిక మార్గంలో మార్చేందుకు కృషిచేశారు. ఆయన ప్రసంగాలు, భిన్న వర్గాల మధ్య సమభావనకు నాంది పలికాయి. ఆయన అభిప్రాయంలో మతం ఎప్పుడూ మానవ హితం కోసం ఉండాలి కాని



అధికారిక హింసకు అడ్డం కాలేదు. 1940లలో ఆయన స్థానిక యువకులతో కలిసి ఆరెంజ్ ఆర్మీ అనే రహస్య విప్లవ సంస్థను ఏర్పాటు చేశారు. ఇందులో యువకులు, రైతులు, దళితులు పాల్గొని, నిజాం ప్రభుత్వం చేసిన అన్యాయాలను ఎదుర్కొనే ప్రయత్నం జరిగింది. ఈ ఆర్మీ సంస్థ ప్రభుత్వ భూముల ఆక్రమణ, జమీందార్ల దోపిడీని వ్యతిరేకించే కార్యక్రమాలు చేపట్టింది. దేశవ్యాప్తంగా గాంధీ ప్రారంభించిన అసహకార ఉద్యమం ప్రభావం ఆయన పైనా పడింది. కానీ, నిజాం రాజ్యంలో బ్రిటీష్ శాసనాల కన్నా బలమైన ఉగ్ర నిర్బంధాలు ఉండటంతో, ఉద్యమం గుప్తంగా, సాయుధంగా మారాల్సిన అవసరం ఏర్పడింది. 1946 నుండి ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సమయంలో ఆయనకు నాయకత్వం లభించింది. నిజాం రాజ్యంలో భూములు దళారుల చేతిలో ఉండి, రైతు దాస్య జీవితం గడిపేవాడు. మున్సిపాలిటీలలో, పోలీస్ వ్యవస్థలో, విద్యా సంస్థలలో మతపరమైన వివక్షా చెలామణిలో ఉండేది. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు భావజాలం, ఆర్యసమాజ సిద్ధాంతాలు కలిసిపోయి ప్రజలలో తిరుగుబాటుకు రూపమిచ్చాయి. నూతి విశ్వామిత్ర ఆ ఉద్యమాలకు నైతిక మార్గదర్శకుడిగా నిలిచాడు. ఆయుధాన్ని చేతబట్టి పోరాడే వారికి ఆయన మాటలే స్ఫూర్తిగా నిలిచాయి. అన్ని దిక్కుల నుంచీ వచ్చిన ఒత్తిడులను ఎదుర్కొంటూ, ఆయన భయపడకుండా ప్రజల పక్షాన నిలిచారు. ఆయన పరోక్షంగా ప్రజలకు 'ఆత్మరక్షణ హక్కు' అనే భావనను బలంగా బోధించారు. ఆయన తన మతసామరస్య ప్రసంగాల్లో ఎక్కడా ద్వేష భావన రేకెత్తించ లేదు. హింసను ప్రేరేపించలేదు. కానీ అబలుల పరిరక్షణ కోసం ధైర్యంగా నిలవాలన్న సందేశాన్ని ఇచ్చారు. నిజాం పాలన అంతరించాక కూడా ఆయన జీవితం ప్రజల మధ్యనే సాగింది. రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వాలపై తన సూచనలు, విమర్శలు ఓ స్వచ్ఛతను కలిగి ఉండేవి. ఆయన విద్యాభివృద్ధిపై, బాలికా విద్యపై ఎక్కువ దృష్టి పెట్టారు. గ్రామాల్లో యువతను సంఘటనలుగా మారుస్తూ, వారిని ప్రజాసేవకు సిద్ధం చేసారు. ఆయనకు పదవుల పట్ల ఆశక్తి లేకపోయినా, ప్రజల మన్నన సంపాదించడంలో ముందుండేవారు. ఆర్యసమాజం నిర్వహించిన పాఠశాలలు, వేద పాఠశాలలు ఆయన ఆశయాల ప్రతిరూపాలుగా నిలిచాయి.ఆయన 2005 డిసెంబర్ 3న హైదరాబాద్లో తల గాయంతో మరణించారు. నూతి విశ్వామిత్రకు తగిన స్థాయిలో చరిత్ర రికార్డుల్లో స్థానం దక్కలేదు. కానీ ఆయన జీవితం మౌనంగా ప్రసారమైన ఉద్యమ గాథ. ఆయన రాసిన కొన్ని ఆత్మపరిశీలనాత్మక రచనలు, భాషణలు ఇంకా వ్యక్తిగత డైరీలు ఇప్పుడు కూడా విద్యార్థి పరిశోధకులకు ఒక కొత్త వేదంగా నిలుస్తున్నాయి. నూతి విశ్వామిత్ర జీవితం ప్రజల హక్కుల సాధనకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలిచింది. ఆయన సేవలు తెలంగాణ చరిత్రలో చిగస్థాయిగా నిలిచిపోతాయి. ఈరోజు తెలంగాణ రాజ్యంగా ఏర్పడినప్పటికీ, అలాంటి గొప్ప యోధుల సేవలు మరువకూడదు. వారి త్యాగాల వల్లే ఈ భూమి గర్వించగలగిన స్థాయికి వచ్చింది. నూతి విశ్వామిత్ర ఆత్మగౌరవం, మానవహక్కుల పట్ల నిబద్ధత, ఆర్యసమాజ స్ఫూర్తితో చేసిన ఉద్యమం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. నూతి విశ్వామిత్ర జీవిత కథ అనేది ఒక ప్రజా యోధుని గాథ మాత్రమే కాదు. అది ఒక ఉద్యమం ప్రతిబింబం, ప్రజల సంకల్పానికి నిలువెత్తు రూపం. నిజాం రాజ్యంలో అణచివేత ఎదుర్కొన్న తెలంగాణ మట్టిలోంచి మొలిచిన ఈ ధీరుడు, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక ఊహించని శక్తి. ఇలాంటి వ్యక్తుల జీవితాలను మనం గుర్తించాల్సిన అవసరం ఇప్పుడు మరింత ఉంది.

# జ్ఞాన నదిలో ముక్తి స్నానం: సరస్వతీ పుష్కరాల వైభవం

భారతీయ సంస్కృతి నదుల చుట్టూ పరిమళించింది. ప్రతి నది మన ఆధ్యాత్మిక జీవనశైలిలో ఓ జీవిత దేవత. అయితే వాటిలో సరస్వతీకి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఇది కేవలం జలసంధి కాదు. ఇది జ్ఞానానికి, విద్యకు, సంస్కృతికి ప్రాతినిధ్యంగా నిలిచిన ఆధ్యాత్మిక ప్రవాహం. వేదకాలం నుంచే సరస్వతీ నదికి ఉన్న గౌరవం అపారమైనది. ఋగ్వేదంలో ఈ నదిని "సప్తథీ సిందుమాతా"గా వర్ణించి, వేదవిద్యలకు మూలంగా, వాక్దేవతగా ప్రతిష్ఠించారు. సరస్వతీ అనే పదం తన పేరులోనే ప్రవాహాన్ని, చైతన్యాన్ని వ్యక్త పరుస్తుంది. వాక్సిద్ధిని ప్రసాదించే శక్తిగా సరస్వతీ మనం పూజించే దేవతగా మారింది. పుష్కరాల పునర్విన్యాసం గ్రహచారాల ఆధారంగా నిర్ణయించబడుతుంది. గురుగ్రహం మిథునరాశిలో ప్రవేశించినప్పుడే సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఇది ప్రతి 12 సంవత్సరాల కోసారి సంభవించే మహా పుణ్యకాలం. ఈ ఏడాది పుష్కరాలు మే 15న ప్రారంభమవుతున్నాయి. తొలి 12 రోజులు అధిక పవిత్రమైన ఘట్టంగా భావించ బడతాయి. భక్తులు ఈ కాలంలో నదీ తీరాలకు పోటెత్తి, స్నానం, తర్పణం, దానధర్మాలతో సత్యాన్వేషణ సాగిస్తారు. ఇక భౌగోళికంగా సరస్వతీ నది భూమిపై కనిపించని 'అదృశ్య ప్రవాహం'. శాస్త్రవేత్తలు ఉపగ్రహ చిత్రాల ద్వారా పాకిస్తాన్ హక్రా నది, రాజస్థాన్, హర్యానా ప్రాంతాల్లో ప్రాచీన ప్రవాహ మార్గాలను గుర్తించారు. భూగర్భజల అధ్యయనాల ద్వారా ఈ నది గతంలో హిమాలయాల నుంచి ప్రవహించిన ఘన జలసంధిగా తేలింది. ఇది సింధూ సరస్వతీ నాగరికతకు మూలాధారమైంది. 1980లలో ఇస్రో చేసిన అధ్యయనాలు ఈ నదికి ఆధారిత వాస్తవాలను వెలికి తీశాయి. ఇది భగీరథ ప్రయత్నంతో మళ్ళీ జల రూపాన్ని సంతరించుకునే ఆశాజ్యోతి కూడా. పురాణ పరంపరల్లో సరస్వతీకి గొప్ప స్థానం ఉంది. బ్రహ్మ తన మనస్సులో కల్పించిన ఈ నది త్రిమూర్తుల ఆదేశంతో భూగర్భంలోకి వెళ్లిందన్న కథలు ప్రసిద్ధమైనవి. గంగ, యమునలతో తులన చేస్తూ తన శ్రేష్ఠతను ప్రదర్శించిన సరస్వతీకి గర్వం వచ్చిందని, దానిని తొలగించేందుకు భూగర్భ ప్రవాహంగా మార్చినట్టు పురాణ గాథలు చెబుతాయి. అయినా సరస్వతీ నది అంతర్భాగంగా, త్రివేణీ సంగమంలో భగ్న ప్రవాహంగా ప్రవహిస్తూనే ఉంది. ప్రయాగ్, మానా గ్రామం, కాళేశ్వరం వంటి ప్రాంతాల్లో సరస్వతీ సంధి ప్రాచీన ధార్మిక స్థలాలుగా నిలిచాయి. ఈసారి పుష్కరాల ప్రధాన ఘట్టాలు ఉత్తర భారతంలో జరుగు తున్నాయి. మానా గ్రామం నుంచి బద్రినాథ్ దాకా, హరిద్వార్ నుంచి కురుక్షేత్ర, పుష్కర, ప్రయాగ్ వరకు, దక్షిణాన కాళేశ్వరంలో పుష్కరాల వేడి కనిపిస్తోంది. భక్తులు సరస్వతీ తీరాలకు చేరి స్నానాలు, తర్పణాలు, పూజలు ఆచరిస్తారు. దక్షిణ భారతదేశం లోనూ కాళేశ్వరం సరస్వతీ పుష్కర ఘట్టాలు సందడి చేయనున్నాయి. ఇక్కడ గోదావరికి సరస్వతీ ప్రతిరూపంగా పూజలు నిర్వహించడం విశేషం. విద్యకు ప్రతీకగా సరస్వతీని సేవించే గుడుల వద్ద వేడుకలు నిర్వహిస్తున్నారు. కేరళ, తమిళనాడులోనూ తీరాల పట్ల భక్తి, అభిమానం కనబడుతోంది. పుష్కరాలు కేవలం జలస్నానం అనుభూతి మాత్రమే కాదు. ఇది ఒక ఆధ్యాత్మిక దిశానిర్దేశం. భక్తులు పుణ్యకాలంలో నదీతీరాలకు చేరి వేద పారాయణాలు, సామూహిక పూజలు, దానధర్మాలు నిర్వహిస్తారు. పుష్కర స్నానం ద్వారా శరీర శుద్ధితో పాటు ఆత్మ శుద్ధి కోరుతారు. పితృదేవతలకు తర్పణం చేస్తూ పరమ శాంతిని పొందాలనే ఆశయం ఉన్నది. పురాణాల్లో దశరథుడు పుష్కర స్నానంతో పాప విమోచన పొందినట్లు రామాయణం పేర్కొంటుంది.





ఇదే భావన జనాల్లో విశ్వాసంగా స్థిరపడింది. ఈ పుష్కరాల సమయంలో విద్యా సంస్థలు, వేద పాఠశాలలు, గురుకులాలు విశిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు గురువులతో కలిసి సరస్వతీ హోమాలు చేస్తూ జ్ఞానార్జనంలో నూతన ఉత్సాహాన్ని పొందుతున్నారు. ఈ కాలంలో స్వచ్ఛ సేవా కార్యక్రమాలు, ఆహార దానాలు, అనాథాశ్రమాల సేవలు భక్తుల చేతులారా జరుగు తున్నాయి. ఇది భక్తిని అనుభూతిగా, సేవగా, సమానత్వంగా మలిచే సంధి. ఈ సందర్భం మనకు వేద పరిణతిని గుర్తుచేస్తుంది. సరస్వతీ పుష్కరాలు భారతీయ సంస్కృతిలోని జ్ఞాన ప్రవాహానికి పునరుజ్జీవనంగా మారుతున్నాయి. ఇది ఓ నదీ పూజ కాదు – ఓ సమష్టి స్మృతి. సరస్వతీ జ్ఞానానికి, సంస్కృతికి పునాదిగా నిలిచిన ఆత్మ ప్రవాహం. ఆ ప్రవాహంలో ముక్తి స్నానం మన జీవితాలకు కొత్త మార్గాన్ని చూపించగలదు. ఈ పుష్కరాల విశిష్టతను గుర్తు చేసుకుంటూ, మనం భాగస్వాములవ్వడం ఓ అరుదైన ఆధ్యాత్మిక వరం.

# సాంప్రదాయాలకు తిలోదకాలు... ఇష్టారాజ్యంగా చిత్రీకరణలు...

ధర్మపురి క్షేత్రంలోని ప్రధాన దైవం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూల విరాట్టు ఫోటోలు, వీడియోలు ఇటీవలి కాలంలో అడ్డూ అదుపూ లేకుండా సామాజిక మాధ్యమాల్లో నిత్యం దర్శనం ఇస్తున్నాయి. నిత్య నిజరూప దర్శనం ఫోటోలు, వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం తీవ్ర విమర్శలకు హేతువు అవుతున్నది. పూర్వం ధర్మవర్మ మహారాజు ధర్మ దేవత భక్తుడై, ప్రజలను ధర్మ కార్యోన్ముఖులను చేయడానికి చేసిన తపస్సు ఫలితంగా "ధర్మపురి" నామాం కితమై, లక్ష్మీ నరసింహ స్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చేందుకు ఇచ్చట వెలసి ఉన్నాడని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. భక్తులకు కుల ఇలదైవమైన లక్ష్మీ నరసింహుని ఫోటోలు ఒకప్పుడు లభించేవే కావు. దశాబ్దాల క్రితం బ్లాక్ అండ్ వైట్ పాత ఫోటోల విక్రయానికి లైసెన్స్ కలిగిన స్థానికుడు రాయంభట్ల సాంబయ్య వద్ద మాత్రమే ప్రధాన దైవ ఫోటోలు లభించేవి. భక్తాగ్రేసరుడు శేషప్ప విరచిత నరసింహ శతక పద్యాల పుస్తకాల పైన కూడా స్థానిక దైవం ఫోటో కాకుండా సాధారణ రూపంలో ఫోటో ఉండేది. పుస్తకాలు, క్యాలెండర్ ల ముద్రణ విషయంలో స్వామి వారి ఫోటో వేసుకునేందుకు దేవస్తానం అధికారుల అనుమతి తీసుకునే విషయం అనివార్యం. అయినా దేవాదయ శాఖ కాని, దేవస్థానం కాని అంత సులభంగా ఫోటో చిత్రీకరణకు, ప్రచురణకు అనుమతి ఇచ్చేవి కావు. ప్రస్తుతం ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారి ఫోటోలు వీడియోలు ఫేస్ బుక్, యూ ట్యూబ్ లే కాక ఎన్నో చానళ్లు, వ్యకిగత పోస్టింగులలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. సామాజిక మాధ్యమాలలో, ఫ్లెగ్జిలలో ఎక్కడ పడితే అక్కడ ఉంటున్నాయి. ఇటీవలి కాలంలో స్వామివారి నిత్య అలంకరణ ఫోటోలు వీడియోలు అంతటా అగుపిస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారుల పూర్వ అనుమతులు ఉంటున్నాయో లేదో తెలియదు కాని షార్ట్ ఫిల్మ్స్, వీడియోలలో ఎక్కువగా చిత్రీకరించ బడుతున్నాయి. ఆగమ శాస్త్రానుసారం స్వయంభూ మూర్తుల వీడియో, ఫోటో తీయకూడదని అనుభవజ్ఞులైన పండితులు చెపుతారు. ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ... ఫోటోలు వీడియోలు తీయరాదని బోర్డులు కూడా ఉంచారు. నిజరూపం వీడియో నిత్యం వచ్చే భక్తులు తీయడాన్ని గమనించిన దేవాదాయశాఖ ఉద్యోగులు సెల్ఫోన్ లు లాక్కున్న, తర్వాత తీసిన చిత్రాలను తొలగించి తిరిగి ఫోన్లు ఇచ్చిన సంఘటనలు సర్వసాధారణమే. సింహాచలం తదితర దేవస్థానాలలో నిజరూప దర్శన ఫోటోలను ఫోటోల వీడియోల చిత్రీ కరణ చేసి, వైరల్ చేసిన సందర్భాలలో దేవస్థానం అధికారులు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడాలు కూడా జరిగాయి. ఇదిలా ఉంటే... వేద పండితులు నిత్యం కూర్చునే స్వామి సన్నిధి మంటపంలో స్టాండులు పెట్టి మరీ గంటలకు పైగా ప్రత్యేకించి లక్ష్మీ నరసింహ మూర్తుల మూల విరాట్టుల నిజ రూపాలను చిత్రీకరించడం చర్చోప చర్చలకు తావు ఇచ్చింది.


# మద్యం కేసులో మరో కీలక పరిణామం

- మైసూరులో బాలాజీ గోవిందప్ప అరెస్ట్
- విజయవాడకు తరలించిన సిట్ అధికారులు



**విజయవాడ, మే13(నినాదం న్యూస్):** ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరొకరు అరెస్టు అయ్యారు. కీలక నిందితుడు బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో మైసూరులో మంగళవారం ఉదయం గోవిందప్పను అరెస్ట్ చేసి.. విజయవాడకు తీసుకొస్తున్నారు. భారతి సిమెంట్స్‌లో గోవిందప్ప డైరెక్టర్‌గా ఉన్నారు. లిక్కర్ స్కాం కేసులో ఆయన ఏ33గా ఉన్నారు. గోవిందప్ప ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. సుప్రీం కోర్టులో పిటిషన్ విచారణ దశలో ఉంది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో విచారణకు హాజరుకావాలంటూ బాలాజీ గోవిందప్పతో పాటు- సీఎంవో మాజీ కార్యదర్శి ధనుంజయ రెడ్డి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డికి 3 రోజుల క్రితం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. విజయవాడ కమిషనరేట్‌లోని సిట్ కార్యాలయంలో గత ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని ముగ్గురిని ఆదేశించారు. అయితే వీరు ఆ నోటీసులను బేఖాతరు చేస్తూ.. విచారణకు డుమ్మా కొట్టారు. గోవిందప్ప మైసూరులో ఉన్నాడన్న పక్కా సమాచారంతో.. సిట్ అధికారులు అక్కడికి వెళ్లి ఈరోజు అరెస్ట్ చేశారు. గోవిందప్ప అరెస్టుతో లిక్కర్ కేసులో అరెస్టుల సంఖ్య ఐదుకి చేరింది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ 33 గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురి పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో నిందితులు పేర్కొన్నారు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వాళ్ల పేర్లు చేర్చినట్లు- మెమోలో సిట్ అధికారులు పేర్కొన్నారు. కాగా వైఎస్ జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు- ధనుంజయరెడ్డి పాత్ర కీలకం. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనేదానిపై ఈ ముగ్గురు తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశమయ్యేవారని సిట్ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు.

## 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయండి



**అమరావతి, మే13 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఆదాయం మరింతగా పెంచేందుకు ఉన్న అనుకూలతలు, వేగంగా వృద్ధి చెందడానికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖలన్నీ లోతైన అధ్యయనం చేయాలని.. అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీ ఎత్తున పెరిగేలా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. గడిచిన 30 ఏళ్ల ఆదాయ ఫలితాలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహదం చేస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో శాఖలవారి పురోగతిపై చర్చించారు. మరోవైపు బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందున్నప్పటికీ.. పన్ను ఆదాయం ఆ స్థాయిలో ఎందుకు లేదో అధికారులు దృష్టి పెట్టాలని.. పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని... ప్రతిశాఖకు ఏఐ బృందం ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందించేలా వచ్చే రెండు, మూడు నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

**మద్యం సరఫరా, అమ్మకాలు ట్రాకింగ్..**
పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా రాష్ట్రంలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా దగ్గర నుంచి అమ్మకం వరకు.. ప్రతీది రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలని చెప్పారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణా శాఖ ఆదాయం పెరుగుతుంటే.. ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు తక్కువగా ఆదాయం వస్తోందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనికి కారణాలు అన్వేషించి వెంటనే, సరైన విధానాలను అవలంభించి ఆదాయం పెరిగేలా చూడాలని చెప్పారు. నెలవారీ లక్ష్యాలను అధిగమించేలా ఆదాయార్జన శాఖలు ప్రయత్నించాలని అన్నారు.

**ఎర్రచందనం నిల్వలపై సమగ్ర అధ్యయనం..**
రాష్ట్రంలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వేల కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంతమని.. దీనిని విక్రయించడం ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేదానిపై కమిటీ స్పష్టమైన నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు చెప్పారు.

## చట్టాన్ని ఉల్లంఘించిన మేయర్ సురేశ్ బాబుపై విచారణకు ఆదేశం

**కడప, మే13(నినాదం న్యూస్)** కుటుంబ సభ్యులకు కాంట్రాక్ట్ పనులు అప్పగించి మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించాడని కడప మేయర్ సురేశ్ బాబుపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మేయర్ కుటుంబ సభ్యులకు చెందిన వర్ధిని కన్స్ట్రక్షన్స్ కంపెనీకి కాంట్రాక్టు పనులు అప్పగించిన అంశంపై కడప ఎమ్మెల్యే మాధవి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ప్రజా ప్రతినిధిగా మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించారని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించిన అంశంలో నీపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదో సమాధానం చెప్పాలంటూ మార్చి 28న కడప మేయర్ సురేశ్ బాబుకు ప్రభుత్వం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. అయితే మేయర్ ఆ నోటీస్ పై హైకోర్టును ఆశ్రయించారు. రెండుసార్లు గడువు పెంచిన కోర్ట్ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు మేయర్ సురేశ్ బాబు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరు కానున్నారు. సురేశ్ బాబు సంజాయిషీపై ప్రభుత్వం సంతృప్తి చెందకపోతే.. ఆయనపై అనర్హత వేసే అవకాశం ఉంది.

## పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- కూలీల ట్రాలీని ఢీకొన్న లారీ..
- ఐదుగురు దుర్మరణం
- ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి

**గుంటూరు, మే13(నినాదం న్యూస్)** పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం వినుకొండ మండలం శివాపురం వద్ద వ్యవసాయ కూలీలతో వెళ్తున్న బొలెరో ట్రాలీ.. లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు చనిపోయారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నుంచి వ్యవసాయ కూలీలను వినుకొండకు తీసుకొస్తుండగా ప్రమాదం జరిగింది. మృతులంతా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లికి చెందిన వ్యవసాయ కూలీలుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గ్రామస్తులు, స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ ప్రమాదం మంగళవారం ఉదయం జరిగింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కూలీల కుటుంబాలు కడు పేదరికంతో బాధపడుతున్నాయి. రెక్కాడితే డొక్కాడని పరిస్థితి వారిది. కుటుంబ సభ్యులు మృతిచెందడంతో ఆయా కుటుంబాలు తీవ్రశోకంలో మునిగిపోయాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని లోకేశ్ హామీ ఇచ్చారు.

## ఆ ప్రార్థన మందిరాల కూల్చివేతను నిలిపివేయండి

- సీఎం చంద్రబాబు సంచలన ఆదేశాలు



**అమరావతి, మే13(నినాదం న్యూస్):** ఢిల్లీలోని ఏపీ భవన్ స్థలంలో ప్రార్థన మందిరాల కూల్చివేతను నిలిపివేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఢిల్లీ ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు, ప్రార్థనా మందిరం తొలగింపు ప్రతిపాదన అంశంపై అధికారులతో చర్చించిన సీఎం చంద్రబాబు.. ఆయా మతాలకు చెందిన వారి అభిప్రాయలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించారు. ప్రార్థన మందిరాల పట్ల సంయమనం పాటించాలన్న చంద్రబాబు.. ప్రజల మనోభావాలు దెబ్బతినే చర్యలు తీసుకోవద్దని సూచించారు. అయితే.. సీఎం చంద్రబాబు నాయుడు సూచనతో ఆక్రమణల తొలగింపు ఆగిపోయింది. రాష్ట్ర విభజనలో భాగంగా ఏపీ భవన్ స్థలాన్ని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు పంచుకున్నాయి. ఈ ప్రాంతంలో కొత్త భవనం నిర్మించేందుకు అవసరమైన చర్యలను ఏపీ యంత్రాంగం చేపట్టింది. ఏపీ భవన్ ప్రాంగణంలో 0.37 ఎకరాల్లో పలు ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు తేల్చారు. అక్రమాల తొలగింపునకు గత నెల నుంచి తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. అక్రమ నిర్మాణాలను తొలగించడంతో పాటు అదే ప్రాంతంలో ఉన్న రెండు ప్రార్థనా మందిరాలను కూడా తొలగించాల్సి ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రజల, మత సంస్థల మనోభావాలు దెబ్బతినే చర్యలు తీసుకోవద్దని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అక్కడ స్థానికులు ఏర్పాటు చేసుకున్న దేవాలయం తొలగింపు విషయంలో అభ్యంతరాలపై అధికారులను సీఎం చంద్రబాబు వివరణ కోరారు. ప్రార్థనా మందిరాల తొలగింపు విషయంలో సంయమనం పాటించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి సూచనలతో సోమవారమే నిర్మాణాల తొలగింపు ప్రక్రియను నిలిపివేశామని అధికారులు చెప్పారు.

## అండమాన్ తీరానికి నైరుతి రుతుపవనాలు..

- ఈ సారి భారీగా వర్షాలు



**అమరావతి, మే13(నినాదం న్యూస్):** అండమాన్ తీరానికి నైరుతి రుతుపవనాలు చేరుకున్నాయి. దక్షిణ అండమాన్, నీకొబార్ దీవుల్లో ఋతుపవనాలు కేంద్రీకృతం అయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి మరింత విస్తరణకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, మూడు, నాలుగు రోజుల్లో మధ్య బంగాళా ఖాతంలోకి నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ఈ నెలాఖరుకు నైరుతి రుతుపవనాలు కేరళకు తాకనున్నాయని వెల్లడించారు. అయితే ఈ సారి వర్షాలు భారీగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. తూర్పు యూపీ బీహార్ పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుందని, దక్షిణ ఒడిస్సా తీరం వరకు ఉపరితల ద్రోణి కారణంగా ఏపీకి ఐదు రోజులపాటు చెదురు మదురు వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడించారు. కోస్తాలో ఈరోజు తేలికపాటి వర్షాలు.. రేపు చాలా చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఒకటి రెండు చోట్ల భారీ వర్షాల కురిసే అవకాశం ఉందని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాధకుమార్ టీవీ9తో తెలిపారు. ఐఎండీ అంచనా వేసినట్టుగానే దక్షిణ అండమాన్ తీరానికి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని, రెండు రోజులు ముందుగానే రుతుపవనాల అగమానం ఉందని, రుతుపవనాలు మరింత విస్తరించేందుకు అనుకూల అవకాశాలు ఉన్నాయన్నారు. రాబోయే మూడు నాలుగు రోజుల్లో మధ్య బంగాళా ఖాతంలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని, ఈ నెలాఖరుకు కేరళ తీరని రుతుపవనలు తాకుతాయన్నారు. ఆ తర్వాత ఏపీలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయన్నారు. రాబోయే వారం రోజుల్లో ఏపీలో చెదురు మదురు వర్షాలు.. ఉత్తరకొస్తాలో ఒకటి చెట్ల భారీ వర్షాలు.. కోస్తాలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలితో కూడిన వర్షాలు ఉంటాయని జగన్నాధకుమార్ తెలిపారు.

## రక్తదానం మానవత్వానికి మరో రూపం..






- రక్తదానంపై యువతలో చైతన్యం రావాలి..
- సమాజంలో ఉన్న అపోహలను తొలగిద్దాం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, మే13(నినాదం న్యూస్):** రక్తదానం మానవత్వానికి మరో రూపమని ప్రాణాపాయి స్థితిలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడం ప్రాణాలను కాపాడడం మరో జన్మనివ్వడమేనని, రక్తదానం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని సమాజంలో ఉన్న అపోహలను తొలగించి రక్తదానానికి ముందుకు వచ్చేలా యువతను ప్రొత్సహించడం అభినందనీయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక సూర్యరావు పేట నక్కలరోడ్డులోని శ్రీధర్ కోచింగ్ సెంటర్ నందు మంగళవారం నిర్వహించిన మోగా రక్తదానం శిభిరాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రక్తదానం చేయడం మానవత్వానికి మరో రూపంగా భావించాలన్నారు. ప్రాణాపాయి స్థితిలో ఉన్నప్పుడు సకాలంలో రక్తం లభించకపోవడం వలన ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. కార్ల్ ల్యాండ్ స్టీనర్ అనే ఒక మానవతావాది రక్తంలో ఉండే గ్రూపులను వర్గీకరించి ఉండకపోతే ప్రపంచంలో ఇప్పటికీ రక్తమార్పిడి కారణంగా మరణాలు సంభవించేవన్నారు. రాష్ట్రంలో అనేక మంది రక్త హీనతతో భాదపడుతున్నారని సుమారు 6 వేల మందికి పైగా తలసీమియా వ్యాధికి గురి కావడం జరిగిందని వీరి ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం రక్త మార్పిండి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం లాంటిద అన్నారు. ప్రమాదానికి గురి అయినప్పుడు, అత్యవసర శస్త్ర చికిత్సల సమయంలో రక్త అవసరం వుంటు-ందన్నారు. రక్తాన్ని దానం మాత్రమే చేయవచ్చునని ఉత్పత్తి చేయలేమన్నారు. రక్త అవసరమయ్యే జీవితాలకు రక్తదాతలే ప్రాణదాతలన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు రక్తదానం చేయవచ్చునని, జీవిత కాలంలో ఒక వ్యక్తి దాదాపు 168 సార్లు రక్తాన్ని దానం చేయవచ్చునన్నారు. రక్తదానంతో నీరసించి పోతామనే అపోహను తొలగించి రక్తదానం చేసిన ప్రతీ సారి ఆరోగ్యవంతమైన కొత్త రక్తాన్ని పొందగలుగుతామనే విషయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి రక్తదానం వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు. కొత్త యువత కూడా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలలో పాల్గొనేలా స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో పోటీ- పరీక్షలకు యువతను సన్నద్ధులను చేయడంతో పాటు- సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మోగా రక్తదానం శిభిరాలను ఏర్పాటు- చేసిన శ్రీధర్ కోచింగ్ సెంటర్ నిర్వహులను అభినందిస్తున్నానన్నారు. దేశ ప్రగతిలో యువత పాత్ర కీలకమన్నారు. యువతలో మేధోశక్తిని పెంపొందించి వారిని అన్ని రంగాలలో అగ్రగామిగా నిల్పాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు- మెరుగైన ఉపాధి అవకాశాలను చర్యలు తీసుకుంటు-ందని వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో శ్రీధర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు కొమ్మూరి శ్రీధర్, సీతారామిరెడ్డి, డా. మధన్ మోహన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రేక్ దర్శనాలపై టీటీడీ కీలక నిర్ణయం



**తిరుమల, మే13(నినాదం న్యూస్):** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటారు. ఈ క్రమంలో ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తిరుమల కొండకు చేరుకుని శ్రీవారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ తరుణంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో కొన్ని సార్లు భక్తుల రద్దీ అధికంగా, మరికొన్ని సార్లు స్వల్పంగా ఉంటుంది. వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ తగ్గిన నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలు ఉంటాయని ఏపీ దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారయణ రెడ్డి వెల్లడించారు. ఈ క్రమంలో శ్రీవారి బ్రేక్ దర్శనాల కోసం భక్తులు ఇచ్చే సిఫార్సు లేఖలను తిరిగి స్వీకరించేందుకు టీటీడీ సిద్ధమైంది. ఈ క్రమంలో ఎల్లుండి(మే 15) నుంచి సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు కేటాయింపు ప్రారంభం కానునట్లు దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారయణ రెడ్డి తెలిపారు. ఏపీ, తెలంగాణ ఎంపీ, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీ)ల సిఫార్సు లేఖల పై బ్రేక్ దర్శనాలు కేటాయిస్తారని పేర్కొన్నారు. ఈ మేరకు ఇవాళ(మంగళవారం) టీటీడీ అధికారికంగా ప్రకటన విడుదల చేశారు.

## హైవేపై కూల్‌డ్రింక్స్ వ్యాన్ బోల్తా...



**విజయవాడ, మే13(నినాదం న్యూస్):** హైవేపై ఓ కూల్‌డ్రింక్‌లోడ్‌తో వెళ్తున్న వాహనం బోల్తా పడగా ప్రమాద స్థలం వద్దకు వచ్చిన స్థానికులు కూల్‌డ్రింక్ కేసులను ఎత్తుకెళ్లిన ఘటన ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూల్‌డ్రింక్స్ లోడ్‌తో ఓ వాహనం విజయవాడ నుంచి మచిలీపట్నం వెళ్తుండగా టైర్ పేలడంతో అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. ప్రమాదంలో వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. రోడ్డుపై వ్యాన్ బోల్తా పడడంతో ఆ వాహనంలో ఉన్న కూల్‌డ్రింక్ కేసులు మొత్తం రోడ్డుపై పడిపోయాయి. దాన్ని గమనించిన స్థానిక వాహనదారులు.. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను హాస్పిటల్‌కు తరలించాల్సింది పోయి..రోడ్డుపై పడిఉన్న కూల్‌డ్రింక్స్‌ను ఎత్తుకెళ్లే పనిలో పడ్డారు. ఇదే అదునుగా చూసుకొని అందినకాడికి కూల్‌డ్రింక్ కేసులను తీసుకొని వెళ్లిపోయారు. ఇక అక్కడే ఉన్న మరికొందరు స్థానికులు ప్రమాదంలో గాయపడిన ముగ్గురిని స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇక స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న వాహనాన్ని తొలగించారు. ఆ తర్వాత అక్కడ ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే వాహనం బోల్తా పడడంతో రోడ్డుపై పడి ఉన్న కూల్‌డ్రింక్ కేసులు ఎత్తుకెళ్తున్న దృశ్యాలను వీడియో తీసిన కొందరు స్థానికులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు

**అమరావతి, మే13(నినాదం న్యూస్):** వైసీపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి భారీ ఊరట లభించింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఎస్సీ, ఎస్టీ కోర్టు మంగళవారం ఆయన బెయిల్ మంజూరు చేసింది. కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో కీలక సాక్షి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యక కోర్టులో హాజరు పరిచారు. ఈరోజుతో రిమాండ్ ముగియడంతో పోలీసులు ఆయన్ను విజయవాడ ఎస్సీ ఎస్టీ కోర్టులో హాజరుపరిచారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. వంశీకి బెయిల్ మంజూరు చేసింది. ఇక, ఇదే కేసులో వంశీతో సహా మిగిలిన నలుగురు నిందితులు గంటా వీర్రాజు, శివరామకృష్ణ ప్రసాద్, నిమ్మ చలపతి, వేల్పూర్ వంశీబాబుల రిమాండ్ కూడా ఇవాళ్టితో ముగియనుండగా పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. వారి రిమాండ్‌ను న్యాయస్థానం రేపటి వరకు పొడిగించింది.

## బాలల సంరక్షణలో.. అలసత్వం తగదు

- దత్తతలను చట్టబద్ధంగానే చేపట్టాలి
- బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు




**విజయవాడ, మే13(నినాదం న్యూస్):** బాలల పరిరక్షణ కార్యక్రమలలో బాలల సంరక్షణ కేంద్రాలు అలసత్యం వహిస్తే సహించేదిలేదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అమలుచేస్తున్న మిషన్ వాత్సల్య మరియు మిషన్ శక్తి స్కీమ్ లపై ప్రాజెక్ట్ డైరెక్టర్ డి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పిల్లల దత్తత లీగల్ గా జరగాలి. బాల్య వివాహాలు నిషేదించటంలో సంబంధిత అధికారులను భాగ్యస్వాములను చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించలని సూచించారు. లైంగిక బాధితులకు పరిహారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రాస్తుల పిల్లలకు మిషన్ వాత్సల్య గైడెన్స్ ఆధారంగా ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. లైసెన్స్ అర్హత కలిగిన బాలల సంరక్షణ కేంద్రాలు మాత్రమే నడపాలని డీపీవో ను ఆదేశించారు. రిజిస్టర్లు, డాకుమెంటేషన్, రికార్డులు భద్రపర్చుకోవాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బాలల సంరక్షణ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఐ సి పి, ఎస్ ఐ ఆర్, కేస్ స్టడీ రిపోర్టులు చేయాలని డీసీపీయు సిబ్బందిని ఆదేశించారు. రిస్క్యూ చేసిన బాలలకు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆర్డలు తప్పనిసరిగా ఉండాలిని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీ రాజేశ్వరరావు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ- ఛైర్పర్సన్ సువార్త, రవి భార్గవ్,డీపీఓ జ్యోతి, సీడీపీఓ లు మంగమ్మ, జోష్న, పుష్పలత, సత్యవతి, కృష్ణ కుమారి, లక్ష్మి భార్గవి, డీసీపీయు, ఓ ఎస్ సి, రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్, శిశు గృహ, బాల సదన్, బాలల సంరక్షణ కేంద్రాల సిబ్బంది హాజరయ్యారు.

## ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు



**అమరావతి (నినాదం):** రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేందుకు ప్రతి కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేశ్ సమీక్షించారు. వేగవంతంగా యూనిట్ల స్థాపనకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మే నెలాఖరుకు మన మిత్రా ద్వారా 400 సేవలు అందుబాటు-లో ఉంటాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల యాప్‌లు, జీవోలు సింగిల్ ఫ్లాట్ ఫాం విరీదకు తీసుకురావాలని ఉన్నతాధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షించారు. ఇప్పటి వరకు 91 ఐటీ-, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయన్నారు. వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటు చేసేలా సంబంధిత పరిశ్రమల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## మురళీనాయక్ కుటుంబానికి జగన్ పరామర్శ

**శ్రీసత్యసాయి జిల్లా,:** అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వీర జవాను మురళీ నాయక్ జీవితం స్ఫూర్తి దాయకం అని.. ఆయన త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు. జవాను చనిపోతే రూ. 50 లక్షల రూపాయలు ఇచ్చే సంప్రదాయం తమ ప్రభుత్వం ప్రారంభించిందని.. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇదే విధానం కొనసాగిస్తోందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని వైఎస్ జగన్ తెలిపారు. దేశం కోసం పోరాడుతూ, మురళీనాయక్ వీరమరణం పొందారని.. మురళీ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉందన్నారు. మురళీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా. మురళీ కుటు-ంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని జగన్ అన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల సహకారంతోనే అభివృద్ధి

**ప్రతి రైతుకు విద్యుత్ సౌకర్యం**

**రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**





**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, మే 13 (నినాదం న్యూస్):** విద్యుత్ శాఖ అధికారుల సహకారంతోనే నియోజకవర్గంలో మెరుగైన విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని వారి కృషి మరువలేనిదని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం దేవరకద్ర నియోజకవర్గం లోని జానంపేటలో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించాలని విద్యుత్ శాఖ అధికారులను పదేపదే ఆదేశించారు. నియోజకవర్గంలో మెరుగైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తమకు సరైన నివేదికలు అందించడంతో పాటు వారి ఉన్నతాధికారులకు విన్నవించి సకాలంలో మెరుగైన విద్యుత్ సౌకర్యాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న జిల్లా ఎస్ ఈ రమేష్, జడ్చర్ల డి ఈ చంద్రమౌళి, ఏడి చంద్రశేఖర్ ల పనితీరు పట్ల ఆయన కొనియాడారు. ఎప్పటికప్పుడు సమస్యలను తమకు దృష్టికి తీసుకువస్తూ కావాల్సిన బడ్జెట్‌ను కేటాయించుకుని త్వరగతిన విద్యుత్ పనులు చేయడంలో అధికారులు సఫలమైనట్లు హర్షం వ్యక్తం చేశారు. తాను గెలిచిన కొద్ది కాలంలోనే వందకు పైగా ట్రాన్స్ ఫార్మర్లను బూత్పూరు, మూసాపేట, అడ్డాకుల మండలాల రైతులకు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మూడు కోట్లకి పైగా నిధులతో ఈ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయడంతో పాటు కొత్త లైన్ల బిగింపులను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో గతంలో 12 సబ్ స్టేషన్లు ఉండగా తాను గెలిచిన వెంటనే మరో 8 సబ్ స్టేషన్ లను సీఎం రేవంత్ రెడ్డి కృషితో మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. 8 సబ్ స్టేషన్ లతో విద్యుత్ లోటు తగ్గి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గానికి కావాల్సిన మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించేందుకు 132 కెవి సబ్ స్టేషన్ ను మూసాపేటలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల కృషితో పాటు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆయన తెలిపారు. అలాగే భూత్పూర్ మూసాపేట అడ్డాకుల మండలాల ఏఈల కృషి ఎంతగానో ఉందని సకాలంలో రైతులు డీడీలు చెల్లించిన వెంటనే ఎస్టిమేట్లు వేసి వాటిని మంజూరు చేయించి త్వరితగతిన విద్యుత్ విద్యుత్ మెటీరియల్ అందించడంతోపాటు కండపులు చేత సకాలంలో పనులు చేయించడంలో సఫలీకృతమయ్యారని ఆయన హర్షం వ్యక్తం చేశారు తాము ఇంత అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుంటే పిచ్చి కుక్కల మాదిరిగా బిఆర్ఎస్ నాయకులు తమ సీఎం రేవంత్ రెడ్డిను దూషించడమే పనిగా పెట్టుకున్నారని కేటీఆర్ ఉద్దేశించి అన్నారు. ఈటెల రాజేందర్ ఒకరం దాని తన పబ్బం గడుపుకోవడానికి టిఆర్ఎస్ ను వీడి బిజెపిలోకి వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎస్ ఈ రమేష్, జడ్చర్ల డిఈఈ చంద్రమౌళి, జడ్చర్ల ఏడిఈ చంద్రశేఖర్, భూత్పూర్ ఏఈ మధుశాల, మూసాపేట కిరణ్ కుమార్, అడ్డాకుల ఏఈ రాములు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, జెట్టి శేఖర్, నవీన్ కుమార్ గౌడ్ , కాంట్రాక్టర్లు రైతులు పాల్గొన్నారు.

### మహిళా మార్ట్‌ను లాభాల బాటలో

# నడిపేలా అవసరమైన శిక్షణ

**సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి**

**సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు పనులను పరిశీలించిన కలెక్టర్**



**ఖమ్మం, మే13(నినాదం న్యూస్):** మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలకు మార్ట్ నిర్వహణపై అవసరమైన శిక్షణ ముందస్తుగా అందించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు పనులను పరిశీలించి మార్ట్ లో ఏర్పాటు చేయు ఎక్విప్మెంట్ లపై, ప్రొడక్ట్స్, ఇతర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ నిర్వహణపై మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. మహిళా మార్ట్ లో ఏ.సి. ఏర్పాటు ద్వారా ప్రతి నెలా కరెంట్ బిల్లు అధికంగా వస్తుందని, మహిళా మార్ట్ ప్రారంభించిన తర్వాత నిర్వహణ బాధ్యత స్వశక్తి మహిళా సంఘాలపై మాత్రమే ఉంటుందని, వీటిని పరిశీలించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా మార్ట్ ముందు భాగంలో ఉన్న ఓపెన్ స్పేస్ లో రిటైల్ బిజినెస్ క్రింద ఏర్పాటు చేస్తున్న షాపు ముందు వర్షం వచ్చిన కూడా ఇబ్బంది లేకుండా నీడలో కూర్చొనే విధంగా సీటింగ్ అరేంజ్మెంట్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళా మార్ట్ నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని, తక్కువ సామాన్లు ఉన్నా కూడా నీట్ గా మెయింటైన్ చేయాలని తెలిపారు. మహిళా మార్ట్ లో పెట్టే వస్తువుల స్టాక్ నిల్వలు పకడ్బందీగా భద్రపరిచేందుకు ఏర్పాట్లు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో సన్యాసయ్య, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### 30 రోజులలోగా ఆధారాలతో

# సంప్రదించాలి

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాంగోపాల్ రెడ్డి**



**ఖమ్మం, (నినాదం):** చిత్రంలో చూపిస్తున్న పాప కావాలి అనుకుంటే తల్లితండ్రులు సంబంధిత ఆధారాలతో 30 రోజులలోగా సంప్రదించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రచురించబడిన ఫోటోలోని 8 నెలల పాప జిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం శిశు గృహ కేంద్రంలో ఉందని, పాపకు జన్మనిచ్చిన తల్లితండ్రులు సరైన సాక్ష్యాధారాలతో వార్త ప్రచురించిన 30 రోజులలోగా జిల్లా సంక్షేమ అధికారిని సంప్రదించాలని తెలిపారు. పాప తల్లితండ్రులు 30 రోజుల లోపు సంప్రదించని పక్షంలో పాపని అనాధగా ప్రకటించి, ప్రభుత్వంచే నిర్దేశించిన నియమ, నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వడం జరుగుతుందని, దత్తతకు ఆసక్తి గలవారు %ట్టిజూం://ఘితీఖు.షఎ.త్రశీజ.ఱఅ% లో రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణకు మోక్షం

**మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో ప్రత్యేక భేటీ**

**చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా మరోచోట దుకాణాల ఏర్పాటుకు హామీ**

**కృతజ్ఞతలు తెలిపిన దుకాణదారులు**



**ఖమ్మం,మే 13(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎదుట ఇరుకు రోడ్డు, దాని వెంట దుకాణాలతో రద్దీ ఏర్పడి రైల్వే ప్రయాణికులు, ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్న సమస్యకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో.. పరిష్కారం లభించబోతోంది. ఇటీవల కాలంలో రైల్వే స్టేషన్ లో ఎస్కలేటర్, ఇతర అభివృద్ధి పనులను ఎంపీ రఘురాం రెడ్డి రెండుసార్లు పరిశీలించిన సందర్భాల్లో.. రోడ్డు విస్తరణ లేక ఇబ్బంది పడుతున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. ఆ తర్వాత రైల్వే జీఎంను కలిసి ప్రాధాన్యతను వివరించగా.. ఆమోదం లభించింది. ఈ క్రమంలో మంగళవారం పలువురు చిరు వ్యాపారులతో కలిసి..మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ అభిషేక్ అగస్త్యను ఎంపీ కలిశారు. దుకాణాలు నిర్వహించే వారికి.. రోడ్డు విస్తరణ తర్వాత ప్రత్యామ్నాయంగా ఆ ప్రాంతంలో ఏర్పాట్లు చేయాలని సూచించగా.. అందుకు కమిషనర్ అంగీకరించారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. దీంతో.. గత 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ ఎదుట రోడ్డు విస్తరణ పనులకు మోక్షం లభించబోతోంది. ఎంపీ రఘురాం రెడ్డి ఎంతో చొరవ చూపి..రోడ్డు విస్తరణ చేపడుతున్నారని, అలాగే.. తమ జీవనోపాధి దెబ్బ తినకుండా.. ప్రత్యామ్నాయం చూపారని పేర్కొంటూ అక్కడి చిరు వ్యాపారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# మెరుగైన విద్య వసతుల కల్పనకు కృషి చేయాలి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**దమ్మపేట, మే 13(నినాదం న్యూస్):** 2025-26 విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య వసతులు కల్పించే దిశగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం మండల పరిధిలోని గండుగులపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను పరిశీలించారు. పాఠశాల భవనాలు, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్, పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య వంటి తదితర అంశాలపై సమీక్షించారు. విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందే విధంగా పాఠశాలల్లో అవసరమైన వసతులను కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విద్యా అభివృద్ధి పథకాల అమలును సమర్థవంతంగా విద్యార్థులకు అందిస్తామని పేర్కొన్నారు.

### మంత్రి పొంగులేటిని

# కలిసిన వొడితల ప్రణవ్..

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వండి....**



**జమ్మికుంట, మే 13 (నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల విషయంలో హుజురాబాద్ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని, ప్రస్తుతం ఇచ్చిన ఇళ్ళ తో పాటు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో ఎక్కువ కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్. మంగళవారం మంత్రి కార్యాలయంలో ఆయన్ని కలిసిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు సంభందించి విషయాలపై చర్చించారు. ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇంటి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క లబ్దిదరునికి కూడా ఇల్లు ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ పేరుతో ఒక్క ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని,ప్రజలకు మంచి చేయాలని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే రాజకీయ ఉనికి కోసం ఆటంకాలు సృష్టించాలని ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా ఇళ్ల ఎంపిక జరుగుతుందని, దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ముందు ఉంటామని,ఇళ్ల నిర్మాణ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నా మని,ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ధాన్యం కొనుగోలు

# వేగవంతం చేయాలి..

**తల్లాడ మండలం కుర్నవెల్లిలో ధాన్య కొనుగోలు కేంద్రం తనిఖీ, తల్లాడ లో రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం**



**ఖమ్మం/ సత్తుపల్లి, మే 13(నినాదం న్యూస్):** ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్, తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి ఎంత మేర ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేసింది, ఎంత మేర ధాన్యానికి డబ్బు చెల్లించినది అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాల మేరకు చేపట్టాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గన్నీ సంచులు, టార్పాలిన్‌లు అవసరం మేరకు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, తల్లాడ ఎంపిడివో కార్యాలయంలో కల్లూరు డివిజన్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. మిల్లర్లు కేటాయించిన లక్ష్యం మేరకు ధాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. ధాన్యం అన్లోడింగ్ వెంటవెంటనే జరిగేలా అవసరం మేర హమాలీల ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు, తరుగు, తాల్ పేరిట రైతుల నుండి కోతలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. రైతుకు నష్టం కల్గిస్తే చర్యలు తీసుకుం టామని అదనపు కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసంఘరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, పౌరసరఫరాల ఆర్ఐ లు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్

- **జులై 15 తర్వాత పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి.**
- **ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ కల్పించాలి.**
- **ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సమీక్షించిన కలెక్టర్**



**ఖమ్మం, మే13(నినాదం న్యూస్):** ఇందిరా మహిళా డెయిరీ క్రింద జులై 15 తర్వాత ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్లు గ్రౌండ్ చేసేలా ప్రణాళిక రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పాడి రైతులకు పశువుల యూనిట్ గ్రౌండింగ్, ప్రస్తుతం ఎన్ని యూనిట్లు చేయాలి, ఎక్కడి నుండి కొనుగోలు చేయాలి వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ వర్షాకాలం జులై 15 తర్వాత ప్రారంభించాలని అన్నారు. ప్రతి నెలా ఎన్ని పాడి పశువులు కొనుగోలు చేయాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. జులై 15 నుంచి జనవరి వరకు 5 వేల యూనిట్ల పాడి పశువులను గ్రౌండ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరా మహిళా డెయిరీ సభ్యత్వం ఉన్న మహిళల్లో అనుభవం ఉన్న పాడి రైతులను గుర్తించామని, వీరిని భాగస్వామ్యం చేస్తూ పశువులు ఎక్కడి నుంచి కొనుగోలు చేయాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్యం స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని, ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని తద్వారా పేద బలహీన వర్గాల రైతు లకు కూడా ఆదాయం లభిస్తుందని అన్నారు. పాడి పశువుల మేత తయారు చేసేందుకు ఆసక్తి గల రైతులను గుర్తించి వారి భూములలో ఇతర పంటలు సాగు చేయకుండా అక్కడ పశువుల మేతను సాగు చేసేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల వరకు భూమి గుర్తించాలని అన్నారు. పాడి రైతులకు రవాణా ఖర్చుతో సహా అంచనా వేస్తూ తక్కువ ధరకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం 2 పాడి పశువులు ఉన్న లబ్ధిదారులకు మరో రెండు పశువులు అందించేందుకు ఎంపిక చేసే పక్షంలో వారికి షెడ్డు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి పాడి పశువుకు బీమా కల్పించేలా ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. పాడి పశువు, రవాణా, భీమా ఖర్చు ఎంత అవుతుందో పరిశీలించి వివరాలు అందించాలని, వీటి ప్రకారం యూనిట్ కాస్ట్ నిర్దేశించి సంబంధిత కార్పోరేషన్ల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. పాల ఉత్పత్తి వ్యాపారం, పశువుల కేర్ పై ఏపి ఎం, డిపిఎం, సంబంధిత ఎంపీడీఓ లకు అవసరమైన శిక్షణ అందించాలని, రాబోయే వారం నుంచి వీటిని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా రెండు రోజులలో పాడి రైతులకు చెల్లింపులు చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలన్నారు. బీఎంసి, కలెక్షన్ పాయింట్ల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. మన దగ్గర నుంచి విజయ డెయిరీ తప్పని సరిగా ఎంత పాలు కొనుగోలు చేస్తుందో స్పష్టమైన వివరాలతో ఒప్పందం చేసు కోవాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాండ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మైనార్టీ సంక్షేమ అధికారి డా. పురందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పాలిసెట్

**మంచిర్యాల (ప్రతినిధి, మే 13,(నినాదం న్యూస్):** పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి మంచిర్యాల, నస్పూర్‌లో మంగళవారం నిర్వహించిన పాలిసెట్ ప్రశాంతంగా జరిగింది. ప్రవేశ పరీక్ష ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మంచిర్యాల పట్టణములో మరియు సి.సి.సి నస్పూర్ సెంటర్లలో ప్రశాంతంగా ముగిసింది. పాలిసెట్ జిల్లా కో- ఆర్డినేటర్, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జీఎం(సివిల్) శ్రీనివాస రావు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మొత్తం 2558 మంది అభ్యర్థులలో 2397 మంది హాజరుకాగా, 161 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. 1292 బాలురు హాజరుకాగా 1105 మంది బాలికలు హాజరైనట్లు తెలియజేసారు. 74 మంది బాలురు 87 మంది బాలి కలు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు. పోలీసులు కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. ఈ పరీక్ష నిర్వహణకు సహకరించిన .ఎం. శ్రీనివాస్ జనరల్ మేనేజర్, శ్రీరాంపూర్‌కి, సతీష్ కుమార్ ఎస్బిటిఇటి (ప్రత్యేకపరిశీలకుడు), ప్రకాష్ ఏసీపీకి మంచిర్యాల వివిధ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండేంట్లకు వారి సిబ్బందికి, ఇతర పోలీసు శాఖ అధికారులకు, విద్యా శాఖ, ఆరోగ్య శాఖ, ఆర్టీసీ శాఖ, విద్యుత్ శాఖ, రెవిన్యూ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

**పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం**

**ఆత్మ స్థైర్యం నింపేలా భవిత కేంద్రాలలో శిక్షణ అందించాలి**

**ఖమ్మం హార్వెస్ట్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**



**ఖమ్మం, (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మొదటి విడతలో మే 13 నుంచి మే 17 వరకు 5 రోజుల పాటు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ స్కిల్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాలపై హార్వెస్ట్ పాఠశాల వద్ద 453 గణితం, సోషల్ 436, ఇంగ్లీష్ 326 మంది టీచర్లకు, 168 మండల స్థాయి రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీలు 62 మందికి శిక్షణ అందిస్తున్నట్లు విద్యా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తిలో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. విద్య ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న అసమానతలను తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు అవుతాయని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, తన చిన్నతనంలో కూడా 7వ తరగతి చదివే సమయంలో విజయలక్ష్మి అనే టీచర్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగానే తాను నేడు ఐఏఎస్ అధికారి స్థాయికి ఎదగడం జరిగిందని అన్నారు. సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని, విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంగ్ల భాష పరిజ్ఞానం ద్వారా మన విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రపంచంలో సులభతరంగా ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుందని, ప్రపంచ స్థాయి అవకాశాలు మన విద్యార్థులకు చేరువ అవుతాయని అన్నారు. గత సంవత్సరం 34 పాఠశాలల్లో ఉన్న 3 నెలల సమయంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి వీటిని ఐఎఫ్‌పి ప్యానల్స్ అందుబాటులో ఉన్న 100 పాఠశాలలకు విస్తరించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు ఆంగ్లం నేర్పిస్తున్న అంశంపై తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, పిల్లలకు మంచి కంటెంట్ అందాలని, అవసరమైన పరికరాలు, స్పీకర్లు సమకూర్చుకోవాలని, ప్రతి రోజూ అరగంట సమయం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు పిల్లలకు జరగాలని అన్నారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, విద్య బోధన మెరుగు పరిచేందుకు అవసరమైన మౌలిక వస్తువుల కల్పన, ఇన్ ఫ్రా సృష్టికి జిల్లా యంత్రాంగం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, సిఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి కుమార్, ఎంఐఎస్ రామకృష్ణ, హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ రవి మారుతి, ప్రిన్సిపాల్ పార్వతి రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


### సీబీఎస్ఈ పది ఫలితాల్లో

# ఎన్‌జిఎస్ విద్యార్థుల ప్రభంజనం

**జిల్లా టాపర్‌గా నిలిచిన సుహావిభన్సల్ 490/500 ..... 100 శాతం ఉత్తీర్ణత**




BASHETTY TANMAY 466/500



MACHARLA NEHAN REDDY 456/500



PARSA LASYA 444/500



ARIJITH BHOWMICK 464/500



SUHAVI BANSAL 490/500

**నిజామాబాద్ ప్రతినిధి, మే 13 (నినాదం న్యూస్) :** సీబీఎస్ఈ విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో నగరంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సుహావి బన్సల్ 490 బై 500 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలువగా, బాసెట్టి తన్మై 466/500 హరిజిత్ భౌమిక్ 460/500 మంచెర్ల నిహాన్ రెడ్డి 456 /500 పార్సా లాస్య 444/500 ఉత్తమ మార్కులు సాధించారనీ , తమ పాఠశాలల నుండి ఒక 128 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుగా 128 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల చైర్మన్ ఖ్యాతం సంతోష్ కుమార్ కరస్పాండెంట్ క్యాతం శ్రీదేవి లు తెలిపారు. విద్యార్థుల విజయం వెనుక ఉన్న ప్రధాన శక్తిగా ఉపాధ్యాయుల అంకితభావం, నియమితమైన శిక్షణ నిలిచిందని వారు తెలిపారు. పరీక్షలకు ముందు ప్రత్యేక బోధనా తరగతులు, మాడల్ టెస్టులు, వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను సన్నద్ధం చేసిన ఉపాధ్యాయుల కృషి ఫలితాల రూపంలో కనిపిస్తోందనీ అన్నారు. ఇది టీమ్‌వర్క్ విజయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంటోనీ తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశనం కలిసికట్టుగా ఈ ఫలితాలకు దోహదపడినట్టు పేర్కొన్నారు. .విద్యార్థులు విజయం సాధించినందుకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు వారు అభినందనలు తెలిపారు. ఈ విజయం పట్ల పాఠశాల హెచ్‌ఆర్ లత , వైస్ ప్రిన్సిపాల్ సరిత , అధ్యాపక బృందం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పనిచేయకుండానే దుమ్ముపడుతున్న స్వీపింగ్ మిషన్

- కార్మికులపై పనిభారం తగ్గించేందుకే రూ.65 లక్షలతో కొనుగోలు
- మూన్నాళ్ళ ముచ్చటగా మారిన స్వీపింగ్ మిషన్ పనితీరు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు







**వనపర్తి ప్రతినిధి, మే 13 (నినాదం న్యూస్):** వనపర్తి మున్సిపాలిటీలో కార్మికులపై పని భారం తగ్గించాలని, పారిశుద్ధ్యంపై ఖర్చు చేస్తున్న నిధులను ఆదా చేయాలని అధికారులు, పాలక పక్షం నిర్ణయించింది. దీంతో రూ.65 లక్షలు వెచ్చించి 2020లో స్వీపింగ్ మిషన్ ను కొనుగోలు చేశారు. కొన్ని రోజులు మాత్రమే స్వీపింగ్ మిషన్ నడిచి రిపేర్లకు తెరలేపింది. ఉద్దేశం మంచిదే అయిన ప్రస్తుతం ఆ మిషన్ మూన్నాళ్ళ ముచ్చటగా మారింది. నాలుగేళ్ల క్రితం స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేసిన దాన్ని మరమ్మతు చేయించడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం పట్టణ ప్రజలకు శాపంగా మారింది. ప్రస్తుతం ఆ మిషన్ ను మున్సిపాలిటీ కార్యాలయం పక్కన పాత ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఉంచారు. స్వీపింగ్ మిషన్ దుమ్ము, దూళి పట్టి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తృప్పు పట్టే స్టేజీలో ఉంది. కొన్ని రోజులైనా పని చేయకుండానే మూలకు పడి దుమ్ము పట్టిపోతున్న స్వీపింగ్ మిషన్ కు మరమ్మతులు చేయించకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వనపర్తి పట్టణం విస్తరిస్తుండడం, జనాభా పెరగడంతో పారిశుద్ధ్య కార్మికులను పెంచుకునే క్రమంలో వారిపై పని భారం, డబ్బులు ఆదా చేయాలన్న ఉద్దేశంతో స్వీపింగ్ మిషన్ ను కొనుగోలు చేశారు. మున్సిపాలిటీ నుండి పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న స్వీపింగ్ మిషన్ రిపేరు చేయించడంలో అధికారులు శ్రద్ధ కనపరచడం లేదని విమర్శలు వస్తున్నాయి. సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, పైప్ లైన్లు తదితర పనులు చేస్తే కాంట్రాక్టర్ల నుండి అధికారులకు పర్సెంటేజీలు వస్తాయని, స్వీపింగ్ మిషన్ మరమత్తు చేస్తే వారికి ఏం లాభం వస్తుందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి స్వీపింగ్ మిషన్ కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## డీలర్‌పై విచారణ చేపట్టిన అధికారులు

**కోదాడ( అనంతగిరి),మే13(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన డీలర్ పైన అధికారులు విచారణ చేపట్టారు... వివిధ పత్రికలో వచ్చిన వార్త కథనాలపై స్పందించిన ఆర్టీవో విచారణకు ఆదేశాధించినట్లు తెలిపారు. చనిపోయిన వ్యక్తుల యొక్క బియ్యం రిటర్న్ పంపించకుండా లబ్ధిదారుల కుటుంబంల కు పంపిణీ చేయకుండా సదురు డీలర్ అక్రమంగా బియ్యం మిగులుచుకుంటున్నారని గ్రామానికి చెందిన పలువురు ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై పత్రికలో వార్త కథనాలు రావడంతో అధికారులు విచారణ చేపట్టారు. రెండు మూడు రోజులలో విచారణ పూర్తవుతుందని ఆర్డిఓ సూర్యనారాయణ తెలిపారు. విచారణ అనంతరం చర్యలు ఉంటాయని ఆర్డీవో స్పష్టం చేశారు.

## దివ్యాంగుల నుంచి దరఖాస్తుల స్వీకరణ



**నూతనకల్ మే 13నినాదం న్యూస్:** జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అలింకో సంస్థ నియోజకవర్గాల వారీగా నిర్వహించబోయే క్యాంపులో సహాయ పరికరాల కోసం దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని వికలాంగుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జహీర్ బాబా మండల కేంద్రంలో పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 హుజూర్ నగర్, 15 కోదాడ, 16 సూర్యాపేట ,17 తుంగతుర్తి.. క్యాంపులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులతో సదరం ధ్రువపత్రం, యుడీఐడికార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్ ఫోటో, జతపర్చాలని పేర్కొన్నారు. అర్హులైన వారికి బ్యాటరీ సైకిల్, ట్రై సైకిల్, వీల్ చైర్, చేతి చంక కర్రలు, శ్రావణ యంత్రాలు, ప్రత్యేక మానసిక వికలాంగుల కిట్లు అందించినట్లు తెలిపారు.

## కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు డిమాండ్



**వనపర్తి ప్రతినిధి, మే 13 (నినాదం న్యూస్):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో మే 20న జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 20న జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు సమ్మె చేయాలని నిర్ణయించడం జరిగిందని, ఈ సమ్మెను కార్మికులు రైతులు, కూలీల దగ్గరికి విస్తృత ప్రచారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడేటట్టుగా నాలుగు లేబర్ కోడులను తీసుకొని వచ్చారని, నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోరాటంలో వనపర్తి జిల్లాలో ఉన్న కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని మే20న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండి. జబ్బార్, చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిఎస్. గోపి, సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ. లక్ష్మి, అధ్యక్షురాలు సాయిలీల, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మదన్, భవన నిర్మాణ కార్మిక సంఘం వనపర్తి పట్టణ అధ్యక్షులు జి. బాలస్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు, కెవిపిఎస్ జిల్లా నాయకులు గంధం గట్టయ్య, ఐద్వా జిల్లా నాయకురాలు ఉమా, సిఐటియు నాయకులు అలివేల తదితరులు పాల్గొన్నారు

## రైతును రాజుగా చేయడమే సర్కారు ధ్యేయం

- జిల్లా డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని జిల్లా డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తోందని, ఇందులో బాగంగా రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూశామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలో భాగమే గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరే అన్న సందర్భం నుండి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తూ ఎటువంటి కటింగులు లేకుండా రైతన్నలకు అండగా నిలుస్తున్నామన్నారు. కొందరు రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడుతూ క్వింటాల్‌కు కటింగులు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఇటువంటి కటింగ్ లు లేకుండా రైతులకు మేలు చేసే విధంగా రైస్ మిల్లర్లు సహకరించాలని ఆయన అన్నారు. ఎవరైనా ఇబ్బంది పెడితే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూం 9347416178, స్టేట్ కంట్రోల్ రూమ్ 1967/180042500333 కి ఫోన్ చేసి మిల్లు పేరు తో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**వనపర్తి ప్రతినిధి, మే13 (నినాదం న్యూస్):** గోపాల్ పేట్ మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీకి చెందిన చెన్నగళ్ల తిరుపతయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకులు కర్రోళ్ళ స్వప్న భాస్కర్ తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నగళ్ల వెంకటయ్య, వెంకటరాములు, యాపచెట్టు ఓంకార్, గువ్వల రాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## స్మశానవాటికలో కంపచెట్లు తొలగింపు



గోపాల్ పేట మండల కేంద్రంలోని ఎస్సీ స్మశాన వాటికలో సామాజిక సేవకులు కర్రోళ్ల స్వప్న భాస్కర్ సొంత ఖర్చుతో కంప చెట్లను జెసిబి తో తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. స్మశాన వాటికలో కంపచెట్లు ఏపుగా పెరగడంతో శవాలను పూడ్చేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇది గుర్తించిన కర్రోళ్ల స్వప్న భాస్కర్ మానవతా దృక్పథంతో స్పందించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మృతదేహాలను పూడ్చేందుకు ఇబ్బందులు పడుతుండడం గమనించి కంప చెట్లను తొలగించినందుకు ఆయనకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## మంత్రి సీతక్కను విమర్శించే హక్కు కవితకు లేదు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప ఆలయ సందర్శనకు వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అవగాహన లేకుండా మాట్లాడారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామప్ప సందర్శనకు వచ్చిన కవిత రామప్ప ప్రతిష్ట, ప్రఖ్యాతుల గురించి మాట్లాడకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాసిచ్చిన స్క్రిప్ట్ చదవి వెళ్లారని ఆయన ఎద్దేవా చేశారు. మంత్రి సీతక్క గురించి తప్పుగా మట్లాడితే సహించేది లేదని, జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో మంత్రి ముందువరుసలో ఉన్నారని ఆయన అన్నారు. ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు నష్ట పోయిన ప్రతి రైతుకు అండగా మంత్రి ఉన్నారని, అకాల వర్షాలు కురిసి పంటలకు నష్టం జరిగినప్పుడు సమయం దొరకలేదా అని ఆయన కవితను ప్రశ్నించారు. నష్టపోయిన రైతులను పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చిన చరిత్ర సీతక్కదని ఆయన అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనతో ములుగు జిల్లాలో ఎక్కడా అభివృద్ధి జరుగలేదని, కేవలం హామీలతో మభ్యపెట్టారని ఆయన అన్నారు. మంత్రి సీతక్కను విమర్శించే నైతికహక్కు కవితకు లేదని, జిల్లా పర్యటనకి వచ్చి జిల్లా గురించి మాట్లాడాలే కానీ అవగాహన లేకుండా మాట్లాడి స్థాయిని తగ్గించుకోకూడదని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి, అబ్బాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండా భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ వినియోగంలోకి తేవాలి

- ఎమ్మెల్యే దొంతి అధికారులకు ఆదేశం



**నర్సంపేట, మే 13(నినాదం):** నర్సంపేట పట్టణంలోని కూరగాయల మార్కెట్వెంటనే వినియోగం లోకి తీసుకురావాలని ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి అధికారులకు ఆదేశాలిచ్చారు. నర్సంపేట పట్టణంలో నిరుపయోగంగా ఉండడంతో మున్సిపాలిటీ, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి బుధవారం పర్యవేక్షించడం జరిగింది. అనంతరం శాసనసభ్యులు దొంతి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వేచ్చించి గత ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగంగా ఉంచారన్నారు. తక్షణమే వినియోగంలో తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ వర్షాకాలం సీజన్లోపు మట్టిలో బురుదలో నేల పైన పెట్టడానికి వీలు లేదన్నారు. రోడ్డుపై విచ్చలవిడిగా కూరగాయల అమ్మకుండా ప్రజల సౌకర్యార్థం ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని మరమ్మత్తు పనులను చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ,డిఈ,ఇంజనీర్లు కూరగాయల వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వేముల సాంబయ్య గౌడ్, బత్తిని రాజేందర్, బొబ్బాలా రమణారెడ్డి,పాలాయి రవి, గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ




**డోర్నకల్/మరిపెడ మే 13(నినాదం న్యూస్):** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తొర్రూర్ డివిజన్ డిప్యూటీ డాక్టర్ డిఎంహెచ్ఓ సుధీర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.డాక్టర్ సుధీర్ రెడ్డి దవాఖాన లో ఉన్న రికార్డు లు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వం దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విధంగా,ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరిగేలా చూడాలని,ప్రతి బుధవారం మరియు శనివారల లో పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు.అదే విధంగా టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు.ఆసంక్రమిక వ్యాధులైన బిపి,షుగర్,ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు. తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.అదే విధంగా ప్రతి మంగళవారం,శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు.ఈ కార్యక్రమం లోవైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,సూపెర్వైసోర్ ఆచార్యులు,సుదర్శన్, లక్ష్మి,మాధవి,అనిత,నర్సింగ్ ఆఫీసర్స్ పద్మ,స్వర్ణ,హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**మల్హర్, మే 13 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పర్యటించిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఇటీవల ఇసుక లారీల వల్ల రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన, మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన ఎంపీ ధన్వాడ గ్రామానికి చెందిన తుల్సేగారి రాజలింగు ఇటీవల ఇసుక లారీ ఢీ కోని మృతి చెందిన తుల్సేగారి రాజలింగు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.కాటారం లో గత మూడు నెలల క్రితం ఇసుక లారీ ఢీ కోని రెండు కాళ్ళు కోల్పోయిన తోట రవి ని పరామర్శించి,వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఇసుక దందా వల్ల అమాయకుల ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి ఈ ఘటనలు పరిస్థితులను వెంటనే మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడినకుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.నా ఎంపీ లాడ్స్ నుంచి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తా.గత పది ఏండ్లు గా ఇసుక దందాలు నడిపించడం ఫ్యాషన్ అయిపోయిందిఇసుక దందా ను కట్టడి చేసి.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా రవాణా శాఖ చర్యలు తీసుకోవాలి.

## మటన్ ముక్క ఇరుక్కుని వ్యక్తి మృతి



**డోర్నకల్ /మరిపెడ, మే 13 (నినాదం న్యూస్):** మటన్ ముక్క ఇరుక్కుని వ్యక్తి మృతి చెందిన ఘటన మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కొత్త తండాలో జరిగింది.బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వర్దన పేట మండలం బంద తండా వాసి జాటోత్ లక్ష్మణ్ (70),బావమరిది అజ్మీర ఠాకూర్ ఇంట్లో జరుగుతున్న దుర్గమ్మ పండగకు విచ్చేసి మటన్ ముక్క తింటున్న క్రమంలో గొంతులో ఇరుక్కుని అవస్థకు గురి కావడంతో మరిపెడ మండల కేంద్రంలోని నందిని క్లినిక్ ప్రైవేట్ ఆస్పత్రికి బంధువులు తీసుకొని రాగా,సీరియస్ గా ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లని ఆర్ఎంపీ డాక్టర్ సూచనలు చేసినట్లు బంధువులు తెలిపారు.హుటా హుటిన మరిపెడ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకురాగా పరీక్షించిన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి నాయక్ తీసుకొచ్చిన క్రమంలోనే మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు.మృతి చెందిన జాటోత్ లక్ష్మణ్ కు భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నట్లు బంధువులు తెలిపారు.

## హజ్ యాత్రికుడికి బీఆర్ఎస్ నేతల సన్మానం



**వనపర్తి ప్రతినిధి, మే 13 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మక్బూల్ దంపతులు హజ్ యాత్రకు వెళుతున్న సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజ్ యాత్ర విజయవంతంగా ముగించుకొని క్షేమంగా తిరిగి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎండి. సమద్, బీఆర్ఎస్ మైనార్టీ టౌన్ అధ్యక్షుడు జోయబ్ హుస్సేన్, యువజన నాయకులు సూర్యవంశం గిరి, స్టార్ రహీం, సయ్యద్ ఫజల్, ఆరిఫ్ పాషా, నసీంఖాన్, ఎండి. వాజిద్ తదితరులు పాల్గొన్నారు

## ఉప ముఖ్యమంత్రి భట్టికి తేనీటి విందు



**డోర్నకల్/మరిపెడ మే 13(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు మరిపెడ ప్రభుత్వ గృహంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి తేనేటి విందు ఏర్పాటు చేశారు.డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి సహకరించాలని కోరారు.అనంతరం మహబూబాబాద్ లో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,పానుగోత్ రాంలాల్ నాయక్,దంతాలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బట్టు నాయక్,కాంగ్రెస్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,అఫ్జల్,అల్వాల ప్రజాపతి,వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,జరుపుల విజయ్ నాయక్,సురేష్ నాయక్,రమేష్ నాయక్,రవి నాయక్, గంగయ్య, వేణు,కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సామాగ్రి ధ్వంసం

- దొంగలను గుర్తించి శిక్షించాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసిన ఉపాధ్యాయులు



**డోర్నకల్/మరిపెడ మే 13 (నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల వెనుక నుండి కిటికీలను ధ్వంసం చేసి ఫ్యాన్లను దొంగతనం చేయడం, విద్యుత్ ఉపకరణలు ధ్వంసం చేశారని, రెండు తరగతి గదుల తాళాలను పగలగొట్టి ఫ్యాన్లను ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశారని సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తెలిపారు.గతంలో కూడా రెండుసార్లు అలాగే జరిగిందని, పాఠశాల ఊరికి దూరంగా ఉండడంతో ఎవరు వచ్చి ధ్వంసం చేస్తున్నారో తెలియడం లేదన్నారు.. స్థానిక మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## మతోన్మాద దోపిడీ పాలకులకు వామపక్ష సామాజిక ఐక్యతే ఏకైక మార్గం

- ఎంసిపియు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్



**నర్సంపేట, మే 13(నినాదం):** ఎం సి పి ఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ దేశంలో పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలకు,మతోన్మాద దోపిడీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం వామపక్ష సామాజిక శక్తుల ఐక్య ఉద్యమాలు అని ఎం సి పి ఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ అన్నారు. కమ్యూనిస్టుల ఐక్యతకు అమరజీవి మద్ది కాయల ఓంకార్ కలలు కన్నాడని అది నిజం చేయడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎం సి పి ఐ యు వ్యవస్థాపకులు అమరజీవి మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ కామ్రేడ్ గోనె కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అశోక్ ఓంకార్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు ప్రజాకవి జయరాజు,సినీ డైరెక్టర్ బాబ్జి,సిపిఐ ఎంఎల్ యు డెమోక్రసీ అధికార ప్రతినిధి చలపతిరావు,బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, మురహరి తదితరులు మాట్లాడారు. అమరజీవి ఓంకార్ త్యాగాలు ఆదర్శాలు ప్రతి కమ్యూనిస్టు ఉనికిబుచ్చుకొని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆ దిశలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందని అందరికీ చెందాల్సిన సంపదను పెట్టుబడిదారులకు కట్ట పెడుతున్నారన్నారు.ప్రజా ఉద్యమాలనుంచి వేస్తున్నారని,భద్రత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మతం అంట కడుతున్నారన్నారు. ప్రజలకు కనీస అవసరాలు సమకూర్చడంలో కనీస చిత్తశుద్ధి ప్రదర్శించని పాలకులు పోరాడే వారిపై మాత్రం అణిచివేత చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓంకార్ స్ఫూర్తితో ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పోరాటాలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పోలి బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం, వల్లెపుపేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్,యువ రచయిత యోజన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ రెడ్డి,అంశారెడ్డి మస్తుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న,మంద రవి, కుంభం సుకన్య తుకారాం నాయక్, లింగంపల్లి శ్రీనివాసరెడ్డి,వర్ణం వెంకటరెడ్డి,సోమిడ్డి శ్రీనివాస్ తదితరులతోపాటు ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న బృందం ఇతర కళాకారులు ఆటపాట అలరించాయి.

## బిజెపి నేతలపై కాంగ్రెస్ నేతలు ఫైర్

- బిజెపి నాయకులు జగ్గారెడ్డిని విమర్శిస్తూ మాట్లాడడం సరికాదు
- సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్



**జిన్నారం/పటాన్‌చెరు, మే 13 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి పై వచ్చిన విమర్శలకు ఘాటుగా స్పందిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలమురళి కృష్ణ (చిన్న ముదిరాజ్) స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత దూషణలు రాజకీయాల్లో తగవని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ పరిణామాలు చూస్తే, తెలంగాణ రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. అయితే, రాజకీయ నాయకులు వ్యక్తిగత దూషణలకు కాకుండా, విధానాలపై, పాలనాపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిదని అన్నారు. బిజెపి నాయకులు జగ్గారెడ్డిని విమర్శిస్తూ మాట్లాడడం సరికాదని ఆ వ్యాఖ్యలను అనుచితంగా అభివర్ణిస్తూ, కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు రాజకీయాల్లో తగవని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజా మద్దతు రేవంత్ రెడ్డి కి జగ్గారెడ్డి పాలనపై అభినందనలు, బీజేపీకి అసహనంగా మారుతున్నట్టు ఆయన మీడియాతో తెలిపారు.

## సకాలంలో పన్నులు వసూలు చేయండి

- 2025- 26 పన్ను వసూల్ల టార్గెట్ 15.38 కోట్లు
- నిర్ణీత వ్యవధిలో పన్నులు చెల్లించండి కమిషనర్



**జవహర్ నగర్ మే 13 (నినాదం న్యూస్):** సకాలంలో పన్నులు వసూలు చేయండని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్ .వసంత ఆదేశించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్లోని ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి కార్పొరేషన్ను మిగతా కార్పొరేషన్ కంటే ముందు వరసలో నిలబెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2025 -26 ఆర్థిక సంవత్సరంలో 15.38 కోట్లు టాక్స్ వసూల్ల టార్గటే ధ్యేయంగా పని చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వచ్చే ఆర్థిక సంవత్సరానికి పన్నువసూల్లు సకాలంలో వసూలు చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని సంబంధిత బిల్ కలెక్టర్లను ఆదేశించారు.

## రాజీవ్‌గాంధీనగర్‌లో పనులు ప్రారంభం



**కుత్బుల్లాపూర్, మే 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందిలకు గురైనారు. బస్తి వాసులు గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన కొలను హనుమంత రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ తో మాట్లాడి స్పెషల్ ఫండ్స్ ద్వారా రాజీవ్ గాంధీ నగర్ లో చేపట్టవలసిన డ్రైనేజీ వ్యవస్థను మంజూరు చేయించి మంగళవారం డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కొలను హనుమంత రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, టి సాయి రాజ్, శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్-మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏరోళ్ల విష్ణు, శ్రీశైలం, వీరేష్, గంగాధర్, ఎండి ఫరీద్, ఎండి అలీ, ఎండి ముజుబ్, కాబ్రల్, లక్ష్మి నారాయణ, రామ, నవ్య, చిన్న సాయిలు పాల్గొన్నారు.

## సమస్యల రహిత డివిజనే నా ధ్యేయం

- కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్



**అల్వాల్, మే 13 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ లోని ప్రతి కాలనీ అన్ని వసతులతో సమస్యల రహిత డివిజన్ గా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మంగళవారంమచ్చ బొల్లారం డివిజన్ హనుమాన్ టెక్డి హనుమాన్ టెంపుల్ దగ్గర్లో 8 లక్షల రూపాయల వ్యయంతో అంతర్గత రోడ్లకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ మచ్చ బొల్లారం డివిజన్ ను మాజీ ఎమ్మెల్యే హనుమంత్ అన్న సహకారంతో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుట తన ముఖ్య కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, గణేష్, యాదవ్, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్, వెంకటేష్ గౌడ్, శకుంతల నాయుడు ,శైలజ, సంగీత, వెన్నెల, లక్ష్మీబాయి, భారతి, కాలిని వాసులు స్థానికులు పాల్గొన్నారు

## నేనావత్ నీలా భాయికు కన్నీటి వీడ్కోలు



**మహేశ్వరం, మే 13 (నినాదం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం అగ్రహారం తండా గ్రామపంచాయతీ కి చెందిన నేనావత్ శివాలాల్ భార్య నీలా భాయి అంత్యక్రియలు అగ్రహారం తండా ఆవరణలో నిర్వహించారు. ఆమె ఆకస్మాత్తుగా మంగళవారం మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన బంధువులు స్నేహితులు కళాకారుల అశ్రు నాయానాల మధ్య పార్థివ దేహాన్ని తండా ఆవరణ శ్మాశానవాటికకు తరలించారు. తన భౌతిక కాయాన్ని పెద్ద సంఖ్యలో వచ్చి రాష్ట్ర సేవాలాల్ మహారాజ్ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు జటావత్ కిషన్ నాయక్, సీనియర్ నాయకులు లావడియా గోపాల్ నాయక్, లావడియా సీనియర్ నాయకులు రామ్ లాల్ నాయక్,నేనావత్ గోపాల్ నాయక్ స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు కార్యకర్తలు హాజరై నీలా భాయి వినలేని సేవలు చిరస్మరణీయమని అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు వచ్చి అంత్యక్రియలు కొనసాగించారు.

# కుత్బుల్లాపూర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరిచామని, చేసిన అభివృద్ధిని చూసే నన్ను మూడవ సారి భారీ మెజారిటీతో గెలిపించిన మీకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానని, రానున్న రోజుల్లో కూడా భూదేవి హిల్స్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, విఠల్, శశిధర్, జైహింద్, తిరుమల్ రెడ్డి, మల్లా చారి, తిరుపతి, దినేష్, సత్యనారాయణ, మెట్ల శ్రీను, ఎర్ర లక్ష్మయ్య, బ్రహ్మానంద చారి, మహంకాళి, వెంకటేష్, అజం, ప్రభాకర్, ఆంజనేయులు, నాగరాజు, ముంతాజ్, నవీన్, రాజు, సురేష్, మధు, సోమయ్య, తారా సింగ్, మహిళా నాయకురాలు త్రివేణి, మంజుల, పార్వతీ, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, భూదేవి హిల్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజిరెడ్డి ఆశయాల సాధనకు కృషి చేస్తా..

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- బండారి రాజిరెడ్డి సంతాప సభలో పలువురు నివాళులు



**కాప్రా, మే 13( నినాదం న్యూస్):** ప్రజా నాయకుడిగా ప్రజల ఆదరాభిమానాలు చురగొన్న మా పెద్దన్న బండారి రాజిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా తమ కుటుంబం ప్రజాక్షేత్రంలో ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సౌత్ కమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించిన బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఆయన విచ్చేసి మాట్లాడారు. మాస్ లీడర్ గా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ పేద ప్రజలకు బండారి రాజిరెడ్డి అండగా నిలిచారని గుర్తు చేశారు. కాప్రా మున్సిపల్ మొట్టమొదటి చైర్మన్గా, ఉప్పల్ నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యేగా, టిటిడి బోర్డు సభ్యునిగా బండారి రాజిరెడ్డి ప్రజా సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. ముక్కుసూటి తత్వంతో కల్మషం లేని నాయకుడిగా మా అన్న బండారి రాజిరెడ్డి పేరు సంపాదించుకున్నారని, ఆయన అడుగుజాడల్లోనే తాను తమ కుటుంబం నడుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండారి రాజిరెడ్డి మరో సోదరుడు బండారి నీలం రెడ్డి మాట్లాడుతూ... తమ కుటుంబంలో పెద్దాయన బండారి రాజిరెడ్డి తమకు ఆదర్శమని, ఆయన చూపిన ప్రజాసేవ తమ మార్గమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, సన్మార్గం వైపు నడిచేలా మా అన్న బండారి రాజిరెడ్డి తమకు నేర్పారని గుర్తు చేశారు. ఆయన నేర్పిన అడుగుజాడల్లోనే తాము నడుస్తున్నామని పేర్కొన్నారు. ఇక నియోజకవర్గంలో లక్షల మంది అభిమానాన్ని సంపాదించుకున్నాడంటే... అది బండారి రాజిరెడ్డి మంచితనమేనని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ... బండారి రాజిరెడ్డి చేసిన మంచి పనులను గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి బండారి రాజిరెడ్డి ఇచ్చే ప్రాధాన్యతను, ఆయనతో తమకు ఉన్న అనుబంధాలను గుర్తు చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పాల్గొని బండారి రాజిరెడ్డి మృతి నియోజకవర్గానికి తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉండి నికార్సైన కాంగ్రెస్ నాయకుడుగా ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. ముందుగా బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, నాయకులు కొత్త అంజిరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రహీం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ కుమార్ గౌడ్, మల్కారామాదేవి, సిపిఐ నాయకుడు వీఎస్ బోస్, దత్తు, జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్య, పలువురు నాయకులు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీరజవాన్ మురళీనాయక్‌కు ఘన నివాళి

- కొవ్వొత్తుల ప్రదర్శన - ర్యాలీ



**మహేశ్వరం మే 13 (నినాదం న్యూస్):** దేశ రక్షణకై వీర జవాన్ల పోరాటం మహోన్నతమైనది గిరిజన నాయకుడు ఆర్గనైజర్ హము నాయక్, ప్రొఫెసర్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం సంత్ సేవాలాల్ మహారాజ్ సంఘం ఆధ్వర్యంలో వీర జవాన్ మురళి నాయక్, జాటోత్ తాను నాయక స్టాచ్ వద్ద దేశం కోసం అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన మంద మల్లమ్మ తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన నాయకులు మాట్లాడుతూ, పాకిస్తాన్ భారత్ సరిహద్దుల్లో దేశం కోసం పోరాడి అమరులైన వీర జవాన్ మురళి నాయక్ మరియు అమర.... మురళి నాయక్ మరియు అమర జవాన్ల యొక్క సేవలు ఈ దేశం ఎప్పటికీ మరవదని వారి త్యాగం మహోన్నతమైనది అని పేర్కొన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ భారతదేశంపై అక్కసుతో కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఇప్పటికైనా తమ విధానాలను మార్చుకోవాలని భారతదేశం తలుచుకుంటే ఏమి జరుగుతుందో ఒకసారి ఆలోచించాలని సమస్యను అంతవరకు తీసుకురావద్దని పాకిస్తాన్ మరియు ఉగ్రవాదులకు హెచ్చరించారు. వీర జవాన్ మురళి నాయక్ దేశం కోసం ప్రాణాలు అర్పించాడని వారి త్యాగం మరియు అమరులైన వీర జవాన్ల త్యాగాల స్ఫూర్తితో ఈ దేశం శ్రేయస్సుకోసం మరింత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులకు భరోసా అధ్యక్షులు రామావత్ బన్సీల నాయక్, దాస్య నాయక్, ఆర్టీవో శంకర్ నాయక్, రవి నాయక్ హథి రామ్ నాయక్, ఇంద్రావత్ రవి నాయక్, నీల రవి నాయక్, కోర్ర జగన్ నాయక్, ఎస్. కృష్ణ నాయక్, గోపాల్ నాయక్, రవీందర్ నాయక్, వీ. జగన్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

## అమ్మ దయ ఉంటే అన్నీ సమకూరుతాయి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన నాభీశిలా (బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దయ ఉంటే అన్ని సమకూరుతాయని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. అనంతరం భూదేవి హిల్స్ లో నిర్వహించిన నాభీశిలా (బొడ్రాయి) ప్రతిష్టాపనలో బొడ్రాయికి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, విఠల్, శశిధర్, జైహింద్, తిరుమల్ రెడ్డి, మల్లా చారి, తిరుపతి, దినేష్, సత్యనారాయణ, మెట్ల శ్రీను, ఎర్ర లక్ష్మయ్య, బ్రహ్మానంద చారి, మహంకాళి, వెంకటేష్, అజం, ప్రభాకర్, ఆంజనేయులు, నాగరాజు, ముంతాజ్, నవీన్, రాజు, సురేష్, మధు, సోమయ్య, తారా సింగ్, మహిళా నాయకురాలు త్రివేణి, మంజుల, పార్వతీ, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, భూదేవి హిల్స్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


## కొలను హనుమంత రెడ్డిచే సమస్య పరిష్కారం



**కుత్బుల్లాపూర్ మే 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ ప్రాగటూల్స్ వారు 32సంలు గా అక్కడ 119 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు. ప్రస్తుతం అక్కడ బల్క్ వాటర్ కనెక్షన్ ప్రస్తుత నివాసితులకు ఇబ్బంది కలిగిస్తుంది. వేరు వేరు కనెక్షన్ కొరకు స్థానిక నివాసితుల ఇబ్బందులను మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు కొలను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్, ప్రసాదా రావు , రామ్ బాబు, వి . సుదర్శన్ రెడ్డి, బల్ రెడ్డి, ఎల్ . సుదర్శన్ గౌడ్, పరమేశ్వర్ రావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిన అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేయిస్తా..

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి కాలనీలో మిగిలిపోయి ఉన్న సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుభాష్ నగర్ డివిజన్ లోని అన్నీ కాలనీలలో అభివృద్ధి పనులను దాదాపు పూర్తిచేశామని, ఇంకా ఏమైనా మిగిలిపోయి ఉంటే ప్రణాళికలు రూపొందింపచేసి త్వరలోనే పూర్తి చేయిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కుమ్మరి చందు, భీమ్ రాజ్, మస్తాన్, గిరి, మున్నా, మహేష్, రవి, రమేష్ పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

- రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** అందరికీ అందుబాటులో ఉండే విధంగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఉండాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ పోస్ట్ మాస్టర్ వెంకటేష్ గౌడ్ ని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మంగళవారం చందానగర్ పరిసర ప్రాంతాలలో ఉంటున్న సీనియర్ సిటిజన్స్, మహిళల అభ్యర్థన మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్, టిపిసి సభ్యులు బుచ్చిరెడ్డి పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను తీర్చాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ చందానగర్ లో ఉంటున్నటువంటి పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎన్నో సంవత్సరాలుగా సరైన వసతులు లేక స్థానిక ప్రజలు, సీనియర్ సిటిజన్స్ అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా పార్కింగ్ సమస్య, అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆయన ద్వారా సంబంధిత అధికారులకు కార్యాలయ మార్పుకు సంబంధించిన విషయంపై చర్చించి పై అధికారులకు లెటర్ ద్వారా ఆదేశాలు జారీ చేపించామని తెలిపారు. ఈ కార్యాలన్నీ వెంటనే ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రాంతానికి లేదా ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ పై అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్ కు మార్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, కృష్ణమూర్తి, శేఖర్ ముదిరాజ్, శంకర్ రెడ్డి, పృధ్వి గౌడ్, కృష్ణ కాంత్, మూర్తి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కంపెనీల్లో ఆకస్మిక తనిఖీలు

- అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు
- వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రకళ



**మేడ్చల్ మల్కాజిగిరి, మే13,(నినాదం న్యూస్):** వ్యవసాయ శాఖ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో గండి మైసమ్మ దుండిగల్, కుత్బుల్లాపూర్ బాలానగర్ మండలం లో గల వివిధ విత్తన కంపెనీ లను తనిఖీ చేయడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ ఆధ్వర్యంలో ఎం శివకుమార్ విత్తన ధ్రువీకరణ అధికారి హైదరాబాద్ వారు మండల వ్యవసాయ అధికారి యాదగిరి బాలనగర్ మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్ లు కొంపల్లి లోని నూజివీడు సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కుత్బుల్లాపూర్ మండలంలోని తెలంగాణ స్టేట్ సీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విత్తన కంపెనీలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి విత్తన కంపెనీ వారు నాణ్యమైన విత్తనము తయారు చేయాలని స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డులు విత్తన నిల్వలను పరిశీలించడం జరిగింది. ఎవరైనా కంపెనీవారు అనుమతి లేని విత్తనాలు గాని నాణ్యతలేని విత్తనాలు గాని సరఫరా చేస్తే విత్తన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము అని మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు.

## గిరిజన గురుకులాల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలు



**కొడంగల్, మే 13 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో 2025-26 సంవత్సరానికి ఎంపిసీ, బిపిసి గ్రూపుల లలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు రంగారెడ్డి జిల్లా రాష్ట్ర గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల/కళాశాల సమన్వయ అధికారి కే.నాగార్జున రావు, కొడంగల్ ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసులు, తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన బాలురు ఈనెల 15న హైదరాబాద్ లోని హయత్ నగర్ లో కౌన్సెలింగ్ కు హాజరుకావాలని సూచించారు. కౌన్సెలింగ్ కు వెళ్ళే విద్యార్థులు టిసి, మెమో, కండక్టు సర్టిఫికెట్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్, మూడు కలర్ ఫోటోలు, స్పోర్ట్స్, అర్ఫాన్, పిహెచ్ సి ధృవీకరణ పత్రాలు తీసుకెళ్ళాలని సూచించారు. మరిన్నీ వివరాలకు 8333925370 ఫోన్ నంబర్ ను సంప్రదించాలన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, మే 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# త్వరలో హోంగార్డుల బదిలీలు చేపడతాం



- **హోంగార్డుల బదిలీల కై దర్బార్ నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్, మే 13(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016లో కొత్త జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఆ సమయం లో తాత్కాలిక ప్రాతిపదికన కొత్త జిల్లాలకు కేటాయించబడిన హెూంగార్డుల సంఖ్య ఆధారంగా బదిలీలు జరిగాయి. అప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఏడాది కాలపరిమితి ప్రాతిపదికన అన్ని జిల్లాల్లో బదిలీలు జరుగుతున్నాయి. కరీంనగర్ నుండి కొత్తగా ఏర్పడిన జిల్లాలకు బదిలీపై వెళ్లిన హెూంగార్డులకు గత 9 సంవత్సరాలుగా బదిలీలు జరగలేదని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. వారి అభ్యర్థన మేరకు త్వరలో బదిలీలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. బదిలీలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఇందుకోసం పోలీస్ కమిషనర్ అధ్యక్షతన ఇద్దరు ఏసీపీలు, ఏవో మరియు ఒక రిజర్వ్ ఇన్స్పెక్టర్‌తో కూడిన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కరీంనగర్‌కు 300 మంది హెూంగార్డుల సంఖ్య కేటాయించబడిందని ఆయన తెలిపారు. జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, హన్మకొండ, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు బదిలీలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా బదిలీలు నిర్వహిస్తామని గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏటా హెూంగార్డుల బదిలీలు చేపట్టాల్సి ఉండగా, గత కొంతకాలంగా అవి నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో గతంలో బదిలీ పై వెళ్లిన వారి అభ్యర్థన మేరకు బదిలీలు జరగనున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ముని రామయ్య, ఏసిపిలు మాధవి, శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ , సురేష్ లతో పాటు హెూమ్ గార్డులు పాల్గొన్నారు.

# ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు వినతి



**జమ్మికుంట, మే 13 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూర్ లో గల 15 వ వార్డులో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని మంగళవారం జమ్మికుంట కమీషనర్ ఎండి ఆయాజ్ కు 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాతకాల ప్రవీణ్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాతకాల ప్రవీణ్ మాట్లాడుతూ 15వ వార్డులో అతి ముఖ్యమైన సమస్యగా మారినటువంటి రోడ్డుకీ ఇరువైపులా లైటింగ్స్ ఉన్నప్పటికీ ఆ లైటింగ్ సరిపోవటం లేదని 4 దారులను కలిపే చౌరస్తా ఎస్సీ కాలనీ బీసీ కాలనీలో పెద్ద ఐమాక్స్ లైటింగ్ లేక వార్డు ప్రజలు రాత్రి వేళల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. రాత్రి సమయంలో వ్యవసాయ పనులు చేసుకుని వచ్చే గ్రామస్తులకు, వల్బపూర్ నుండి కేశవపురం మీదగా జమ్మికుంటకీ వచ్చే వాహనదారులకు కళాశాలల నుండి వచ్చే విద్యార్థులకు లైటింగ్ సమస్యగా ఏర్పడడం జరుగుతుందని తెలిపారు. ఐమాక్స్ లైటింగ్ ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించాలని 15వ వార్డ్ కేశవపురం ప్రజల తరపున జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ కి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సజ్జు, సురేష్, రమేష్, నవీన్, రాజకుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో భక్తుల సందడి



**మల్యాల, మే 13( నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం పరిధి పరిసర ప్రాంతాలు మంగళవారం భక్తులతో సందడి నెలకొంది సోమవారం రాత్రి మొదలుకొని వివిధ ప్రాంతాల నుండి ఆంజనేయస్వామి దీక్షపరులు అలాగే భక్తులు కొండపైకి చేరుకొని కోనేరులో స్నానమాచరించి క్యూ లైన్ ద్వారా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# పీసీసీ అధ్యక్షులు కుల రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

- **జమ్మికుంట మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్**



**జమ్మికుంట, మే13 (నినాదం న్యూస్) :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్ లో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ గురించి మాట్లా డుతూ ఈటల రాజేందర్ రెడ్డి కులానికి చెందిన వాడివా లేదా ముది రాజు కులానికి చెందిన వాడివా అని మాట్లాడడం సిగ్గుమా లిన చర్య అని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ అన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడితే, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒక బీసీ అయి ఉండి కూడా ముదిరాజ్ బిడ్డ అయిన ఈటల రాజేందర్ గురించి మాట్లాడడం సిగ్గుమాలిన చర్యగా వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పరుష పదజాలంతో ఈటల రాజేందర్ ని విమర్శించి నప్పుడు పిసిసి అధ్యక్షులు జగ్గారెడ్డి ని మందలించడం మానేసి ప్రజా నాయ కుడు ఈటల రాజేందర్ కులం పై విమర్శ చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. తెలంగాణ సభ్య సమాజం తలదించుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా పక్షపాతి నాయకు డైన ఈటెల రాజేం దర్ పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు విమ ర్శలు చేయడం దొంగే దొంగ అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. బీసీ, ముదిరాజ్ కులానికి చెందిన ఈటెల రాజేందర్ కులం గురించి మాట్లాడ డం పిసిసి అధ్యక్షులకు తగదని వారి సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు ఈటల రాజేందర్ తెలంగాణ కోసం ఆనాడు కొట్లాడితేనే ఈనా డు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని, పిసిసి ప్రెసిడెంట్ గా మహేష్ కుమార్ అయ్యాడని గుర్తు చేశారు. ఈటెల రాజేందర్ ప్రజా సమస్యల పైన మాట్లా డితే కాంగ్రెస్ నాయకులు కులం గురించి మాట్లాడడం తెలంగాణలోని బహుజన జాతిని అవ మాన పరిచినట్టుగా మాట్లాడడం తగదని వారు గుర్తు చేశారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పక గుణపాఠం చెప్తారని సందర్భంగా వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గుర్తు చేశారు.

# చెత్త కుండీలో మానవత్వం ఊపిరి పోసె ఊయల



**జమ్మికుంట, మే 13 (నినాదం న్యూస్) :** చెత్త కుండీలలో వేసే చిన్నారులను మానవత్వం ఊపిరి పోసే ఊయలలో వేయాలని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు , సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి కలిసి ఊయల (క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్) పథకాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చందు సంక్షేమ అధికారిని సరస్వతి మాట్లాడుతూ అనాధ శిశువులకు ప్రభుత్వం అభయమిస్తుందని, పసి పిల్లల ప్రాణాలకు భరోసా కనిపిస్తుందన్నారు. పురిటి బిడ్డలను ముళ్ళ పొదలు చెత్తకుండీల పాలు చేసేవారు కాస్త మానవత్వంతో ఆలోచించి ఊయల పథకాన్ని వినియోగించుకోవాలని పసిబిడ్డలను పడేయకుండా ఊయలలో వేస్తే ప్రభుత్వమే వారిని బాధ్యతగా పెంచుతుందని పేర్కొన్నారు. పిల్లలను నేరుగా నిర్వాహకులకు అప్పగించాలనుకునే వారు 94908 81098 నంబర్ ను సంప్రదించాలని, ఊయల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలు లేని తల్లిదండ్రులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నట్లయితే వారికి రిజిస్ట్రేషన్ పద్ధతిలో పిల్లలను దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుగుణ ,డి డబ్ల్యూ డి ఓ జిల్లా అధికారి,పంజాల ప్రతాప్ గౌడ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

- **హుండీ తోపాటు అమ్మవారి నగలు చోరీ చేసిన దుండగులు**
- **మడిపల్లి గ్రామంలో ఘటన**



**జమ్మికుంట, మే 13 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అర్ధరాత్రి దుండగులు చోరీ కి పాల్పడ్డ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని మడిపల్లి గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో సోమవారం అర్ధరాత్రి దుండగులు చొరబడి అమ్మవారిపై ఉన్న దాదాపు తులం నర బంగారం తో పాటు ఐదు తులాల వెండి చోరీ చేసినట్లు గీత కార్మికులు వెల్లడించారు. అదేవిధంగా ఆలయం ఆవరణంలో ఉన్న హుండీ పగలగొట్టి అందులో నుండి దాదాపు 8 వేల రూపాయల నగదును అపహరించుకొని వెళ్లినట్లు వారు తెలిపారు. గతంలో ఇదే దేవాలయంలో మూడుసార్లు దొంగతనం జరిగిందని ఈ విషయం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ వారిని పట్టుకోవడంలో విఫలమయ్యారని తిరిగి మళ్లీ అదే దేవాలయంలో ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని గౌడ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయంలో చోరీ జరిగిన విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు వల్లాల రాజభాస్కర్, పల్లెర్ల కొమరయ్య తెలిపారు.

# అనాధ పిల్లల సమక్షంలో బీజేపీ నేత జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, మే 13 (నినాదం న్యూస్) :** బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదిన ఉత్సవాలను జమ్మికుంట పట్టణ బిజెపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో (బొమ్మల గుడి) బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పేదలకు భోజన వితరణ చేయడం జరిగింది. అనంతరం పట్టణ బిజెపి కార్యకర్తలు కొత్తపల్లి లోని స్పందన అనాధా ఆశ్రమం లో అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జీడి మల్లేష్ మాట్లాడుతూ సంపత్ రావు గారు చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ గా, దేశభక్తి, దైవభక్తి అలవర్చుకున్నాడ ని తెలిపారు. చదువుకునే రోజుల్లో ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసి, అనంతరం బిజెపి పార్టీలో చేరి బిజెవైమ్ జమ్మికుంట మండల అధ్యక్షులుగా, బిజెపి మండల అధ్యక్షులుగా 8 సంవత్సరాలు పనిచేసాడని, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా మరియు జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడని , పార్టీ చెప్పిన పనిని బాధ్యతగా, క్రమశిక్షణతో నిర్వహించే వ్యక్తి సంపత్ రావు అని జీడి మల్లేష్ కొనియాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా వుండే నాయకుడు సంపత్ రావు అని,అతను ఎంతో మంది కార్యకర్తలకు స్ఫూర్తి అని కితాబిచ్చాడు. రాబోయే రోజుల్లో సంపత్ రావు ఆయురారోగ్యాలతో ఉండి, కార్యకర్తలకు మరింత సేవ చేసే విధంగా భగవంతుడు అండగా ఉండాలని మల్లేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీడి మలేష్, పల్లపు రవి, కొమ్ము అశోక్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటుకల సర్పపా, తూడి రవిచంద్ర రెడ్డి, మేక సుధాకర్ రెడ్డి, బచ్చు శివ కుమార్, పత్తి జనార్దన్ రెడ్డి, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుప రాణి, కొండ్లె నాగేష్, ముకుంద సుధాకర్, ఎర్ర వెంకటేష్, పోడేటి అనిల్, యం సాని సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# సీబీఎస్‌సీ పది ఫలితాల్లో పారమిత విద్యార్థుల ప్రతిభ

- **ఫలితాల్లో 62 మంది విద్యార్థులు 90 శాతం పైన మార్కులు**
- **100 శాతం ఉత్తీర్ణత 160 విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు**
- **డా.ప్రసాద రావు పారమిత విద్యాసంస్థల చైర్మన్**



**కరీంనగర్, మే 13(నినాదం న్యూస్) :** సెంట్రల్ బోర్డు సి.బి.ఎస్.సి. విడుదల చేసిన పదవ తరగతి సిబిఎస్సి వార్షిక ఫలితాల్లో స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల, పారమిత వరల్డ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు . ఈ ఫలితాలలో 500 మార్కులకు 488 మార్కులతో ఆకుల శ్రీరామ చంద్ర ,487 మార్కులతో రూపనిగమ, మనోజ్ఞ ,481 మార్కులతో స్ఫూర్తి, 480 మార్కులతో బి.వర్షిణి అత్యధిక మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో 62 మంది విద్యార్థులు 90 శాతం పైన మార్కులు సాధించగా 80 నుండి 100 శాతం సాధించిన విద్యార్థులు 160 మంది. 100శాతం ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ప్రత్యేకించి గణిత, సామాన్య శాస్త్రతో కలిపి అత్యధిక విద్యార్థులు అత్యుత్తమ శాతాలలో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఏం.శ్రీకర్, పి.గోపికృష్ణ తెలిపారు. పారమిత విద్యాసం స్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ పద్ధతిలో ఎక్కడా కూడా అధిక మార్కులు సాధించ డానికి విద్యార్థులను బట్టి విధానానికి ప్రోత్సహించడం జరగదు. అత్యధిక విద్యార్థులు అత్యుత్తమ శాతాలతో ప్రతిభ కనబర్చిన విద్యా ర్థులను పారమిత పాఠశాలల అధినేత డా ఇ. ప్రసాద రావు ప్రత్యేకం గా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, ప్రాచీ, వినోదరావు, వియు ఎం. ప్రసాద్, టిఎస్వి. రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు ఎం .శ్రీకర్, గోపికృష్ణ సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, నాగరాజు ఉపాధ్యా యలు పాల్గొన్నారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందిచిన తల్లి తండ్రులకు చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాద రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అపర భద్రాద్రిలో ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు

**జమ్మికుంట, మే 13 (నినాదం న్యూస్) :** బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శేషం వంశీధర చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి సంపత్ రావు ను ఆశీర్వదించారు. అనంతరం సంపత్ రావు మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా సీతారామచంద్ర స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ రావు తో పాటు జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండలం మాజీ బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,తడిగొప్పుల రమేష్,మట్ట పవన్ రెడ్డి,కమ్మగోని అజయ్,పుట్ట శ్రీధర్,మామిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు



# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటెల దిష్టిబొమ్మ దహనం



**జమ్మికుంట, మే 13 (నినాదం న్యూస్) :** హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ రెడ్డి తెలంగాణ వచ్చిన తొలి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వారు నిర్వహించిన బాధ్యతల వల్ల నేడు అనుభవిస్తున్న తెలంగాణ ప్రజల గోస వారికే చెందుతుందని వారు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పై యుద్ధం చేస్తానని చెప్పి ఆలయ భూములను ఆక్రమించిన కేసులో ఎక్కడ జైల్లోకి వెళ్లాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీ లో చేరిన ఈటల రాజేందర్ రాష్ట్ర సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని వారు ఖండించారు. ప్రజలు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ ని అధికారంలో కూర్చోబెట్టారని ఇచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సరైన రీతిలో వినియోగించుకుంటూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అలాంటి ముఖ్యమంత్రిని పట్టుకొని ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఇంకొకసారి ఇలాంటి అవాకులు చవాకులు పేలితే రోడ్లమీద తిరగనియం అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ యూత్ మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లురి విష్ణు వర్ధన్, సంపంగి అరుణ్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గోస్కుల మధుకర్ బన్నీ, సంపత్, ఏనుగుల బన్నీ, కృష్ణంరాజు, సాయి, అజయ్, ప్రదీప్, జాన్సన్, సాయి, హర్ష,శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.


# సీపీ చేతుల మీదుగా కార్పస్ ఫండ్ అందజేత



**కరీంనగర్, మే 13(నినాదం న్యూస్) :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి కుటుంబానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మంగళవారం కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు. రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి కరీంనగర్ కమిషనరేట్‌లోని ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ గత డిసెంబర్ నెలలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, రాజిరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్పస్ ఫండ్ ద్వారా మంజూరైన ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబానికి కొంతైనా ఊరట కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, బి సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. మృతి చెందిన రాజిరెడ్డి భార్య వజ్రమ్మకు కమిషనర్ స్వయంగా చెక్కును అందజేశారు. ఈ విషాద సమయంలో పోలీస్ శాఖ తమకు అండగా నిలవడం పట్ల వజ్రమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

# లా కాలేజీకి బార్ కౌన్సిల్ ఆమోదం

- **ఈ విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు షురూ**
- **ఫలించిన కేంద్ర మంత్రి సంజయ్ కృషి**
- **గతంలో న్యాయశాఖ మంత్రిని కలిసిన బండి సంజయ్**



**కరీంనగర్, మే 13(నినాదం న్యూస్) :** కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యా లయం పరిధిలో లా కాలేజీ న్యాయ కళాశాల మంజూరు కోసం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన క్రుషి ఫలించింది. లా కళాశాల అనుమతికి లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. 120 మంది విద్యార్థులతోరెండు సెక్షన్లు ఎల్ఎల్ బి కోర్సు ప్రారంభం కానుంది. శాతవాహన వర్సిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ, వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ గతంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని బండి సంజయ్ న్యూఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ కార్యాలయానికి వెళ్లారు. సంబంధిత శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీని మంజూరు చేయడంతోపాటు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. మొత్తం 120 మందితో (రెండు సెక్షన్లతో కలిపి) లా కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంపై వర్చువల్ గా శాతవాహన వర్సిటీని వర్చువల్ గా తనఖీ చేయడంతోపాటు వివరణలతో కూడిన నివేదిక కోరిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా బండి సంజయ్ గుర్తు చేశారు. బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వివరణాత్మక నివేదికను పంపినట్లు తెలిపారు. బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించిన అర్జున్ మేఘ్వాల్ అతి త్వరలోనే శాతవాహన వర్సిటీకి అనుబంధంగా తొందరలో లా కాలేజీకి అనుమతి ఇవ్వడంతోపాటు వచ్చే విద్యా సంవత్సరం 2005-26 హామీ ఇచ్చారు. న్యాయశాఖ మంత్రి ఇచ్చిన మాట ప్రకారం లా కాలేజీ అనుమతికి ఆమోదం తెలపడంతో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండే ఎల్ ఎల్ బీ కోర్సును ప్రారంభానికి అనుమతి ఇవ్వడం గమనార్హం. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ తోపాటు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**- వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో ఘటన**



**జమ్మికుంట, మే13 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం లోని ఘన్ముక్ల గ్రామంలో మంగళ వారం తెల్లవారు ఝాముున విషా ద ఘటన చోటు చేసు కుంది. అప్పుల భారం తట్టుకోలేక కథ్నూ రి సారేందర్ రెడ్డి అనే రైతు పురుగు మందు సేవించి ఆత్మ హత్య చేసుకున్నట్లు వీణవంక పోలీసులు తెలిపారు. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం ఉదయం 4 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందని. తీవ్ర ఆర్థిక ఒత్తిడితో మనోవే దనకు లోనైన సారేందర్ రెడ్డి తన ఇంట్లో పురుగుమందు తాగినట్లు సమాచా రం. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించిన, ప్రాణాలు కాపాడలేక పోయారని సాయంత్రం 4 గంటల సమయంలో ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు వారు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వీణవంక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిందని ఎస్‌హెచ్ఓ తెలిపారు.

# గుమ్మడికాయలో ఇంతుందా..?

**బెనిఫిట్స్ తెలిస్తే అస్సలు వదలరు!**



గుమ్మడికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వివిధ రకాల సమస్యలను సులువుగా తొలగిస్తుంది. గుమ్మడికాయలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వలన జీర్ణశక్తి పెరుగుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. గుమ్మడికాయలో కేలరీలు తక్కువగా, ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వలన శరీర బరువు నియంత్రణలో ఉంటుంది.

గుమ్మడికాయను తరచూ డైట్‌లో చేర్చుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుమ్మడికాయలో విటమిన్లు ఎ,సి, ఈ, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. గుమ్మడికాయలో విటమిన్ ఎ కంటెంట్ అధికంగా ఉంటుంది. దీని వలన కంటి ఆరోగ్యం మెరుగవుతుంది, వయస్సు సంబంధిత కంటి సమస్యలు తగ్గుతాయి.

యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్లు గుమ్మడికాయలో అధికంగా ఉంటాయి. దీని వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫైబర్, పొటాషియం మరియు విటమిన్ సి కంటెంట్ గుమ్మడికాయలో అధికంగా ఉంటుంది. దీని వలన గుండె పనితీరు మెరుగవుతుంది, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

గుమ్మడికాయలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటీన్ ఎక్కువగా ఉంటాయి. గుమ్మడికాయ తినడం వల్ల కణాల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుమ్మడికాయను తినడం వల్ల సెరోటోనిన్, మెలటోనిన్ ఉత్పత్తి అవుతాయి. ఇవి నిద్ర నాణ్యతను పెంచుతాయి. గుమ్మడికాయ తింటే నిద్రలేమి ఉండదు.

గుమ్మడికాయలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సాయపడతాయి. గుమ్మడికాయలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచడంలో సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్స్ నుంచి దూరంగా ఉంచుతుంది. గుమ్మడికాయ తింటే చర్మం ముడతలు తగ్గుతాయి.

# భోజనం తర్వాత రోజు రెండు యాలకులు తింటే..

**శరీరంలో కలిగే అద్భుత మార్పులు ఇవే!**



యాలకులలో ఉన్నటువంటి ఆల్కలైన్ ప్రభావం వలన ఎసిడిటీ తగ్గుతుంది, ఛాతిలో నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు, యాలకులలో పుష్కలంగా ఉంటాయి.దీని వలన కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి,గుండె పనితీరు మెరుగవుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

యాలకులను రెగ్యులర్‌గా తీసుకోవడం వలన కేలరీలు కరిగిపోతాయి, జీర్ణశక్తి పెరుగుతుంది. శరీర బరువు నియంత్రణలో ఉంచడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు యాలకులలో సమృద్ధిగా ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి.

భోజనం తర్వాత యాలకులు నమలడం వలన నరాలకు మంచి విశ్రాంతి లభిస్తుంది, ఒత్తిడి తగ్గుతుంది. దీని వల మంచి నిద్ర కలుగుతుంది. యాలకులలోని యాంటీమైక్రోబాక్టీరియల్ గుణాల వలన ఓరల్ బాక్టిరీయాతో పోరాడే శక్తి లభిస్తుంది, దీని వలన తాజా శ్వాస లభిస్తుంది. యాలకులు తినడం వల్ల మూడ్ మెరుగుపడుతుంది.

యాలకులు శరీర జీవక్రియలను నెమ్మదిగా పెంచుతాయి. రోజు రెండు యాలకులు తినడం వలన జీర్ణ ఎంజైముల ఉత్పత్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో ఉండే థర్మోజెనిక్ గుణాలు శరీరంలో క్యాలరీలను సమర్థంగా కరిగించేస్తాయి. రాత్రివేళ యాలకులు తింటే బరువు తగ్గడానికి దోహదపడతాయి.

యాలకులు చర్మం, జుట్టు విషయంలోనూ మేలుచేస్తాయి. వీటిలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. దీంతో చర్మం మెరిసేలా కాంతివంతంగా తయారవుతుంది. యాంటి బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలపై పోరాడతాయి. యాలకుల్లో ఉండే పోషకాలు జుట్టును బలంగా చేస్తాయి. చుండ్రును నివారిస్తాయి.



# హైదరాబాద్ టూ వరంగల్...

- ఓరుగల్లు కోటకు అందాల భామలు
- నేడు ప్రపంచ సుందరీమణుల రాక
- వరంగల్...ములుగు జిల్లాల్లో పర్యటనలు
- పర్యాటక ప్రాంతాలు... ఆలయాల సందర్శన
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

హైదరాబాద్ నగరంలో జరుగనున్న మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే ప్రపంచ సుందరీమణులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. సంస్కృతి సంప్రదాయాలు... చరిత్రకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే ఓరుగల్లు కోట, అద్భుతమైన ఆలయాలు, అలరించే రాజస కట్టడాలను అందాల భామలు తిలకించనున్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి నేరుగా వరంగల్, ములుగు జిల్లాలకు చేరుకుని అక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. ప్రపంచ అందగత్తెల పర్యటన నేపథ్యంలో రెండు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాటు పూర్తి చేశారు. ఈ మేరకు 35మంది గల అందాల బామల బృందం ఓరుగల్లు కోటను సందర్శిస్తుండగా మరో 22మంది అందగత్తెల బృందం ములుగు జిల్లాలోనే రామప్పను సందర్శించనున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా వరంగల్ జిల్లాకు ప్రపంచ సుందరీమణులు వస్తున్నారనే ప్రచారంతో రెండు జిల్లాల ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

– జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ ములుగు ప్రతినిధి (నినాదం)





**వెయ్యేండ్ల చరిత్ర కల్గిన ఆలయాలు...**

వరంగల్ కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరానికి రమణీయ శిల్ప సౌందర్యమే ఒక ప్రత్యేకత అని చెప్పచ్చు. అద్భుతమై ఆలయాలు..అలరించే రాజస కట్టడాలు వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయం...ఇలా ఒకటి కాదు రెండూ కాదూ వేయి స్తంభాలతో కొలువైన కోవెల నగరం ఇది. వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్య కాలంలో ఒక ఐతిహాసిక దుర్గం .. కాకతీయులు అద్భుతంగా నిర్మించారు. వరంగల్ కోటలోని కీర్తి తోరణాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నంగా ఎంచుకుంది.. తద్వారా తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రపంచ వ్యాప్తంగా చాటుతోంది.. దీంతోపాటు రామప్ప ఆలయం కాకతీయ రాజవంశం ఆధ్వర్యంలో 13వ శతాబ్దంలో అద్భుతంగా నిర్మించారు.

**నేడు ప్రపంచ సుందరీమణుల రాక...**

హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీల్లో పాల్గొనే ప్రపంచ సుందరీమణులు బుధవారం వరంగల్? జిల్లా పర్యటన చేపట్టనున్నారు. అరుదైన ప్రత్యేకత...అనేక ప్రఖ్యాతులు సాధించిన ఆలయాలు.. పర్యాటకంగా పేరుగాంచిన ఓరుగల్లు ప్రాంతాలను తనివీ తీరా పరిశీంచేందుకు ప్రపంచ సుందరీమణులు వస్తున్నారు. బుధవారం తొలుత 35 మందితో కూడిన అందాల భామల బృందం వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని, వరంగల్ కోటలో కాకతీయుల కీర్తి తోరణంతో పాటు శిల్పసంపదను పరిశీలిస్తుంది. అలాగే మరో 22 మంది అందగత్తెలతో కూడిన మరో బృందం హైదరాబాద్ నుంచి నేరుగా ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి చేరుకుని. అక్కడి శిల్ప సౌందర్యాన్ని పరిశీలిస్తారు. పేరిణి నృత్య ప్రదర్శనను తిలకిసారు. రాత్రి హరిత హోటల్?లో డిన్నర్ పూర్తి చేసుకుని హైదరాబాద్?కు తిరుగు ప్రయాణమవుతారు.

**పకడ్బందీ ఏర్పాట్లలో ఆయా జిల్లాల కలెక్టర్లు...**

అందాల భామల పర్యటనకు రెండు జిల్లాల కలెక్టర్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. వారికి ఎక్కడా ఎలాంటి ఇబ్బందిరాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోలీస్? శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు. ప్రభుత్వం ప్రపంచ సుందరీముణుల పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. మిస్? వరల్డ్? పోటీల నేపథ్యంలో ప్రతి అంశంలోనూ తెలంగాణ ఖ్యాతి ప్రతిబింబించేలా అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ జరూర్? ఆనా అనే థీమ్?తో ప్రభుత్వం అందాల భామలు ప్రాచీన ఆలయాలు.. పర్యాటక ప్రాంతాల అందాలు తిలకించేలా ప్రణాళిక రచించింది. తద్వారా వరంగల్? ఖ్యాతి ప్రపంచానికి పరిచయం చేయనున్నారు.



**రామప్ప ఆలయం విశిష్టత..**

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం పలంపేట గ్రామంలో రామప్ప ఆలయం ఉంది. ఈ ఆలయం కాకతీయ రాజవంశం ఆధ్వర్యంలో 13వ శతాబ్దంలో నిర్మించారు. ఈ ఆలయాన్ని కాకతీయ రాజు గణపతి దేవుని సైన్యాధ్యక్షుడైన రేచర్ల రుద్రుడు నిర్మించారు. శిల్పి రామప్ప పేరు మీదుగా ఈ ఆలయాన్ని పిలుస్తారు. ఇది ఒక అరుదైన ప్రత్యేకత. రామప్ప ఆలయం కాకతీయ శైలిలో నిర్మించారు. ఇది ఎత్తైన నక్షత్ర ఆకారపు పీఠంపై తూర్పు దిశాభిముఖంగా నిర్మితమై ఉంది. జులై 25, 2021న, రామప్ప ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు పొందింది. ఈ గుర్తింపు కోసం 255 కట్టడాలు పోటీపడగా, 17 దేశాల ప్రతినిధులు రామప్పకు అనుకూలంగా ఓటు వేశారు. యునెస్కో వారసత్వ హోదా సాధించింది. ఆలయం కాకతీయ శిల్పకళా వైభవానికి చిహ్నంగా నిలుస్తుంది. ఇంతటి అద్భుతమైన ఆలయాలు, పర్యాటక ప్రాంతాల అందాలను తిలకించేందుకు ప్రపంచ అందాల భామలు తరలిరావడం చరిత్రలో కొత్త అధ్యాయనానికి నాంది పలుకుతోంది.

**చారిత్రాత్మక ఆలయం.. వేయి స్తంభాల గుడి..**

వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి, రుద్రేశ్వర స్వామి ఆలయం అని కూడా పిలువబడే ఈ చారిత్రాత్మక హిందూ దేవాలయం. తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండలో ఉంది. ఈ ఆలయం కాకతీయ వంశ రాజుల కళా నైపుణ్యానికి, శిల్పకళా చాతుర్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చేర్చబడింది ఈ ఆలయం. ప్రధాన ఆలయంతో కలిపి సుమారు వేయి స్తంభాలతో నిర్మించడంతో దీనికి వేయి స్తంభాల గుడి అనే పేరు వచ్చింది. 2005%-%2006లో భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ మంటపం కొన్ని స్తంభాల పునర్నిర్మాణం జరిగింది. 2024లో 17 సంవత్సరాల తర్వాత కళ్యాణ మంటపం సందర్శకుల కోసం తిరిగి తెరిచారు. వేయి స్తంభాల గుడి కాకతీయ సామ్రాజ్య కళా వైభవానికి, శిల్పకళా నైపుణ్యానికి, ఇంజినీరింగ్ చాతుర్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది.

**రెండు జిల్లాల్లో నెలకొన్న ఆసక్తి...**


ప్రపంచ సుందరీమణుల పర్యటన నేపథ్యంలో వరంగల్, ములుగు జిల్లాల్లో ఆసక్తి నెలకొంది. రామప్ప కీర్తి యూనెస్కో గుర్తింపుతో మారుమ్రోగగా, ప్రస్తుతం ప్రపంచ అందాల బామల పర్యటనతో ఓరుగల్లు కోట కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటనున్నాయి. రెండు జిల్లాల పరిధిలోని పర్యాటక ప్రాంతాలు, ఆలయాలు, ఇతరత్రా ప్రాంతాలను ప్రపంచ సుందరీమణులు తిలకించనున్నారు. ఈ క్రమంలో రెండు జిల్లాల ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ప్రపంచ సుందరీమణులను కేవలం టీవిల్లో మాత్రమే చూసే ప్రజలకు నేరుగా చూసే అవకాశం రావడంతో వారి పర్యటన కోసం ఎదురుచూస్తున్నారు.

**రామప్ప సందర్శనకు సర్వం సిద్ధం చేశాం... కలెక్టర్ దివాకర టీఎస్**

72వ మిస్ వరల్డ్ -2025 పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి హైదరాబాద్ వచ్చిన సుందరిమణులు ఈనెల 14న సాయంత్రం 4:30 కి ములుగు జిల్లా రామప్ప చారిత్రాత్మక ఆలయాన్నిసందర్శించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఈ నెల 14న దాదాపు 35 మంది సుందరిమణులు హైదరాబాద్ నుండి బయలుదేరి ములుగులోని హరిత హొటల్కు చేరుకుంటారని అక్కడి నుండి సాంప్రదాయ వస్త్రాల్లో రామప్ప దేవాలయాన్ని సందర్శించిన అనంతరం దేవాలయ ప్రాంగణంలోని సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చారిత్రాత్మక రామప్ప సంస్కృతిని వివరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ జరూర్ ఆనా.. పేరుతో నిర్వహిస్తున్న ఈ సందర్శనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు చేశామని అన్నారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన నేపథ్యంలో రామప్ప ఆలయానికి సందర్శకుల అనుమతి లేదని అన్నారు. భక్తులు ప్రజలు సహకరించాలని కోరారు.

నినాదం మార్కెట్

# మళ్లీ నష్టాల్లోకి జారిన స్టాక్ మార్కెట్లు.. 1200 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్





సూచీలు సోమవారం భారీ లాభాలను ఆర్జించాయి. అయితే గరిష్టాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో మంగళవారం సూచీలు నష్టాలను మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ ఏకంగా 1200 పాయింట్లకు పైగా కోల్పోయింది. నిఫ్టీ కూడా అదే బాటలో నడిచింది

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గత వారం స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూసిన స్టాక్‌మార్కెట్లకు కాల్పుల విరమణ ఒప్పందం మంచి జోష్‌ను ఇచ్చింది. సూచీలు సోమవారం భారీ లాభాలను ఆర్జించాయి. అయితే గరిష్టాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో మంగళవారం సూచీలు నష్టాలను మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ ఏకంగా 1200 పాయింట్లకు పైగా కోల్పోయింది. నిఫ్టీ కూడా అదే బాటలో నడిచింది.

సోమవారం ముగింపు (82, 429)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలో మరింత పెరిగాయి. 81, 043 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. చివరకు 1281 పాయింట్ల నష్టంతో 81,148 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 346 పాయింట్ల నష్టంతో 24, 578 వద్ద రోజును ముగించింది.

సెన్సెక్స్‌లో బీఎస్ఈ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్, భారత్ ఎలక్ట్రానిక్, కెనరా బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. యూపీఎల్, ఛంబల్ ఫెర్టిలైజర్స్, ఇన్ఫోసిస్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 104 పాయింట్ల రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 442 పాయింట్లు కోల్పోయింది.


# స్వలంగా పెరిగిన బంగారం ధరలు..



ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్‌లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా.. మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యం గా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతు న్నాయి. అయితే నిన్న భారీగా పడిపోవడంలో గోల్డ్ ప్రియులు సంతోషం వ్యక్తం చేశారు. ఈలోపే మళ్లీ బంగారం ధరల పెరి గడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు. నిన్న 22 క్యారెట్లు.. 10 గ్రాముల బంగారం రూ. 87, 500 ఉండగా.. నేడు రూ.150 పెరిగి రూ.87,650గా ఉంది.

# స్విగ్గీ, పేటీఎం షేర్లు డౌన్..

**కారణం ఏంటంటే?**





ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ షేర్లు మంగళవారం క్షీణించాయి. ఆరు నెలల లాకిన్ పీరియడ్ నేటితో ముగిసిన నేపథ్యంలో ఇవి ఒత్తిడికి గురయ్యాయి. దీంతో స్విగ్గీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 7శాతం క్షీణించాయి. మార్కెట్ ప్రారంభంలోనే స్విగ్గీ షేర్లు 5 శాతం నష్టంతో రూ.305 వద్ద ప్రారంభమయ్యాయి. లిస్టింగ్ తర్వాత నమోదైన రూ.617 మార్క్ నుంచి స్విగ్గీ క్రమంగా పతనవుతోంది. ప్రస్తుతం పోస్ట్ లిస్టింగ్ గరిష్ఠ స్థాయి నుంచి సగానికి పైగా కుంగింది. ఉదయం 10:20 గంటల సమయంలో స్విగ్గీ షేర్లు 5.40 శాతం నష్టంతో రూ.303 వద్ద ట్రేడవుతున్నాయి.

5% కుంగిన పేటీఎం షేర్లు..

ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ 'పేటీఎం' మాతృ సంస్థ 'వన్ 97 కమ్యూనికేషన్స్' షేర్లు నేడు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో ఏకంగా 5 శాతానికి పైగా షేర్లు కుంగాయి. పేటీఎం బ్రాండ్‌పై సేవలందించే వన్97 కమ్యూనికేషన్స్‌లో 4% వాటాను రూ.2,066 కోట్లకు ఆర్థిక సేవల సంస్థ యాంట్ గ్రూప్ విక్రయించనుందని వార్తలు వచ్చిన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో బ్లాక్ డీల్ ద్వారా షేర్లను విక్రయించనుందని తెలుస్తోంది. దీని ఫ్లోర్ ప్రైజ్ రూ.809.75గా నిర్ణయించినట్లు సమాచారం.

# మోటో నుంచి లక్ష రూపాయల ఫోల్డబుల్ ఫోన్




ప్రముఖ మొబైల్ ఫోన్ల తయారీ సంస్థ మోటోరొలా కొత్త ఫోల్డబుల్ ఫోన్‌ను దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇప్పటికే మడత ఫోన్లలో సత్తా చాటుతున్న సంస్థ తాజా స్మార్ట్‌ఫోన్ లాంచ్‌తో తన పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తోంది. మోటోరొలా రేజర్ 60 అల్ట్రా పేరిట లాంచ్ చేసింది.

మోటోరొలా రేజర్ 60 అల్ట్రా.. 7 అంగుళాల pOLEDmల్‌టీపీఓ డిస్‌ప్లేతో వస్తోంది. 165 Hz రిఫ్రెష్ రేటు, 4,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగిఉంటుంది. ఔటర్ డిస్‌ప్లే 4 అంగుళాల %జూూాజుణ% ఎల్‌టీపీఓ, 3,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్ ప్రొటెక్షన్‌తో తీసుకొచ్చారు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్ కలిగిఉంటుంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత హల్లో యూఐతో పనిచేస్తుంది. మూడేళ్లపాటు ఓఎస్, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్లు అందిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. మోటో ఏఐ 2.0 ఫీచర్లతో తీసుకొస్తున్నారు.

ఫోల్డబుల్ ఫోన్ కెమెరా ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 50 ఎంపీ ప్రధాన కెమెరా, 50ఎంపీ అల్ట్రా వైడ్ షూటర్‌తో వస్తోంది. సెల్ఫీ కోసం ముందువైపు 50ఎంపీ సెల్ఫీ కెమెరా అమర్చారు. ఫేస్ అన్‌లాక్ ఫీచర్, సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సదుపాయాలు ఉన్నాయి. IP48 రేటింగ్‌తో తీసుకొచ్చారు. బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్-సీ పోర్ట్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. 4,700 mAh బ్యాటరీతో తీసుకొచ్చారు. 68W వైర్డ్ టర్బోపవర్, 30W వైర్‌లెస్, 5%W రివర్స్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.

రేజర్ 60 అల్ట్రా 16జీబీం 512జీబీ వేరియంట్ ధర రూ.99,999గా కంపెనీ నిర్ణయించింది. ఎంపిక చేసిన బ్యాంక్ కార్డుల ద్వారా కొనుగోలు చేస్తే రూ.10వేలు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ అందిస్తోంది. అంటే రూ.89,999కే కొనుగోలు చేయొచ్చన్నమాట. అర్హులైన వారికి 12 నెలల పాటు నో- కాస్ట్ ఈఎంఐ సదుపాయం అందించనుంది. మౌంటైన్ ట్రయల్, రియో రెడ్, స్కారాబ్ రంగుల్లో లభిస్తుంది. కంపెనీ అధికారిక వెబ్‌సైట్, రిలయన్స్ డిజిటల్, అమెజాన్ వెబ్‌సైట్లతో పాటు రిటైల్ దుకాణాల ద్వారా కొనుగోలు చేయొచ్చు. మే 21 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి.

# ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, మే 13(నినాదం న్యూస్):** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాధ్యాయులతోనే సమాజ మార్పు సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమమైన, ఆదర్శనీయమైన సమాజ స్థాపనలో విద్యార్థులను సిద్ధం చేయవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వ సాధన కేవలం ఉపాధ్యాయులతోనే జరుగుతుందని, మంచి ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు నూతనమైన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకళింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకువెళ్ళి విద్యార్థులలో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, కోర్స్ డైరెక్టర్ జి.రామన్న, రిసోర్స్ పర్సన్లు మహేష్, రాజేశ్వరి, రమేష్, రాజన్న, వివిధ మండలాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మట్టిని తరలిస్తున్న లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

- ఓవర్ లోడుతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని ప్రజల ఆగ్రహం



**సుల్తానాబాద్, మే 13(నినాదం న్యూస్):** ఓవర్ లోడుతో వెళ్తున్న మట్టి లారీలను నారాయ ణపూర్ గ్రామస్తులు అడ్డుకున్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం నారాయపూర్ లోని శని గాకుంట చెరువులో ఐదు ఇటుక బట్టీలయజమా నులు 105 ట్రిప్పులకు మైనింగ్ అధికారులు, కలె క్టర్ అనుమతులు తీసుకున్నారు. ఒక్కొక్క లారీకి 2వేల7వందలరూపాయల చొప్పున ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. దీంతో బట్టి యజమానులు సోమ వారం చెరువు మట్టి సుమారు 30 ట్రిప్పులు తర లించారు. రెండవ రోజు మంగళవారం 40 టన్ను ల ఓవర్ లోడు తో లారీలు నడవడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని లారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు. పోలీస్ అధికారులు సంఘటన స్థ లాన్ని సందర్శించి, బట్టి యజమాలతో మాట్లాడి, గ్రామస్తుల సమస్యను పరిష్కరిస్తామని తెల్పడం తో శాంతించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ మండల రమేష్, గుడుగుల సతీష్, మూల హరీష్ గౌడ్, భానుచందర్, ఆర్ ఐ వినోద్ తోపాటు రెవెన్యూ సిబ్బంది, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జాప్యం ఎందుకు

- మాజీ కౌన్సిలర్ పసిడ్ల మమత సంపత్
- కాంగ్రెస్ సర్కార్ పై మండిపడ్డ మాజీ కౌన్సిలర్



**సుల్తానాబాద్, మే 13(నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జ ప్యం ఎందుకు జరు గుతుం దని, ఇన్ని కొర్రీలు ఎందుకు పెడుతున్నా రని ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ పసిడ్ల మమత సంపత్ ప్రశ్నిం చారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ, డిసెంబర్లో నిర్వహిం చిన గ్రామసభ లో లబ్ధిదారుల పేర్లు వచ్చాయని, ఆ తర్వాత ఏమైం దో కానీ పేర్లన్నీ మాయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు రాజకీ య జోక్యం చేసుకుంటున్నారని చెప్పారు. రాజకీ య జోక్యం లేకుండా అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, లంచాలకు తావు లేకుండా చూ డాలని, అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయా లని ఆయన కోరారు.

## జూన్5 లోపు ఐఐహెచ్‌టిలో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించాలి

- చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే.విద్యా సాగర్

**పెద్దపల్లి, మే13 (నినాదం) :** జూన్ 5 లోపు ఐఐహెచ్‌టిలో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే.విద్యా సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం నందు మంజూరైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు మొదటి సంవత్సరం 2025-26 తెలంగాణ రాష్ట్రానికి 9 సీట్లు కేటాయించారని, చేనేత టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సు లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఐఐహెచ్‌టిలో బరఘ నందు మూడు సంవత్స రాల హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లోమా కోర్సు కు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు, 17 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన యువ కులు తమ దరఖాస్తులను సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ కార్యాలయానికి జూన్ 5 లోపల సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే.విద్యా సాగర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డీఎఫ్‌వోకు వినతి



**ఆసిఫాబాద్, మే 13 (నినాదం న్యూస్) :** ఇటీవల అడవి పందుల దాడికి గురైన బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ మంగళవారం డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష. కార్యదర్శి టీకనంద్. కార్తీక్ డీఎఫ్ వో నీరజ్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు గత నెల 28న కౌటగూడ గ్రామంలో చొరబడి అదే గ్రామానికి చెందిన కుమురం రాజు భాయి. కుమురం రవి. కుమురం ప్రేమతల పై దాడి చేశాయని. 15 రోజులు కావస్తున్నా ప్రభుత్వ పరంగా వారికి ఎలాంటి ఆర్థిక సహాయం అందించలేదని తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగులేదని వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేలా చూడాలని డీఎఫ్ వో ను కోరారు.

## బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల రవాణాపై ఆంక్షలు

- జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు




**చెన్నూర్ మే 13 (నినాదం న్యూస్) :** చెన్నూరు నియోజకవర్గంలో జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు ఆధ్వర్యంలో రానున్న బక్రీద్ పండుగ దృష్ట్యా ఎవరైనా పశువులను పరిమితికి మించి అక్రమంగా రవాణా చేసిన పశువులకు హాని కలిగే విధంగా రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరియు పశు రవాణా పై ఎవరికైనా సమాచారం ఉన్న పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని వాహనాలను ఆపే హక్కు లేదని అన్నారు పశువులను తరలించే సమయంలో సంబంధిత డాక్టర్ సర్టిఫికెట్ మరియు రోడ్డు రవాణా రసీదు తప్పనిసరి ఉండాలని అలాగే పశువులను పరిమితికి మించి తరలించరాదని అన్నారు పరిమితికి మించి వాహనాలలో తరలిస్తే కఠిన చర్యల తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపి వెంకటేశ్వర్లు చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్ చెన్నూరు ఎస్ ఐ సుబ్బారావు, మున్సిపల్ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, ముస్లిం సోదరులు పశువుల వ్యాపారులు పాల్గొన్నారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

- నిందితుల పట్టివేత



**మంచిర్యాల ప్రతినిధి, మే 13(నినాదం న్యూస్) :** జల్సాలకు అలవాటు పడి దొంగతనానికి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నామని మంచిర్యాల గ్రామీణ సీఐ అశోక్, నస్పూర్ ఎస్సై ఉపేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం వారు వివరాలు వెల్లడించారు.. నస్పూర్ లోని అభినవ కాలనికి చెందిన కూసి తిరుపతి ఈనెల 9న సాయంత్రం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో సొంత గ్రామం అయిన పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మండలం, చీమలపేట్ గ్రామం కు వెళ్లాడు. మరుసటి రోజు వచ్చి చూసే సరికి ఇంటి ప్రధాన ద్వారం డోర్ తాళం పగులగొట్టి ఉంది. ఇంటి లోపలి వెళ్లి చూసే సరికి వారి బెడ్ రూమ్ లో ఉన్న టేబుల్ లాకర్ ఓపెన్ చేసి ఉండి, అందులో ఉన్న పావు తులం బంగారం, రు. 2000 నగదు కనిపించలేదు. అంతేకాక దేవుడి గదిలో ఉన్న 30 తులాల వెండి వస్తువులు కనిపించలేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడ్డారని కూసి తిరుపతి నస్పూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. డీసీపీ బాస్కర్, ఏసీపీ ప్రకాష్ ఆదేశాల మేరకు మూడు పోలీస్ బృందాలుగా ఏర్పటు చేసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో 12న సాయంత్రం నస్పూర్ పట్టణం, కలెక్టరేట్ చౌరస్తా వద్ద వాహనా తనిఖీ చేస్తున్నాం. ఈ సమయంలో మంచేర్యాల నుండి గోదావరిఖని వేగంగా వెళుతున్నఅనుమానిత కారును ఆపి అందులో ఉన్న ఇద్దరు అనుమానితులను పట్టుకొని విచారించగా, తాము నస్పూర్ లో చేసిన దొంగతనం నేరం ఒప్పుకున్నారు. వారి ఇద్దరినీ పట్టుకొని రిమాండ్ తరలించామని సిఐ పేర్కొన్నారు.
నిందితులు రానమల్లె గజనంద్ (21) ఆదిలాబాద్ ,సయ్యద్ అమాన్(19) నాందేడ్, మహారాష్ట్ర చెందినవారని పేర్కొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యం : పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**చెన్నూర్, మే13 (నినాదం న్యూస్) :** జైపూర్ ఎస్ టి పి పి 850 మెగా వాట్స్ అదనపు ఎక్స్పాన్షన్ తో 5000 మంది యువత, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కలుగనుంది: చెన్నూరు శాసన సభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి. చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అధ్యక్షతన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు జైపూర్ పవర్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారిని కలిసిన చెన్నూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రగస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియా జుద్దీన్. చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అధ్యక్షతన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు జైపూర్ పవర్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్నకేశవుల చిరంజీవి ను కలిసిన చెన్నూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను సన్మానించిన అనంతరం పార్లమెంట్ సభ్యులు పొల్యూషన్ తగ్గించి మెగా హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేయాలని పంపిన లెటర్ ను అందజేశారు. అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ దివంగత నేత మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి(కాకా) గారు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడున్న యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్రంతో కొట్లాడి జైపూర్ పవర్ ప్లాంట్ మన చెన్నూర్ నియోజకవర్గంలో రప్పించడం వలన ప్రత్యక్షంగా దాదా 5000 మందికి ఉపాధి కల్పన జరిగిందని, చెన్నూర్ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారు ఎస్ టి పి పి 850 మెగా వాట్స్ అదనపు ఎక్స్పాన్షన్ తో 5000 మంది యువత మరియు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయని తెలిపారని ఆయన పేర్కొన్నారు.

## ప్రజలు సహకారంతో అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యం



**చెన్నూర్ మే 13 (నినాదం న్యూస్) :** సంస్థ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ముదిగుంట శివారులోని నీలగిరి ప్లాంటేషన్ లో అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణ పై అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు మంగళవారం స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. టీ జీ ఎఫ్ డీ సీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం, అవగాహన ద్వారానే అడవులు, ప్లాంటేషన్లలో అగ్ని ప్రమాదాల నివారణ పూర్తిగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వేసవిలో ప్లాంటేషన్ లలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మంటలు ఎలా ఆర్పాలో గ్రామస్తులకు వివరించారు. సంస్థ పరంగా బ్లోయర్ లతో మంటలు ఎలా నియంత్రిస్తారో తెలిపారు. అటవీ ప్రాంతాల మీదుగా వెళ్లేవారు బీడీలు సిగరెట్లు తాగి నిర్లక్ష్యంగా పడేయవద్దని చెప్పారు. అడవులు కాలడం వల్ల పర్యావరణానికి నష్టం కలిగి వన్యప్రాణుల మనుగడకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్, బెల్లంపల్లి రేంజ్ ల ప్లాంటేషన్ మేనేజర్లు లక్ష్మణ్, సునీత, ఫీల్డ్ సూపర్వైజర్లు రాజేష్, శ్రీనివాస్, వాచర్లు, సిబ్బంది శంకర్, సాయికిరణ్, లచ్చన్న, రాకేష్, ఓదెలు, సంజీవ్ లు పాల్గొన్నారు

## జైపూర్‌లో జిల్లా కలెక్టర్ పర్యటన

- ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి సెంటర్లను క్లోజ్ చేయాలి



**చెన్నూర్ మే 12 (నినాదం న్యూస్) :** జైపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పర్యటించారు. సోమవారం వివిధ శాఖల అధికారులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, ఇందారంలో సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు. శెట్టిపల్లి, నర్సింగాపూర్, కుందారం, వేలాల, కిష్టాపూర్, పౌనూర్, శివారం అన్ని ఏజెన్సీల ప్యాడి సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే మినులకు తరలించాలని సూచించారు. అమాలి కూలీలు మూడు షిఫ్టులుగా పని చేయాలని తెలిపారు. హమాలి కొరత ఉంటే బయటి ప్రాంతం నుండి కూలీల ఏర్పాట్లు చేసుకోవాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. పాడి సెంటర్లలో ఈనెల 20 వరకు ధాన్యం కొనుగోలు పనులు పూర్తి చేసి త్వరగా సెంటర్లను క్లోజ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వనజా రెడ్డి, విద్యుత్ ఏ ఈ మనోహర్, ఆర్ ఐ తిరుపతి, ఏపీఎం రాజ్ కుమార్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఐకెపి సీసీలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 13(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వరి కోనుగోలు కేంద్రాల వద్దనే రైతులు ధాన్యాన్ని అమ్మాలని, తద్వారా మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ పొందవచ్చునని తెలిపారు. అనంతరం ఆయన గ్రంథాలయం కోసం ప్రతిపాదించిన డ్వాక్రా పాత భవనాన్ని పరిశీలించారు. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ ఇటీవల మండల కేంద్రంలోని గ్రంథాల యాన్ని పరిశీలించి, గ్రంథాలయ విస్తరణకు మరో భవనం కావాలన్నారు. మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న డ్వాక్రా భవనం ఆయన దృష్టికి రాగా మరమ్మతులు చేసి గ్రంథాలయం ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే డ్వాక్రా భవనాన్ని పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాల్సిందిగా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏడిఏ మనోహర్, సింగిల్ విండో చైర్మన్ మాంతయ్య, ఎంపీడీఓ రమేష్, భాజపా జిల్లా కౌన్సిల్ మెంబర్ రాజేందర్ గౌడ్, భాజపా మండల అధ్యక్షులు కుంచాల విజయ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మారుతి, ఏవో ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, మాజీ ఎంపిటిసి మోతిరామ్, కవిరాజ్, తిరుపతి, తిరుపతి రావు, తిరుపతి గౌడ్, మధుకర్, బాబురావు, భూమయ్య, వెంకటేష్ ఏఈఓలు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నరసింహుడి సన్నిధిలో విప్, విజ్జన్న



**ధర్మారం మీ 13 ( నినాదం న్యూస్) :** మండలంలోని ఖిలవనపర్తి గ్రామంలోనీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర సందర్భంగ ఈ రోజున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్యే విజయరమణ రావు కు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరణ



**మంచిర్యాల ప్రతినిధి, మే 13 (నినాదం న్యూస్):** జిల్లా పౌరసంబంధాల అధికారిగా యం. కృష్ణమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికి మొక్కను అందజేశారు. ప్రస్తుతం ఓ.డి.పై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తుండగా పూర్తి అదనపు బాధ్యతలతో ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించడంతో సిబ్బంది అభినందించారు.

## సమ్మెను విజయవంతం చేయాలి



**ఆసిఫాబాద్, మే13 (నినాదం న్యూస్) :** ఈ నెల 20న నిర్వహించతలపెట్టిన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం డీఎంహెచ్ వో సీతారాం కు సమ్మె నోటీసులు అందజేశారు. దేశవ్యాప్తంగా సమ్మెలో వైద్యశాఖలో పని చేసే ఔట్ సోర్సింగ్. కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని కేంద్రానికి గుణపాఠం చెప్పాలని. తమ హక్కులను సదించుకోవాలని పిలుపునిచ్చారు.

## సింగరేణిలో సెక్యూరిటీ సిబ్బంది పాత్ర కీలకం



**మంచిర్యాల ప్రతినిధి మే 13, (నినాదం న్యూస్):** సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ సిబ్బంది పాత్ర కీలకం అని, వారి సేవలు వెలకట్టలేనివని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ అన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ కార్యాలయంలో ఏరియా సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ఎంటీఎఫ్ సెక్యూరిటీ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్యూరిటీ విభాగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో తన విధులను నిర్వర్తించాలన్నారు. 80 వేల విలువగల సింగరేణి ఆస్తిని సెక్యూరిటీ గార్డులు కాపాడడం అభినందించదగిన విషయమని అన్నారు. ఇందారం ఉపరిత గని చెక్ పోస్ట్ సమీపంలో గల బోర్ మోటార్ కాపర్ కేబుల్ ని దొంగల పాలవ్వకుండా కాపాడి, చాకచక్యంగా దొంగలను పట్టుకున్న ఎంటీఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది జమ్మేదార్ నాగమల్లేశ్వర్ రావు, భట్టు వెంకటేష్, ఒడ్డే తిరుపతి, ఎం శ్రీనివాస్, కొమ్మ బాపు అభినందించారు. అనంతరం సెక్యూరిటీ విభాగంలో నూతనంగా నిర్మించిన స్టేజ్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, డీజీఎం పర్సనల్ అరవిందరావు, ఐఈడిఎస్ఈ కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ కరయ్య, సీనియర్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య, జమ్మేదార్లు దాస్, కళ్యాణ్, రామచందర్, లక్ష్మీనారాయణ, ఎఫ్ఎంఎస్ సూపర్వైజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలలో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ సేవలు

- ఎస్‌డిఆర్‌ఎఫ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్





**మహాదేవపూర్, మే 13 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కాళేశ్వర క్షేత్రంలో చేపడుతున్న సరస్వతి పుష్కరాలలో ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, దళాలు సేవలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ( ఎస్ డి ఆర్ ఎఫ్ ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తెలిపారు. మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి వీఐపీ ఘాట్, సరస్వతి మాత విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతీ నది పుష్కర మహోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత మరియు అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్ డి ఆర్ ఎఫ్ ఒక టీమ్, ఎస్ డి ఆర్ ఎఫ్ రెండు టీములు మూడు షిఫ్టుల్లో 24 గంటలు విధులు నిర్వహిస్తారని వివరించారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలందించేందుకు జాతీయ విపత్తుల స్పందన దళం మరియు రాష్ట్ర విపత్తుల స్పందన దళం బలగాలను వివిధ ఘాట్ల వద్ద మరియు ఆలయం వద్ద ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రజలు భద్రతా నిబంధనలు పాటిస్తూ అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని పుష్కరాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని నాది దేవాలయ పరిసరాలు మొత్తం జల్లెడ పట్టి పరిశుభ్రం చేయాలని వ్యర్థాల తొలగింపు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల ద్వారా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా అగ్ని మాపక అధికారి సతీష్ కుమార్, తెలంగాణ రీజన్ ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, దేవస్థానం ఈవో మహేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పెరట్లో మెరిసిన మే పుష్పం...



**దమ్మపేట, మే 13(నినాదం న్యూస్):** పకృతి ప్రియుల మనసు దోచుకునే మే పుష్పం మండల పరిధిలోని జగ్గారం గ్రామపంచాయతీ తాటి మల్లప్ప గుంపులో సోయం వెంకటేశ్వరావు ఇంటి పెరట్లో సోమవారం తళుక్కున మెరిసింది. సంవత్సరానికి ఒక్కసారి విరబూసే ఈ పుష్పం ఏప్రిల్ చివరి వారంలో మొగ్గ తొడిగి మే మొదటి వారంలో పూవ్వుగా మారడం ఈ మొక్కకున్న ప్రత్యేకత. అందుకే దీనిని మే పుష్పం అని పిలుస్తుంటారు. అందంగా మెరిసిపోతున్న మే పుష్పాన్ని చూసి ఇంటివారు ఆశ్చర్యపడుతూ ఆనందంలో మీడియాకు సమాచారం అందించారు. ఈ పుష్పాన్ని చూడటానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు బారులు తిరి ఆనందంతో సెల్ఫీలు తీసుకున్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మే13(నినాదం):** నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో గౌడ సంఘ కుల దేవతలు శ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి,ఎల్లమ్మ,వనం మైసమ్మ తల్లిల ఉత్సవాలలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని, కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొట్టు పెద్ద మనిషి కట్ల సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆరెల్లి వేణు గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బొబ్బాల రమణారెడ్డి, కత్తి కిరణ్ గౌడ్, దుపటి మల్లయ్య గౌడ్,బోడిగే క్రాంతి కుమార్ గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, బత్తిని రాజేందర్, బొబ్బాలా రమణారెడ్డి, గాజుల రమేష్, సతీష్ రెడ్డి,గౌడ కుల పెద్దలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్నబియ్యం కాంగ్రెస్ గొప్ప గుణం

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు చింతల నిర్మలరెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి, మే13,(నినాదం న్యూస్):** రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు చేస్తున్న సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరా శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు చెప్పిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ నాయకులు.. మంగళవారం తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర అధ్యక్షురాలు మొగలి సునీత రావు దుబ్బాక రూప, రజిత, సునీత నిర్మలరెడ్డి తదితరులు ఆయనను కలిసి బొకే అందించారు. మన రాష్ట్రం లో అమలైతున్న ఉచిత సన్న బియ్యం పథకం ఒక వరంగా మారిందని ప్రతి రేషన్ కార్డు హెూల్డర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రికి తెలియజేశారు.

# బస్తీవాసుల సమస్యలు పరిష్కరిస్తా..

- ఎమ్మెల్యే శ్రీగణేష్
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బస్తీవాసులు

**మేడ్చల్ మల్కాజిగిరి, మే13(నినాదం న్యూస్):** బస్తీలో కమ్యూనిటీ హాల్ లేక నిరుపేదలు చిన్న ఫంక్షన్ చేసుకుందామన్న లక్షల్లో వెచ్చిస్తు ఆర్థికంగా నష్టపోతున్నారని ఎమ్మెల్యేకు తెలియజేశారు. కమ్యూనిటీ హాల్ ను మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ గా నిర్మించి అందరికీ అందుబాటులోకి తేవాలని తెలిపారు. ముఖ్యంగా రేషన్ దుకాణం అందుబాటులో లేక తిరుమలగిరి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. విద్యుత్ స్తంభాలు లేక కాలనీలోని కొన్ని ఏరియాలో చీకట్లో ఉన్నాయని తెలిపారు. కాలనీలో పైప్ లైన్లు కూడా లేక మంచినీటి సరఫరా లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని తెలిపారు. బస్తీలో అంగన్వాడి సెంటర్ లేక గర్భిణీలు చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం వర్తింపజేయాలని కోరారు. బస్తీలో నెలకున్న సమస్యలను పరిష్కరించేందుకు కాలనీకి వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నాని తెలిపారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కంటోన్మెంట్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.



NINADAM CINEMA

## బిస్లరీ వాటర్‌తో స్నానం చేసిన నటి శ్రీవిద్య



ఎవరి సమయంలో వారు బెట్టుగా ఉంటారు. నిర్మాతలను ఓ ఆటాడుకుంటారు. అలాంటి ఘటనే శ్రీవిద్య విషయంలోనూ జరిగిందట.కొంత మంది హీరోయిన్‌లు చాలా డిమాండింగ్‌గా ఉంటారు. నిర్మాతలను నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటారు. ఇందులో భాగంగా తాజాగా ఓ హీరోయిన్ సంబంధించిన వార్త ఒకటి వైరల్ అవుతుంది. ఆమె స్నానానికి కూడా బిస్లరీ వాటర్ కావాలని డిమాండ్ చేసిందట. నటి శ్రీవిద్య.. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన ఆమె తన యాక్టింగ్ తో సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 800కి పైగా సినిమాల్లో నటించిన ఆమె, నటనతో పాటు- పాటలు పాడడంలోనూ, డబ్బింగ్‌లోనూ తన ప్రతిభను చాటారు. చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా.. అటు-పై సపోర్టింగ్ రోల్స్ చేస్తూ అమ్మ, అక్క, చెల్లి, అత్త వంటి క్యారెక్టర్లతో అలరించారు. ఆమె పండించే భావోద్వేగాలకు ప్రేక్షకులు ఫిదా అయిపోయేవారు. అయితే ఓ తెలుగు సినిమా షూటింగ్ సమయంలో రాజమహేంద్రవరం వద్ద గోదావరి నీటితో స్నానం చేయాలంటే గ్లామర్ దెబ్బతింటు-ందని, తనకు కచ్చితంగా బిస్లరీ నీరు తెప్పించాలని పంతం పట్టిందట. అప్పట్లో లీటర్ బాటిల్ రూ.6. దీంతో తప్పేది లేక రెండు బకెట్ల బిస్లరీ నీటిని తెప్పిస్తే అప్పుడు ఆమె స్నానం చేశారట.

# కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు : త్రిష

కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముందంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫెవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది.



# నిర్మాణం పూర్తి చేసుకుంటున్న కూలీ

## ముందు అనుకున్న స్టోరీ వేరు : లోకేశ్ కనగరాజు

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ' . నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఈ క్రమంలో దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. రజనీకాంత్‌కు తొలుత వేరే కథ చెప్పానని, అది ఆయనకు నచ్చినా అనుకోని కారణాలతో ఈ కథను పక్కన పెట్టినట్లు- తెలిపారు. రజనీకాంత్ సర్‌తో సినిమా చేయాలనుకున్నప్పుడు ఆయన్ను కలిసి ఒక కథ చెప్పాను. అయితే, అది కార్యరూపం దాల్చలేదు. దాదాపు రెండు నెలలకు పైగా ఆ స్క్రిప్ట్‌పై వర్క్ చేశాం. ఆ కథ, దాని నేపథ్యం రజనీ సర్‌కు బాగా నచ్చాయి. రెండు నెలల తర్వాత మళ్లీ ఆయన్ను కలిసినప్పుడు 'ఈ కథ వద్దు. మరొక స్టోరీ చేద్దాం' అని అన్నాను. అదే 'కూలీ'. రజనీ సర్‌కు ఆ స్టోరీ నచ్చినా నేను చేయకపోవడానికి ఒక కారణం ఉంది. నేను అనుకున్న పాయింట్ ఒక చోట పూర్తిగా డౌన్ అయిపోయినట్లు- అనిపించింది. దీంతో ఆ ప్రాజెక్ట్‌పై ఆసక్తి సన్నగిల్లిపోయింది. భవిష్యత్‌లో ఎప్పుడైనా కొత్త ఆలోచన వస్తే, ఆ కథను అందుకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తా. అంతేకానీ, అదే కథను పట్టుకుని రజనీ సర్ విలువైన సమయాన్ని వృథా చేయటం నాకు ఇష్టం లేదని లోకేశ్ కనగరాజ్ చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' విషయానికొస్తే భారీ బడ్జెట్, భారీ తారాగణంతో లోకేశ్ దీన్ని తీర్చిదిద్దారు. ఐటమ్ సాంగ్‌లో పూజా హెగ్డే ఆడి పాడింది. ఆమిర్‌ఖాన్ కూడా అతిథి పాత్రలో తళుక్కున మెరవనున్నారు. ఆగస్టు 14న తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'కూలీ'ని విడుదల చేయనున్నారు. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ మూవీ




తీసుకొస్తున్నారు. రజనీకాంత్ ఇందులో కూలీ నెంబర్ 1421గా దేవా పాత్రలో సందడి చేయనున్నారు. అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

## జయం రవి, కెనిషాల మధ్య పెరిగిన బంధం

### భార్య ఆర్తి కామెంట్స్‌కు కెనీషా ఘాటు జవాబు



హీరో జయం రవి ఇంటి గురించి రోజుకో వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ముందు నుంచి సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ కి జయం రవి కి మధ్య రిలేషన్ ఉన్నట్లు రూమర్స్ నడుస్తున్నాయి. రీసెంట్‌గా ఓ పెళ్లికి వీరిద్దరు జంటగా హాజరవడంతో మరోసారి కోలీవుడ్ లో పుకార్లు మరింత పుంజుకున్నాయి. ఈ ఫోటో క్షణాల్లోనే సోషల్ మీడియా మొత్తం వైరల్ అవ్వడంతో ఇది చూసిన జయం రవి భార్య ఆర్తి సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసింది. 'మాకు చట్టరిత్య ఇంకా విడాకులు అవ్వలేదు, విడాకులు వచ్చేవరకు నేను ఆర్తి రవినే,18 సంవత్సరాలు నాతో కలిసి ఉన్న వ్యక్తి నన్ను ఇంట్లో నుండి గెంటేసి, పిల్లలను కూడా పట్టించుకోకుండా, వారి అవసరాలకు కావలసిన డబ్బు కూడా ఇవ్వడం లేదు' అంటూ షాకింగ్ పోస్ట్ చేసింది. అయితే ఈ మాటలపై తాజాగా సింగర్ కెనీషా రివర్స్ పంచ్ ఇచ్చింది.. ఎవరికీ లొంగని ఒక మగాడు.. ఏ మహిళతో అయితే ఆనందం ఉంటుందో ఆ మహిళ దగ్గరే ఉంటాడు. ఆ మహిళకే మనసు ఇస్తాడు. మౌనంగా ఉంటున్నాను కదా అని నన్ను లైట్ తీసుకోకు.. నా మౌనమే నా బలం' అంటూ ఆర్తికి పరోక్షంగా కొటేషన్‌తో కౌంటర్ ఇచ్చింది. దీంతో సింగర్ కెనీషా పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. అంటే దీని అర్థం ఆర్తి దగ్గర ప్రశాంతత లేకపోవడం వల్లే కెనిషాకి జయం రవి దగ్గరై ఆమెకు మనసిచ్చాడని పూర్తిగా అర్థమవుతుంది అంటూ నెటిజన్ల కామెంట్లు పెడుతున్నారు.

# నన్ను బరిస్తున్నందుకు థ్యాంక్స్

### భార్యకు వెరైటీగా బ్రహ్మాజీ వెడ్డింగ్ యానివర్సరీ విషెస్

నటుడు బ్రహ్మాజీ టైమింగ్ సెన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఆన్‌స్క్రీన్‌లోనే కాదు ఆఫ్‌స్క్రీన్‌లోను తెగ నవ్విస్తుంటాడు. ఈ మధ్య సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుతున్నాడు. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌కి సంబంధించిన ఇంట్రెస్టింగ్ విషయాలు కూడా షేర్ చేస్తున్నాడు. అయితే బ్రహ్మాజీ సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా తన ఫ్యామిలీకి తప్పక కొంత సమయం కేటాయిస్తుంటాడు. తన భార్యతో ప్రపంచ దేశాలు తిరగడం తనకు ఇష్టమని బ్రహ్మాజీ చెబుతుంటాడు. తాను సంపాదించిన డబ్బు అంతా కూడబెట్టడం గానీ, ఇన్వెస్ట్ చేయడం వంటిది చేయను. వాటితో ప్రపంచదేశాలు చుట్టి వస్తానని ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. బ్రహ్మాజీది ప్రేమ పెళ్లి. వారిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆ ప్రేమ కథ గురించి కూడా బ్రహ్మాజీ ఇది వరకు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. అయితే తన భార్యతో కలిసి అన్ని దేశాలు తిరిగి రావడమే తనకు ఇష్టమని బ్రహ్మాజీ అంటుంటాడు. బ్రహ్మాజీ వెడ్డింగ్ డే కావడంతో తన భార్యకు వెడ్డింగ్ యానివర్సరీ అంటూ స్పెషల్‌గా విషెస్ అందించాడు. పెరుగన్నంలోకి ఆవకాయ్ లా.. పాలకు డెవిడోఫ్ కాఫీలా.. వోడ్కాకి జింజిర్ ఆలేలా.. నా జీవితానికి నవ్వుల్లా.. నన్ను భరిస్తున్నందుకు థాంక్స్.. హ్యాపీ యానివర్సరీ సస్వతి అంటూ బ్రహ్మాజీ పోస్ట్ పెట్టాడు. ఇది నెట్టింట వైరల్‌గా మారింది. బ్రహ్మాజీ సరదా మనిషే కాదు సీరియస్ కూడా. కొన్ని సార్లు ఆయన చేస ట్వీట్స్ వివాదాలకి కూడా దారి తీస్తుంటాయి. రీసెంట్‌గా బౌన్సర్ల వ్యవస్థ మీద స్పందించిన బ్రహ్మాజీ తనదైన శైలిలో చురకలు అంటించాడు. అయితే గతంలో మాదిరిగా బ్రహ్మాజీ పెద్దగా సినిమాలు చేయడం లేదు. పుష్ప2 లో తనదైన నటనతో అలరించాడు. ఇక బ్రహ్మాజీ తనయుడు సంజయ్ కూడా ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇవ్వగా, ఆయన చిన్నా చితకా ప్రాజెక్టులతో ఓ గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉన్నాడు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741